RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనుభవం ఉన్నవారు
నియోజకవర్గ, జిల్లా విలేకరులు కావలెను
స్థానిక వార్తల సేకరణ
ఫొటోలు, వీడియోలు సేకరించగల వారు
రచనా నైపుణ్యం కలిగి ఉండాలి
ప్రజలతో మమేకం కాలిగిన వారు అధిక ప్రాధాన్యం
ఆసక్తిగల వారు వెంటనే సంప్రదించండి
మిగిలిన వివరాల కోసం 9391832673

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :105 | ఆదివారం ఆగస్ట్ 09, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 6 | వెల-5

డీప్‌ఫేక్ వీడియోలపై చర్యలు తీసుకోండి:

మెటాకు కేంద్రం ఆదేశాలు

2లో

- డీప్‌ఫేక్‌లపై చర్యలు తీసుకోండి: మెటాకు కేంద్రం ఆదేశం
- సోషల్ మీడియా కంటెంట్‌కు సంస్థలే బాధ్యత
- జూఖావీపై కూడా కేంద్రం చర్చలు
- భారత చట్టాలపై మెటాను కేంద్రం ప్రశ్నించింది
- ఇన్‌స్టాగ్రామ్ రికమండేషన్ అల్గోరిథమ్‌పై ఆరా
- డీప్‌ఫేక్‌లను అడ్డుకునేందుకు చర్యలు ఉన్నాయన్న మెటా

ప్రశ్నించడం కాదు.. పరిష్కారం చూపాలి:

యువతకు మోదీ పిలుపు

- యువత సమస్యలకు పరిష్కారాలు చూపాలి: మోదీ
- సవాళ్లను అవకాశాలుగా మార్చాలి
- నిరంతరం నేర్చుకుంటూ ఉండాలి
- మార్పులకు భయపడకుండా ధైర్యంగా ముందుకు సాగాలి
- దేశ అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలి
- యువత నిర్ణయాలు వికసిత్ భారత్‌కు కీలకం
- ప్రతి నిర్ణయంలో దేశ ప్రయోజనాలు చూడాలి
- మహిళల ప్రాతినిధ్యం పెరగాలి: మోదీ
- 'పరం ప్రజ్ఞ' ఏఐ సూపర్ కంప్యూటింగ్ కేంద్రం ప్రారంభం

దేశ యువతరం సామర్థ్యాలపై తమకు ఎంతో విశ్వాసం ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వికసిత్ భారత్ దిశగా సాగే మన దేశ ప్రయాణానికి వారి అవసరం ఎంతో ఉందని తెలిపారు. అయితే, ఏ తరం వారైనా దేశ బాధ్యతను విస్మరించొద్దని సూచించారు. ఐఐటీ దిల్లీ స్నాతకోత్సవ కార్యక్రమానికి ప్రధాని ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మోదీ ప్రసంగించారు. "ఐఐటీ దిల్లీ గ్రాడ్యుయేట్ల పట్ల గర్వంగా ఉంది. ఇప్పుడు చదువు పూర్తిచేసుకుని మీరు (విద్యార్థులు) అడుగుపెట్టే బయటి ప్రపంచం చాలా వేగంగా మారుతోంది. సాంకేతికత దగ్గర్నుంచి అనేక రంగాల్లో విస్తృత మార్పులు చోటుచేసుకుంటున్నాయి. రాబోయే 20-30 ఏళ్లలో ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేరు. అందువల్ల జీవితంలో ఎప్పుడూ కుతూహలం కలిగి ఉండాలి. నిత్య విద్యార్థిలా నేర్చుకోవాలి. అలాంటి వారే విజేతలుగా నిలుస్తారు" అని మోదీ విద్యార్థులకు మార్గనిర్దేశనం చేశారు.

పేజ 2లో ▶

నా కూతురు ఐసీయూలో ఇలా ఉండటం కలిచివేస్తోంది:



2లో

- ప్రియాంక ఆరోగ్యం అత్యంత విషమం
- ఐసీయూలో చికిత్స పొందుతున్న వైద్య విద్యార్థిని
- ఆప్నియా టెస్ట్‌కు శరీరం సహకరించలేదు
- సోడియం స్థాయిలు 160కి పైగా
- కుమార్తె బతికేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం
- ఘటనపై ప్రియాంక తండ్రి తీవ్ర ఆవేదన
- ప్రమాదంలో ప్రియాంకకు తలకు తీవ్ర గాయాలు
- మద్యం మత్తులో కారు ఢీకొట్టినట్లు ఆరోపణలు
- కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది

ఇకనుంచి స్మార్ట్ రేషన్ కార్డులు

15 ఆగస్టున ప్రారంభించనున్న సిఎం

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి జిల్లా పౌర సరఫరాల శాఖ సన్నద్ధమవుతోంది. స్మార్ట్ కార్డు విషయంలో దాదాపు 8 నెలల నుంచి ప్రభుత్వం చేసిన ఆలోచన ఎట్టకేలకు కార్యరూపం దాల్చనుంది. ఆగస్ట్ 15న సంగారెడ్డిలో సిఎం వీటిని ప్రారంభిస్తారు. ఈ స్మార్ట్ కార్డులతో బోగస్ కార్డుల ఎత్తివేత సులువవుతందని భావిస్తున్నారు. జిల్లాల వారిగా స్మార్ట్ కార్డు పంపిణీ అంశంపై శ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పౌర సర ఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర పౌరసరఫరాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఆగస్టు 15 నుంచి స్మార్ట్ కార్డులను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఆ రోజున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంగారెడ్డి జిల్లాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభిస్తారు. అదేరోజున మిగతా జిల్లాల్లో కూడా ప్రజా ప్రతినిధులు కార్డుల పంపిణీని లాంఛనంగా చేపడతారు. అయితే పంపిణీ వేదికలు, ఏర్పాట్లు తదితర అంశాలపై ఈనెల 11 వరకు స్పష్టత రానుంది. స్మార్ట్ రేషన్ కార్డు ఆకర్షణీయంగా ఉండనుంది. డ్రైవింగ్ లైసెన్స్, క్రెడిట్, డెబిట్ కార్డు సైజులో ఈజీగా వాలెట్‌లో పెట్టుకు నేలా ప్రభుత్వం రూపొందించింది. ఆధునిక సాంకేతిక విలువాలతో కార్డు ఆకర్షణీయంగా ఉంటుందని అధికా రులు అంటున్నారు. కొత్త కార్డుల దరఖాస్తు నిరంతర పక్రియ కావడంతో కార్డుల సంఖ్య పెరుగుతూనే ఉంటుంది. నిజామాబాద్ జిల్లాలో ప్రస్తుతం ఉన్న కార్డుల స్థానే కొత్త కార్డులను అందిస్తారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లా అధికారులు జాబితాను సిద్ధం చేశారు.

సాగునీటి ప్రాజెక్టులకు 5వేల కోట్లు మంజూరు

పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి అత్యధిక ప్రాధాన్యం

తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. భూసేకరణ, ఆర్ఆర్ కోసం రూ.5 వేల కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు. నిధుల కొరతతో సాగునీటి పనులు ఆగొద్దని చెప్పుకొచ్చారు. శనివారం సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు.

2లో

ఎల్‌నినోతో సాగునీటికి కష్టాలు

2లో

సాగర్ నీళ్లు తాగడానికే సరిపోవు

రైతులు ఆరుతడి పంటలనే వేయాలి

సాగునీటి సలహామండలి సమావేశంలో కోమటిరెడ్డి

ఎల్‌నినో కారణంగా ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టులో ఉన్న నీరు తాగునీటికే సరిపోతుందని, అంతేకాక పైనుంచి నీరు వచ్చే అవకాశం కూడా లేనందున రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ వరి వేయకుండా ఆరుతడి పంటలు వేసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.

టీచర్లపై బురదజల్లే

చర్యలు సహించడం

- మెగా డిఎస్సీని ..దగా డిఎస్సీ అంటే ఎలా
- అసలు డిఎస్సీ అంటే రక్తం తెలియని వరే విమర్శలు
- కష్టపడి చదివి ఉద్యోగాలు సంపాదిస్తే నిందలేస్తారా
- కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద డిఎస్సీ టీచర్ల ధర్నా

2లో

వైసీపీ అరాచకాలను ఎండగట్టాలి: మంత్రి సవిత

- రెండు ఏళ్ల కూటమి పాలనలో సుపరిపాలన
- వైసీపీ హత్యా రాజకీయాన్ని తిప్పికొట్టాలి
- బీసీలకు వెన్నెముకగా నిలిచిన తెదేపా
- పారిశ్రామిక ప్రగతితో యువతకు భవిష్యత్తు
- మెగా డిఎస్సీతో వేలాది ఉద్యోగాలు

మంగళగిరి, ఆగష్టు 08 : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్రంలో సుపరిపాలనకు పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్నామని బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. నరేంద్ర మోడీ ఆశీస్సులతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారం, నారా లోకేష్ కష్టంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్న వైసీపీ రాష్ట్రాన్ని తీవ్రంగా నష్టపరిచిందని మండిపడ్డారు.

2లో

క్షుద్ర రాజకీయాలు కాంగ్రెస్‌కే చెల్లు

తెలంగాణ కోసం కొట్లాడిన మాకు తెలియదు నీటి వాటాల విఒషయంలో తేడా వస్తే తెలంగాణ భగ్గుమంటది

నీళ్లు ఎత్తిపోయడం కూడా చేతకాని సిఎం రేవంత్ రెడ్డి

మీడియా సమావేశంలో మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం ఆగస్ట్ 09, 2026

సంపాదకీయం

గాంధీ గర్వించే 'దేశద్రోహులు'!

'ఏ దేశ పౌరులలోనైనా మహోన్నతులు ఎవరు? ప్రజాహితాన్ని పట్టించుకోని పాలకులను ప్రశ్నించేవారు, అధికారానికి ఎట్టి పరిస్థితులలోను మోకరిల్లనివారు, దేశ స్వాతంత్ర్యాన్ని, జాతి గౌరవాన్ని కాపాడేందుకు, అవసరమైతే ప్రభుత్వాన్ని సైతం ఎదిరించేందుకు వెనుకాడనివారే నిక్కమైన దేశభక్తులు, గొప్ప పౌరులు' -- ఇవి, ఫ్రెంచ్ రచయిత ఆల్బర్ట్ కామూ ఉద్ఘాటించిన సత్యాలు.

ఇరవయో శతాబ్ది బ్రిటిష్ చరిత్రకారులలో అగ్రగణ్యుడైన ఏజేపీ టేలర్ ఆధునిక జర్మనీ, ఆధునిక బ్రిటన్, ప్రథమ, ద్వితీయ ప్రపంచ యుద్ధాలు, లార్డ్ బీవర్ బ్రూక్ మీడియా సామ్రాజ్యంపై పలు పుస్తకాలు రాశారు. అయితే అన్నిటిలోకి తనకు బాగా ఇష్టమైన పుస్తకం ఽష్ట్రవ ఽతీశీబఎశ్రీవ మీఎవతీం' అని ఆయనే స్వయంగా చెప్పుకున్నారు. గ్రేట్ బ్రిటన్ విస్తరణవాద, సామ్రాజ్యవాద విదేశాంగ విధానాలను వ్యతిరేకించిన బ్రిటిష్ రాజనీతిజ్ఞుల గురించిన అధ్యయనాలే ఆ విశిష్ట గ్రంథం.

19వ శతాబ్ది ఉదారవాద రాజకీయవేత్త జాన్ బ్రైట్ ఆ రాజనీతిజ్ఞులలో ఒకరు. బ్రైట్ మహాశయుడు ఒక సార్వకాలిక మహావక్త. కామన్స్ సభలో పార్లమెంటరీ సంస్కరణలు, విదేశాలలో బ్రిటిష్ సైనిక జోక్యాలకు వ్యతిరేకంగా ఆయన ప్రసంగాలు ప్రజలను ప్రభావితం చేశాయి, పాలకులకు దడ పుట్టించాయి. ప్రభుత్వ విధానాలపై ఆయన విమర్శలు టోరీలను కోపావేశులను చేశాయి. దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా బ్రైట్ వదరుతున్నాడని వారు ఆరోపించారు. ఆ అభియోగంపై ఆ ఉదారవాద రాజనీతిజ్ఞుడు తీక్షణంగా ప్రతిస్పందించాడు: 'నేను మీ కంటే ఎక్కువగా ఆంగ్లేతరుడిని, దేశ వ్యతిరేకిని ఎలా కాగలను? నేను ఈ గడ్డపై పుట్టలేదా? నేను కూడా మీరు వచ్చిన ఇంగ్లీష్ వంశం నుంచే రాలేదా? నా కుటుంబం ఈ దేశ భద్రత, శ్రేయస్సుకు కట్టుబడలేదా? నాకు ఉన్న సిరి సంపదలు ఏవైనా మీ ఆస్తిపాస్తుల మాదిరిగానే మన మాతృభూమి సుపరిపాలనపైనే ఆధారపడి ఉన్నాయి కదా. మరి ఈ దేశ వ్యవహారాలకు సంబంధించిన ఒక అంశంపై తోటి దేశస్థుడు ఒకరు భిన్నాభిప్రాయాన్ని కలిగి ఉన్నాడనే కారణంతో అతడిని దేశ ద్రోహి, జాతి వ్యతిరేకి అని మీరు ఎలా అంటారు?'

నేను ఈ మాటలను మూడు దశాబ్దాల క్రితం మొట్టమొదటిసారి చదివినప్పుడు నా మనసులో నాటుకుపోయాయి. ముఖ్యంగా 'దేశ ద్రోహి' లేదా 'దేశ వ్యతిరేకి' (యాంటీ--నేషనల్) అనే నిందాపూర్వకమైన తిట్టు నా యవ్వనకాల భారతదేశంలో సర్వత్రా వినిపిస్తుండేది. సాక్షాత్తూ మన ప్రధానమంత్రే స్వయంగా ఆ దూషణ పదాన్ని ఉపయోగించారు. 1971లో భారీ మెజారిటీతో అధికారాన్ని గెలుచుకున్న ఇందిరాగాంధీ క్రమంగా నిరంకుశ పాలకురాలిగా పరిణమించారు. భిన్నాభిప్రాయాల వ్యక్తీకరణను సహించలేకపోయారు. రాజ్యాంగ వ్యవస్థలు, సంస్థలు అన్నిటినీ తన అధికారానికి దాసోహం చేసుకున్నారు. భారత జాతీయ కాంగ్రెస్‌ను తన కుటుంబ సంస్థానంగా మార్చివేశారు. ఇందిర పాలనా విధానాలను స్వాతంత్ర్య సమరయోధుడు, నిష్కళంక ప్రజానాయకుడు జయప్రకాశ్ నారాయణ్ ప్రశ్నించారు.

ఆయనతో సహా ప్రతిపక్ష నాయకులు చాలామందికి విదేశీ నిధులు అందుతున్నాయని ఇందిర ఆరోపించారు.

ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం తన విమర్శకులను దేశ వ్యతిరేకులు అని నిందించారు. మోదీ సర్కార్ విధానాలను వ్యతిరేకించే వారికి ప్రత్యర్థి దేశమైన పాకిస్థాన్ నుంచి ఆర్థిక లబ్ధి సమకూరుతుందని లేదా అమెరికా వ్యాపార దిగ్గజం జార్జి సోరోస్ తరఫున వ్యవహరిస్తున్నారని ప్రధానమంత్రి మద్దతుదారులు ఆరోపిస్తున్నారు. మోదీ ప్రభుత్వ నిరంకుశ పాలనను, మెజారిటేరియన్ విధానాలను వ్యతిరేకించేవారిని 'తుక్డే తుక్డే గ్యాంగ్'గా అభివర్ణిస్తున్నారు. ఈ సువిశాల భారతదేశాన్ని మరోసారి ముక్కలు చెక్కలు చేసేందుకు విదేశీ ప్రభుత్వాల తరఫున వ్యవహరిస్తున్నారని కూడా విమర్శిస్తున్నారు. 'అర్బన్ నక్సల్స్', 'మెకాలే పుత్రులు' సహా మరెన్నో నిందాపూర్వక మాటలతో దూషిస్తున్నారు.

ఈ దూషణలు, ఆరోపణలు అన్నీ నిరాధారమైన అనుమానాలే. ఒక స్పష్టమైన మానసిక రుగ్మతకు అవి తార్కాణాలు. ప్రశ్న పత్రాల లీక్‌లతో సహా ప్రభుత్వ విద్యావ్యవస్థలోని అవినీతికి వ్యతిరేకంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద అశేష విద్యార్థుల నిరసనలపై సంఘ్ పరివార్ విమర్శలు ఆ అనుమానాస్పద ఆలోచనా విధానానికి తాజా నిదర్శనాలు. భారతీయులను రెండు వర్గాలుగా విభజించడం సంఘ్ పరివార్‌కు చెందిన అతి జాతీయవాదులకు పరిపాటి. మొదటి వర్గం దేశభక్తులు. వీరు జాతిశ్రేయస్సుకు అంకితమయినవారు. రెండో వర్గం దేశద్రోహులు. వీరు విశ్వాసఘాతకులు. మాతృభూమి ఉన్నతికి వ్యతిరేకులు. మోదీ ప్రభుత్వ మద్దతుదారులు మొదటివర్గం కిందకు వస్తారు. ప్రభుత్వ విధానాలతో విభేదించేవారు రెండో వర్గం కిందకు వస్తారు. అప్పుడప్పుడూ భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేసేవారు సైతం దేశద్రోహుల కిందే లెక్క.

విద్యార్థుల నిరసనల సందర్భంలో 'దేశద్రోహి' అనే నిందాపూర్వక మాటలోని ద్వేషపూరిత కపటత్వం సుస్పష్టంగా కనిపిస్తున్నది. నేహా దీక్షిత్ ఇటీవల 'హిమల్'లో రాసిన ఒక వ్యాసంలో, ఆ నిరసనల్లో పాల్గొన్న ఉత్తరప్రదేశ్ విద్యార్థిని ఒకరు చేసిన వ్యాఖ్యలను ఉటంకించారు: 'నాకు ఊహ వచ్చినప్పటి నుంచీ భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడేవారంతా 'దేశద్రోహులే' అన్న తిరస్కారపూరిత మాట వింటున్నాను. అయితే జాతీయ ప్రవేశ పరీక్షల ప్రశ్నపత్రాల లీక్‌లు, వాటికి కారణమైన అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చేందుకు దేశాన్ని పరిపాలిస్తున్న పార్టీ చేసిన ప్రయత్నాలు అవగతమైన తరువాత నేను ఒక సత్యాన్ని గ్రహించాను-- లీక్‌లకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులు దేశద్రోహులు కారని, భారత ప్రభుత్వమే దేశద్రోహానికి పాల్పడుతోందని'. నిండు సత్యం ఉన్న నిశిత వ్యాఖ్య ఇది, సందేహం లేదు.

ప్రభుత్వాన్ని అధిక్షేపించేందుకు వ్యంగ్యాన్ని ఉపయోగించుకోవడం ప్రస్తుత విద్యార్థి నిరసనల విలక్షణ విశేషం. ఈ యువ నిరసనకారులకు తెలియకపోవచ్చుగానీ దేశ పాలకులను నిలదీసేందుకు తాము ప్రస్తుతం అనుసరిస్తున్న వ్యంగ్యాత్మక అవహేళనలకు గౌరవార్హమైన పూర్వ దృష్టాంతాలు ఉన్నాయి. ప్రతిపక్ష నాయకులు విదేశీ ప్రభుత్వాల నుంచి ఆర్థిక లబ్ధి పొందుతున్నారని ఇందిరాగాంధీ ఆరోపించినప్పుడు స్వతంత్ర పార్టీ ఎంపీ పిలూ మోదీ ఒకరోజు 'నేను సీఐఏ ఏజెంట్‌ను' అని రాసి ఉన్న ప్లకార్డును మెడకు కట్టుకుని లోక్‌సభకు వచ్చారు. దశాబ్దాల అనంతరం మోదీ సర్కార్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజా నిరసనలు ప్రజ్వరిల్లినప్పుడు బెంగళూరులో ఒక బహిరంగ సభకు స్వాతంత్ర్యానంతర భారతీయ సాహిత్య దిగ్గజాలలో ఒకరైన గిరీశ్ కర్నాడ్ 'నేనూ అర్బన్ నక్సల్‌నే' అని రాసి ఉన్న ఒక ప్లకార్డును మెడకు కట్టుకుని వచ్చారు. అధికారాన్ని వెటకారం చేయడంలో ఈ విలక్షణ సంప్రదాయాన్ని విద్యార్థి నిరసనకారులు మరింత ప్రభావవంతంగా ముందుకు తీసుకెళ్లారు.

నిజమైన జాతీయవాది ఎవరు? ఆగ్నేయాసియా దేశాలలో జాతీయోద్యమాలను సమగ్రంగా అధ్యయనం చేసిన ఆంగ్లో--ఐరిష్ రాజకీయ శాస్త్రవేత్త బెనిడిక్ట్ ఆండర్సన్ ఒకసారి ఇలా రాశారు: 'ఇంట సొంత పౌరులపైన, బయట విశాల ప్రజానీకానికి వ్యతిరేకంగా తమ సొంత దేశం లేదా ప్రభుత్వం పాల్పడుతున్న నేరాలకు సిగ్గుపడనివారు, పడలేనివారు ఒక నిజమైన జాతీయవాది కాదు, కాలేడు కూడా. ఆండర్సన్ భావనతో గాంధీ, అంబేద్కర్ అంగీకరించి ఉండేవారు. భారతీయ సమాజంలో సర్వత్రా ఉన్న అసమానతలు, జాతి పురోభివృద్ధికి ఆటంకమవుతున్నాయని, బ్రిటిష్ వలసపాలన నుంచి విముక్తమయ్యే లోగానే సామాజిక అంతరాలు, ఆర్థిక అసమానతలను అంతమొందించే కృషి ఆరంభమవ్వాల్సిన అవసరం ఉందని గాంధీ, అంబేద్కర్ ఇరువురూ భిన్నరీతుల్లోనే అయినప్పటికీ, పూర్తిగా గుర్తించారు. మరీ ముఖ్యంగా నిమ్న కులాల వారు ఎదుర్కొంటున్న అణచివేతలు, మహిళలకు మానవ హుందాను నిరాకరిస్తోన్న సామాజిక దురాచారాలు, దౌష్ట్యాలు శిఖరసమానులైన ఆ మానవీయులను అమితంగా వ్యాకులపరిచాయి. వివక్షలు, అన్యాయాల నుంచి వారిని విముక్తం చేసేందుకు ఆ ఇరువురూ దృఢ సంకల్పంతో కృషి చేశారు.పరాయి పాలనను వదిలించుకుని, ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యంగా వ్యవస్థీకృతమైన భారత్, కుల అస్తిత్వాలను, జెండర్ అసమానతలను నిషేధించిన రాజ్యాంగాన్ని శిరసావహిస్తోంది.

ఎడిటర్ చైతన్య

టీచర్లపై బురదజల్లే

చర్యలు సహించడం

మొదటిపేజీ తరువాయి

వైకాపా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని కోరుతూ మెగా డీఎస్సీ 2025 ఉపాధ్యాయులు కదం తొక్కారు. కడప, అనంతపురం నుంచి భారీగా చేరుకున్న టీచర్లు కర్నూలు కొండారెడ్డి బురుజు నుంచి జెడ్పీ కార్యాలయం వరకు ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయుల నియామకాలపై కుట్రలు చేయొద్దంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. వాస్తవాలు వివరించినా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కుట్రలు చేసిన వారికి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

మెగా డీఎస్సీపై వైకాపా కుట్రలను తిప్పికొట్టేందుకే శనివారం చలో కర్నూలు కార్యక్రమాన్ని చేపట్టామని ఉపాధ్యాయులు తెలిపారు. 2025 మెగా డీఎస్సీలో తాము కష్టపడి ఉద్యోగాలు సాధిస్తే ఓర్చుకోలేని వైకాపా నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దగా డీఎస్సీ అంటే టీచర్లందరూ వైసీపీపైన యుద్ధం చేస్తారని వార్నింగ్ ఇచ్చారు. మెగా డీఎస్సీ నిర్వహించిన మంత్రి నారా లోకేశ్ చరిత్రలో నిలిచిపోతారన్నారు. డీఎస్సీ అంటే చంద్రబాబు... చంద్రబాబు అంటే డీఎస్సీ అని తెలిపారు. టీచర్లపై బురదజల్లే ప్రయత్నం చేస్తే ఎన్నికల్లో వైసీపీకి గుణపాఠం చెప్తామంటూ ఉపాధ్యాయులు హెచ్చరించారు. వైకాపా ప్రభుత్వంలో ఒక్క డీఎస్సీ ప్రకటన లేక ఎంతోమంది నిరుద్యోగులు ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి సంతకంతో 16 వేలకు పైగా డీఎస్సీ ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. వైకాపా తప్పుడు ప్రచారం మానుకోవాలని హెచ్చరించారు. జిల్లాలోని కొండారెడ్డి బురుజు నుంచి మెగా డీఎస్సీ 2025 ఆత్మ గౌరవ ర్యాలీ ప్రారంభమైంది. ఉపాధ్యాయుల హక్కు - న్యాయమైన నియామకాలకు మద్దతు అంటూ ఉపాధ్యాయ సంఘాలు పిలుపునిచ్చాయి. మెగా డీఎస్సీ నియామకాలపై జరుగుతోన్న తప్పుడు ప్రచారం, నిరాధార ఆరోపణలను ఖండిద్దాం అంటూ ఉపాధ్యాయ సంఘాల పిలుపు మేరకు ఉమ్మడి కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలకు చెందిన వందలాది నూతన ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. కర్నూలు కొండారెడ్డి బురుజు నుంచి జిల్లా పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగనుంది. కర్నూలు నడిబొడ్డున కొండారెడ్డి బురుజు వద్ద 'థ్యాంక్యూ సీఎం సార్... థ్యాంక్యూ మినిస్టర్ నారా లోకేశ్' అంటూ టీచర్స్ నినాదాలు చేశారు. కొండారెడ్డి బురుజుపైకి ఎక్కిన ఉపాధ్యాయులు.. వైసీపీకి వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. 'కష్టపడి చదివి ఉద్యోగాలు పొందాం... ఎవరికీ డబ్బులు ఇవ్వలేదు. మాపై వైసీపీ దుష్ప్రచారం చేయడం తగదు' అంటూ ఉపాధ్యాయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎస్సీ అంటే మీనింగ్ తెలియని వాళ్లు తమపై ఆరోపణలు చేస్తున్నారని ఉపాధ్యాయులు మండిపడ్డారు. గత ప్రభుత్వంలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వని వారు నేడు విమర్శించడం సిగ్గు చేటన్నారు. డీఎస్సీ పరీక్షలు రాయని వారు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇచ్చిన మాట ప్రకారం సీఎం చంద్రబాబు.. ఆరు నెలల్లో నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగాలు కల్పించారని తెలిపారు. గత ప్రభుత్వం ఉపాధ్యాయులతో పెట్టుకొని 11 సీట్లకు పరిమితమైందని.. టీచర్స్‌ను అవమానిస్తే వచ్చే ఎన్నికల్లో వైసీపీ పీఠం మళ్లీ కదిలిస్తామని హెచ్చరించారు.

వైసీపీ అరాచకాలను ఎండగట్టాలి: మంత్రి సవిత

మొదటిపేజీ తరువాయి

అరాచకాలపై ఆగ్రహం

గొడ్డలి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి సొంత రాజకీయ లబ్ధి కోసం, కుర్చీ కాపాడుకోవడం కోసం ఎంతటికైనా తెగిస్తారని మంత్రి సవిత విమర్శించారు. శవయాత్రలు, పాదయాత్రల పేరుతో సొంత పార్టీ కార్యకర్తలనే బలి తీసుకుంటున్నారని ఆరోపించారు. పలాసాలో దానయ్య యాదవ్ కుటుంబానికి భరోసా ఇవ్వకుండా, నిందితులకు కొమ్ముకాయడం దారుణమని అన్నారు. శ్రీకాకుళంలో మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బందిపై వైసీపీ నేత దౌర్జన్యాన్ని ఖండించారు. అధికారం కోసం సొంత బంధువులను, కార్యకర్తలను బలి తీసుకోవడం వైసీపీకి అలవాటుగా మారిందని ధ్వజమెత్తారు.

పరిశ్రమలు, ఉద్యోగాల కల్పన

తెలుగుదేశం పార్టీ మొదటి నుండి బీసీ, బడుగు, బలహీన వర్గాలకు అగ్రతాంబూలం ఇస్తోందని తెలిపారు. "వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్‌ప్రెన్యూర్" లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. చంద్రబాబు విజన్, నమ్మకమైన పాలన వల్లే పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నారని స్పష్టం చేశారు. భోగాపురం విమానాశ్రయం పనులను వేగవంతం చేశామని, అమరావతి, పోలవరం నిర్మిస్తూనే రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.

మెగా డిఎస్సీతో పారదర్శకత

అధికారంలోకి రాగానే పెట్టిన మొదటి సంతకం మెగా డిఎస్సీపైనేనని, దాని ద్వారా వేలాది మంది నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించారని తెలిపారు. గత ప్రభుత్వం ఇచ్చిన జాబ్ క్యాలెండర్, మద్యపాన నిషేధం వంటి హామీలను గాలికి వదిలేసి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్ర భావితరాల భవిష్యత్తు బాగుండాలంటే అలజడులు రేపే పార్టీలను ప్రజలు శాశ్వతంగా దూరంగా పెట్టాలని సవిత పిలుపునిచ్చారు.

ఎల్‌నినోతో సాగునీటికి కష్టాలు

మొదటిపేజీ తరువాయి

ఒకవేళ నాగార్జునసాగర్ నిండినప్పటికీ చెరువులు నింపే పరిస్థితి లేదని, ఇప్పటికే బోర్లలో కూడా గ్రౌండ్ వాటర్ తగ్గిపోతున్నందున కష్టకాలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులకు అండగా నిలబడి ఆరుతడి పంటలు వేసుకునేలా చూడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీరు డెడ్‌స్టోరేజీలో ఉందని, శ్రీశైలం నుంచి నీరు వచ్చినప్పటికీ పంటలకు సాగునీరు ఇచ్చే పరిస్థితి లేదని, ఉన్న నీరు జూన్ 2027 వరకు తాగునీటికే సరిపోతుందని తెలిపారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని కోరారు.

ఏఎంఆర్‌పీ కూడా సగమే నిండిందని, గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదని మంత్రి అన్నారు.

కరువు వచ్చినప్పటికీ నల్గొండ జిల్లాకు శాశ్వతంగా సాగునీరు అందించే ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు ఆగస్టు 2028 నాటికి పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. పనులు కొనసాగుతున్నాయని, ఏఎంఆర్‌పీ, ఎస్ఎల్‌బీసీ, బ్రాహ్మణ వె÷-లలెంల ద్వారా జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. ఎస్ఎల్‌బీసీ కోసం ఎంతైనా ఖర్చు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. కరువు వచ్చినా, శ్రీశైలం డెడ్‌స్టోరేజీలో ఉన్నప్పటికీ ఎస్ఎల్‌బీసీ నుంచి సాగునీరు అందించవచ్చన్నారు. రాబోయే రోజుల్లో సూపర్ ఎల్‌నినో కారణంగా దక్షిణ తెలంగాణలో పరిస్థితులు ఎలా ఉంటాయో తెలియని పరిస్థితి నెలకొందని తెలిపారు. అందువల్ల అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులు ఆరుతడి పంటలు వేసుకునేలా కష్టపడి పనిచేయాలని, ఇలాంటి కరువు పరిస్థితుల్లో రైతులకు అందరూ అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో పంట మార్పిడిలో భాగంగా 33 వేల ఎకరాల్లో వరికి బదులు ఆరుతడి పంటలు వేయడం జరిగిందని మంత్రి తెలిపారు. అయితే దీన్ని లక్షన్నర ఎకరాల లక్ష్యంగా తీసుకుని రైతులతో ఆరుతడి పంటలు వేయించాలని ఆదేశించారు. జిల్లాలో 9 వేల ట్రాన్స్‌ఫార్మర్లపై ఉన్న ఓవర్‌లోడ్‌ను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి అవసరమైన విద్యుత్ సామగ్రిని తెప్పిస్తామన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి కష్టకాలంలో రైతులకు అండగా ఉండాలని, ప్రజలకు ధైర్యం చెప్పాలని, ఆరుతడి పంటలు వేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇకపై జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశాలను నిరంతరం నిర్వహించాలని సూచించారు.

జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల కింద రైతులు రెండు పంటలు వరి వేస్తున్నారని, దీనివల్ల భవిష్యత్తులో భూములు సారం కోల్పోయి ఎందుకూ పనికిరాకుండా పోతాయని మంత్రి అన్నారు. విపరీతంగా ఎరువులు వాడటం, నిరంతరం వరి సాగు చేయడం వల్ల భవిష్యత్తులో ఎలాంటి పంటలు వేసుకోలేని పరిస్థితి వస్తుందన్న విషయాన్ని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇందులో భాగంగా కూరగాయల పంటలు,

ఉద్యాన పంటలు పండించాలని, ఆర్గానిక్ వ్యవసాయం చేసే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాకు 5 వేల యూనిట్ల స్ప్రిం÷-రక్లర్లు కావాలని అధికారులు కోరగా.. తక్షణమే వాటిని మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

ప్రశ్నించడం కాదు.. పరిష్కారం చూపాలి:

మొదటిపేజీ తరువాయి

ప్రశ్నించడం మాత్రమే కాదు..

"మార్పు అనేది సవాళ్లు, అవకాశాలతో కూడుకుని ఉంటుంది. జీవితం మనకు ఎన్నో సమస్యలు తీసుకొస్తుంది. కానీ, ఆ సమస్యలే అవకాశాలు కల్పిస్తాయి. మీకు పెద్ద సవాలు ఎదురైనప్పుడు దాన్ని చూసి భయపడకండి. దాన్ని చిన్న చిన్న భాగాలుగా విడదీసి చూడండి. కొత్త పరిష్కారాలను కనుగొనే ధైర్యమే సవాళ్లను అవకాశాలుగా మార్చగలదు. అందుకే, ప్రశ్నించడం కాదు.. సమస్యకు పరిష్కారం కనుగొనడంపై దృష్టిపెట్టాలి" అని మోదీ సూచించారు.

"ప్రతి తరానికి జాతీయ బాధ్యత ఉంటుంది. దేశ అభివృద్ధి ప్రయాణంలో యువత కూడా భాగస్వామి కావాలి. వచ్చే 30-35 ఏళ్లలో మీరు ఏం చేస్తున్నారన్నదే.. వికసిత్ భారత్‌ను నిర్ణయిస్తుంది. అందువల్ల మీరు తీసుకునే ఏ నిర్ణయమైనా సరే.. ఈ దేశానికి ఏ విధంగా ఉపయోగపడుతుందనేది ఆలోచించాలి. దేశ ప్రయోజనాల కోసం మనం ఏం చేయగలమనేది ప్రశ్నించుకోవాలి" అని ప్రధాని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు దీన్‌దయాల్ శర్మ స్వర్ణ పతకం, డైరెక్టర్ స్వర్ణ పతకాలను ప్రదానం చేశారు. పతకాలు స్వీకరించిన వారిలో ఒకరిద్దరే మహిళలు ఉన్నారని, వీరి సంఖ్య ఎక్కువగా ఉంటే బాగుండేదని మోదీ అన్నారు. కార్యక్రమంలో భాగంగా ఐఐటీ దిల్లీ సోనిపత్ క్యాంపస్‌లో ఏఐ ఆధారిత సూపర్ కంప్యూటింగ్ కేంద్రమైన 'పరం ప్రజ్ఞ'ను ఆయన ప్రారంభించారు.

డీప్‌ఫేక్ వీడియోలపై చర్యలు తీసుకోండి:

మొదటిపేజీ తరువాయి

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో డీప్‌ఫేక్ వీడియోలు.. బాలలపై లైంగిక వేధింపుల మెటీరియల్ పై 'మెటా' ప్రతినిధుల బృందంతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపింది. ఇందులో భాగంగా డీప్‌ఫేక్ వీడియోలపై చర్యలు తీసుకోవాని మెటా (వీమ్ఖ)ను కేంద్రం ఆదేశించింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ఉండే కంటెంట్‌కు ఆయా సంస్థలే బాధ్యత వహించాలని పేర్కొంది. భారత చట్టాలకనుగుణంగా మెటా మాధ్యమాలు ఎంత మేరకు నడుచుకుంటున్నాయన్నదానిపై అధికారులు ఆ సంస్థ ప్రతినిధులను ప్రశ్నించారు. ఇన్‌స్టాగ్రామ్ కంటెంట్ రికమండేషన్ అల్గోరిథమ్‌ల గురించి ఆరా తీశారు.

కంపెనీ ప్రతినిధులతో జరిపిన సమావేశాల ఫలితాలను సమీక్షించిన తర్వాత తదుపరి చర్యలపై కార్యాచరణను ప్రకటించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు కూడా స్థానిక చట్టాలను పాటిస్తున్నాయా లేదా అనే విషయాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. చర్చల్లో భాగంగా.. తమ ప్లాట్‌ఫామ్‌లలోని డీప్‌ఫేక్‌ల (ణవవజూటుఎవం)పై కేంద్రం వ్యక్తం చేసిన ఆందోళనలపై మెటా స్పందించింది. అటువంటి కంటెంట్‌ను నిలిపివేసేందుకు తమ వద్ద పలు పరిష్కారాలు ఉన్నాయని తెలిపింది.

ప్రధాని మోదీ విడుదల చేసిన ఓ వీడియో సందేశాన్ని ఫేస్‌బుక్ కొన్ని గంటల పాటు నిలిపివేసినందుకు సమన్లు జారీ చేయడంతో దాని మాతృసంస్థ 'మెటా' ప్రతినిధుల బృందం భారత్‌కు విచ్చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలోని ఇతర కంటెంట్‌పైనా కేంద్ర ప్రభుత్వం వారితో చర్చలు జరుపుతోంది. మెటా ప్రపంచ వ్యవహారాల హెడ్ జోయెల్ కప్లన్ నేతృత్వంలోని బృందంతో.. కేంద్ర ఐటీమంత్రి అశ్వినీ వైష్ణవ్ సహా పలువురు అధికారులు చర్చిస్తున్నారు.

నా కూతురు ఐసీయూలో ఇలా ఉండటం కలిచివేస్తోంది:

మొదటిపేజీ తరువాయి

రాజమహేంద్రవరం ఘటనలో ఇటీవల తీవ్రంగా గాయపడి సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైద్య విద్యార్థిని ప్రియాంక ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ప్రియాంకకు ఆప్నియా టెస్ట్ చేయడానికి వైద్యులు ప్రయత్నించగా.. ఆమె శరీరం సహకరించకపోవడంతో విరమించుకున్నారు. ఈ నేపథ్యంలో తన కుమార్తె పరిస్థితిపై ప్రియాంక తండ్రి వెంకటేశ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

"మా కుమార్తె బతకాలని అన్ని ప్రయత్నాలూ చేస్తున్నాం. ఆప్నియా టెస్టుకు సోడియం లెవెల్స్ తక్కువగా ఉండాలని వైద్యులు చెబుతున్నారు. సోడియం లెవెల్స్ 160కి పైగా ఉన్నాయి. కంట్రోల్ కోసం ప్రయత్నిస్తున్నారు. అవయవ దానానికి సంబంధించి మమ్మల్ని ఎవరూ సంప్రదించలేదు. దీనిపై ఇంకా మేం నిర్ణయం తీసుకోలేదు. రాజమండ్రి ఎమ్మెల్యే ఫోన్ చేసి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. నా కుమార్తెకు ఇలాంటి గతి పట్టించిన వాళ్లని నడిరోడ్డుపై ఉరితీయాలి. కొద్ది రోజులైతే వైద్యురాలిగా సేవలందించేది. ఐసీయూలో ఇలా ఉండటం మా కుటుంబాన్ని కలిచివేస్తోంది. మా కుటుంబానికి తనే పెద్ద దిక్కుగా ఉండి అన్నీ చూసుకోవాలనుకుంది" అని కంటతడి పెట్టారు.

ఏం జరిగిందంటే..?

తూర్పుగోదావరి జిల్లా రాజానగరంలోని జీఎస్ఎల్ వైద్య కళాశాలలో కర్నూలుకు చెందిన ప్రియాంక డెర్మటాలజీ విభాగంలో పీజీ మొదటి సంవత్సరం చదువుతున్నారు. ఆమె తల్లిదండ్రులు హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. ఈ నెల 3న రాత్రి రాజమహేంద్రవరం ప్రసాద్ ఆదిత్యమాల్‌లో సినిమా చూసి, సహచర విద్యార్థితో కలిసి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. రద్దీ కారణంగా వాహనాలు థియేటర్ గేటు వద్ద ఆగగా.. అదే సమయంలో నామవరానికి చెందిన సురవరపు దుష్యంత్, లాలాచెరువుకు చెందిన ఆంధ్రూ విలియం జోసెఫ్‌లు మద్యం మత్తులో కారు వేగంగా నడుపుతూ వచ్చి వీరి వాహనాన్ని ఢీకొట్టారు. తరువాత మరోసారి బలంగా ఢీకొట్టి.. పైనుంచి కారు వెళ్లడంతో కిందపడిపోయిన ప్రియాంక తలకు తీవ్ర గాయమైంది. ఆమెను ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. పరిస్థితి విషమించడంతో బుధవారం సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

సాగునీటి ప్రాజెక్టులకు

5వేల కోట్లు మంజూరు

మొదటిపేజీ తరువాయి

మిడ్‌మానేరు ఎడమ కాలువ పనులను వెంటనే పున:ప్రారంభిస్తామని వివరించారు. పత్తిపాక రిజర

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం ఆగస్ట్ 09, 2026

తెలంగాణలో పెట్టుబడులకు అపార అవకాశాలు

»రూ.3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

»వేమో డ్రైవర్‌లెస్ కారులో ప్రయాణం

»హైదరాబాద్‌లో స్వయంచాలక మొబిలిటీపై ఆసక్తి

»ప్రవాసులతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్ ఆగస్టు 8: జన తెలంగాణ

తెలంగాణలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. పరిశ్రమలకు అవసరమైన భూమి, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, నిరంతర విద్యుత్ సరఫరా, మెరుగైన మౌలిక సదుపాయాలు రాష్ట్ర బలాలని పేర్కొన్నారు. అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోలో భారత కాన్సులేట్ జనరల్ (సీజీఐ ఎస్ఎఫ్ఓ) ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బే ఏరియాకు చెందిన తెలుగు ప్రవాసులు, పారిశ్రామికవేత్తలు, సాంకేతిక నిపుణులు, వృత్తి నిపుణులతో ఆయన సమావేశమయ్యారు. తెలంగాణను దేశంలోనే అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడుల గమ్యస్థానంగా తీర్చిదిద్దుతున్నామని భట్టి విక్రమార్క చెప్పారు. పారిశ్రామిక కారిడార్లు, పార్కుల్లో తయారీ, ఐటీ, జీవశాస్త్రం, స్వచ్ఛ ఇంధనం తదితర రంగాల్లో పెట్టుబడులకు అనువైన భూమి అందుబాటులో ఉందన్నారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య మానవ వనరులను అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో పాటు ఇతర విద్యా, సాంకేతిక సంస్థలను బలోపేతం చేస్తున్నామని వివరించారు. తెలంగాణలో పరిశ్రమలకు 24 గంటలూ నాణ్యమైన విద్యుత్ అందించే సామర్థ్యం ఉందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సంప్రదాయ విద్యుత్‌తో పాటు పునరుత్పాదక ఇంధన వనరు రంగంలోనూ రాష్ట్రం గరిష్ట ప్రగతిని సాధిస్తోందని చెప్పారు. పెట్టుబడిదారులకు వేగంగా అనుమతులు ఇచ్చేందుకు సింగిల్ విండో విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. అనుమతులకు ఎక్కడా అలస్యం జరక్కుండా పారిశ్రామిక అనుకూల వాతావరణాన్ని కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అత్యాధునిక సాంకేతికత, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, సుస్థిర పట్టణ ప్రణాళికను సమన్వయం చేస్తూ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ప్రపంచస్థాయి సంస్థలను ఆకర్షించేందుకు ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుందని చెప్పారు. ఐటీ, ఫార్మా, గ్రీన్ ఎనర్జీ, అధునాతన తయారీ, నాలెడ్జ్ ఆధారిత పరిశ్రమలపై దృష్టి సారించి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్ల స్థాయికి తీసుకెళ్లడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమని వివరించారు. ఈ అభివృద్ధి ప్రయాణంలో తెలంగాణ ప్రవాసులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడంతో పాటు సాంకేతికత, ఆవిష్కరణలు, పరిశ్రమల విస్తరణలో భాగస్వాములు కావాలని కోరారు. అమెరికా పర్యటనలో భాగంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాన్‌ఫ్రాన్సిస్కోలో వేమో స్వయంచాలక (డ్రైవర్‌లెస్) వాహనంలో ప్రయాణించారు. అనంతరం వేమో ప్రతినిధులతో సమావేశమై స్వయంచాలక వాహన సాంకేతికత, దాని నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు, నియంత్రణ విధానాలపై వివరాలు తెలుసుకున్నారు. హైదరాబాద్‌తో పాటు ప్రతిపాదిత ఫ్యూచర్ సిటీలో స్వయంచాలక మొబిలిటీ పరిష్కారాలను ప్రయోగాత్మకంగా అమలు చేసే అవకాశాలపై ఆయన ఆరా తీశారు. ఇందుకు అవసరమైన అధిక రిజల్యూషన్ మ్యాపింగ్, సెన్సార్ అనుకూల రోడ్డు డిజైన్, ప్రత్యేక టెస్టింగ్ కారిడార్లు, డేటా కనెక్టివిటీ, ఏఐ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాల గురించి వేమో ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. స్వయంచాలక వాహనాల ట్రయల్స్, భవిష్యత్ విస్తరణకు అవసరమైన నియంత్రణ, విధానపరమైన చట్రాలపైనా చర్చించారు. నూతన తరం మొబిలిటీ సాంకేతికతను హైదరాబాద్, ఫ్యూచర్ సిటీ పట్టణాభివృద్ధి ప్రణాళికల్లో అనుసంధానం చేసే అవకాశాలను పరిశీలించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆసక్తి వ్యక్తం చేశారు.

"బాల్యం నుంచే సమానత్వం బోధించాలి"

- #StandWithHer ఆరో విడత చర్చాగోష్ఠిలో వక్తల పిలుపు

హైదరాబాద్, ఆగస్టు 08: జన తెలంగాణ అమ్మాయిలు, అబ్బాయిలకు చిన్నప్పటి నుంచే సమానత్వం, పరస్పర గౌరవం, సమ్మతి (కన్సెంట్) విలువలను నేర్పించాలని వక్తలు పిలుపునిచ్చారు. చూఖఅఽఔఔ్ఫ్ఞనవతీ ప్రచారంలో భాగంగా శనివారం హైదరాబాద్‌లోని వీహబ్‌లో నిర్వహించిన ఆరో విడత ప్యానెల్ చర్చలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొని పేరెంటింగ్‌లో తల్లిదండ్రుల పాత్రపై అభిప్రాయాలు వ్యక్తం చేశారు. సీఐడీ, ఏసీబీ, మహిళా భద్రత విభాగాల డీజీ చారు సిన్హా మాట్లాడుతూ.. సమానత్వం, గౌరవం, సమ్మతి వంటి విలువలను పిల్లలకు బాల్యం నుంచే అలవాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అబ్బాయిలు తమ భావోద్వేగాలను భయపడకుండా వ్యక్తపరిచే వాతావరణాన్ని తల్లిదండ్రులు కల్పించాలని సూచించారు. బాధ్యత, సానుభూతి, పరస్పర గౌరవం వంటి విలువలు కుటుంబంలోనే పెంపొందుతాయని చెప్పారు. నటి అమల అక్కినేని

మాట్లాడుతూ.. విద్యతో పాటు వివేకం కూడా పిల్లలకు నేర్పడం ఎంతో ముఖ్యమన్నారు. మంచి--చెడుల మధ్య తేడాను గుర్తించే సామర్థ్యాన్ని చిన్నప్పటి నుంచే పెంపొందించాలని సూచించారు. దర్శకురాలు నందిని రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో ఉన్న మూస ధోరణులను పిల్లలపై రుద్దకుండా, ప్రతి విషయాన్ని వారికి అర్థమయ్యేలా వివరించాలని చెప్పారు. అబ్బాయిలు, అమ్మాయిలు ఎలా ఉండాలనే పాత అభిప్రాయాలను ప్రశ్నించేలా వారిని తీర్చిదిద్దాలని సూచించారు. వ్యవస్థాపకుడు ఉత్తమ్ రెడ్డి మాట్లాడుతూ.. డిజిటల్ యుగంలో గ్యాడ్జెట్‌లకు దూరంగా పిల్లలతో నిత్యం మాట్లాడేందుకు తల్లిదండ్రులు సమయం కేటాయించాలని అన్నారు. అలాంటి సంభాషణలే పిల్లల్లో నమ్మకాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయం సామాజిక శాస్త్ర విభాగం ఆచార్యురాలు ప్రొఫెసర్ అనురేఖ చారి వాఘ్ మాట్లాడుతూ.. 'నో' చెప్పడం అమ్మాయిలకే కాదు, 'నో'ను గౌరవించడం అబ్బాయిలకు కూడా నేర్పాల్సిన అవసరం ఉందన్నారు. సమ్మతి అంటే పరస్పర గౌరవమేనని వివరించారు. పరిశోధకుడు చిన్నగారి చరణ్ మాట్లాడుతూ.. పిల్లలు తల్లిదండ్రుల ప్రవర్తనను అనుకరిస్తారని, అందువల్ల పెద్దలు తమ ప్రవర్తనలోనే మంచి విలువలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. చర్చలో పిల్లలకు సమానత్వం, గౌరవం, భావోద్వేగాలను వ్యక్తపరిచే స్వేచ్ఛ, వ్యక్తిగత హద్దుల పట్ల గౌరవం వంటి విలువలు ఇంటి నుంచే నేర్పించాల్సిన అవసరాన్ని వక్తలు నొక్కిచెప్పారు. కుటుంబంలోనే సమానత్వం ఆచరణలో ఉంటే సమాజంలో సానుకూల మార్పు శ్రీని అభిప్రాయపడ్డారు. ఏడాది పొడవునా నిర్వహిస్తున్న చూఖఅఽఔఔ్ఫ్ఞనవతీ కార్యక్రమం ద్వారా ప్రతి నెలా ఒక సామాజిక అంశంపై చర్చలు నిర్వహిస్తూ లింగ సమానత్వంపై అవగాహన కల్పించడం లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు.

మహిళలు ఓటు వేసే స్థాయి నుంచి నిర్ణయాలు తీసుకునే స్థాయికి ఎదగాలి: మంత్రి సీతక్క

ఢిల్లీలో యూత్ కాంగ్రెస్ నారీ శక్తి అభియాన్ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క

మహిళా సాధికారతకు కాంగ్రెస్ ఎప్పుడూ అండగా నిలిచింది

మహిళల రాజకీయ భాగస్వామ్యమే బలమైన ప్రజాస్వామ్యానికి పునాది

మహిళలను అణిచివేసే ఆన్‌లైన్ ట్రోలింగ్‌ను అడ్డుకోవాలి

హైదరాబాద్ ఆగస్టు 8 జన తెలంగాణ

మహిళలు కేవలం ఓటర్లుగా కాకుండా.. దేశ భవిష్యత్తును నిర్ణయించే నిర్ణయాత్మక శక్తిగా ఎదగాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఢిల్లీలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నారీ శక్తి అభియాన్ శిక్షణ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజకీయాల్లో మహిళల పాత్ర, మహిళా సాధికారత, ప్రజాస్వామ్యంలో మహిళల భాగస్వామ్యం, ఆన్‌లైన్ యుగంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లపై ఆమె కీలక ఉపన్యాసం చేశారు. మహిళల అభివృద్ధి లేకుండా దేశ అభివృద్ధి సాధ్యం కాదని సీతక్క అన్నారు. మహిళల హక్కులు, సమాన అవకాశాలు, రాజకీయ భాగస్వామ్యం కోసం కాంగ్రెస్ పార్టీ చారిత్రకంగా పోరాడిందని తెలిపారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం కేవలం సంక్షేమ కార్యక్రమం కాదని.. అది సామాజిక న్యాయానికి, ప్రజాస్వామ్యానికి పునాది అని అన్నారు. దేశంలో మహిళల రాజకీయ ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. మహిళలకు ఓటు హక్కు రావడంతోనే సమానత్వం పూర్తికాదని.. ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం, విధాన నిర్ణయాల్లో భాగస్వామ్యం, ప్రభుత్వాలను నడిపించే అవకాశం కూడా సమానంగా ఉండాలని అన్నారు. మహిళలు రాజకీయాల్లోకి వస్తే వారి దృష్టి కేవలం రోడ్లు, భవనాలపై మాత్రమే ఉండదని సీతక్క అన్నారు. పిల్లల విద్య, తల్లుల ఆరోగ్యం, తాగునీరు, అంగన్‌వాడీ కేంద్రాలు, పోషకాహారం, గ్రామీణ జీవనోపాధులు, మహిళల ఆర్థిక స్వావలంబన వంటి అంశాలకు మహిళా నాయకత్వం ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రస్తావిస్తూ.. మారుమూల అడవుల్లో, గిరిజన ప్రాంతాల్లో ప్రజలతో కలిసి పనిచేసిన అనుభవం మహిళల రాజకీయ భాగస్వామ్యం ఎంత అవసరమో తనకు నేర్పిందని అన్నారు. అవకాశాలు కల్పిస్తే మహిళలు నాయకత్వంలో అద్భుతంగా రాణించగలరని చెప్పారు. ఆన్‌లైన్ యుగంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లపై మంత్రి సీతక్క తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు ప్రజా సమస్యలను లేవనెత్తినప్పుడు వారి వాదనలకు సమాధానం చెప్పకుండా వ్యక్తిగత దూషణలు, ట్రోలింగ్, అసభ్యకర వ్యాఖ్యలు, తప్పుడు ప్రచారం, మార్ఫింగ్, బెదిరింపులకు పాల్పడటం ఆందోళనకరమని అన్నారు. మహిళల గొంతును అణిచివేసే డిజిటల్ వేధింపులు కేవలం ఒక మహిళకు ఎదురవుతున్న సమస్య కాదని.. అది ప్రజాస్వామ్యానికి ఎదురవుతున్న సవాలని సీతక్క అన్నారు. ఇలాంటి దాడులు రాజకీయాల్లోకి రావాలనుకునే యువతులను కూడా వెనక్కి తగ్గించే ప్రమాదం ఉందని తెలిపారు. రాజకీయ విభేదాలు విధానాలపై ఉండాలి కానీ వ్యక్తులపై కాదని మంత్రి స్పష్టం చేశారు. మహిళలపై ఆన్‌లైన్ వేధింపులకు పాల్పడే సంస్కృతిని అడ్డుకోవాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలు, మీడియా, డిజిటల్ వేదికలు, పౌర సమాజంపై ఉందన్నారు. తెలంగాణలో మహిళా స్వయం సహాయక సంఘాల విజయాలను ఈ సందర్భంగా మంత్రి సీతక్క ప్రస్తావించారు. చిన్న పొదుపులతో ప్రారంభించిన, మహిళలు నేడు వ్యాపారవేత్తలుగా ఎదిగి, ప్రభుత్వ కార్యక్రమాల అమలులో భాగస్వాములుగా మారారని చెప్పారు. పాఠశాల యూనిఫామ్‌ల తయారీ నుంచి గ్రామీణ జీవనోపాధుల బలోపేతం వరకు మహిళలు తమ సామర్థ్యాన్ని నిరూపించుకున్నారని తెలిపారు. గ్రామ పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు మహిళల గొంతు వినిపించాలని సీతక్క పిలుపునిచ్చారు. మహిళలకు కేవలం ప్రాతినిధ్యం కాకుండా నిర్ణయాధికారం దక్కాలని అన్నారు. మహిళలు భయపడకుండా మాట్లాడాలి.. ధైర్యంగా ఎన్నికల్లో పోటీ చేయాలి.. నిర్ణయాలు తీసుకునే స్థాయికి ఎదగాలి. మహిళలను బలోపేతం చేయడం అంటే ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడమేనని మంత్రి సీతక్క అన్నారు.

పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ ఆగస్టు 8 జన తెలంగాణ

కరీంనగర్ నగరంలోని 6వ డివిజన్ బొమ్మకల్ గ్రామంలో నిర్వహించిన శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో నగర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మేయర్ ప్రార్థించారు. బొనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని, ఇటువంటి పండుగలు సమాజంలో ఐక్యతను, ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు మేకల వెంకటేష్ గాదె రూప శ్రీనివాస్ కో-ఆప్షన్ సభ్యులు ఎలగందుల నందకుమార్ నాయకులు పురమళ్ళ శ్రీనివాస్ ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు తప్పనిసరి సాంస్కృతిక

కరీంనగర్ ఆగస్టు 8 జన తెలంగాణ

కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా విజయాలను సులభంగా సాధించవచ్చు

సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చు

విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల విస్తృతమైన అవగాహన కల్పించాలని వాటిలో పాల్గొనేందుకు సరైన ప్రోత్సాహంతో పాటు ఉత్తేజ పరచాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డ విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు ప్రతిష్టాత్మక తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల చక్కటి అవగాహన ఉండడమే కాకుండా వాటిలో పాల్గొని పై చేయి సాధించాలని వారు చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో సాంస్కృతిక కార్యక్రమాలకు చాలా ప్రాముఖ్యత ఇస్తారని మరియు వాటి నిర్వహణకు తోడ్పాటునందిస్తుందని వారు గుర్తు చేస్తూ. ఇటీవల కాలంలో హైదరాబాద్ లోని శ్రీ త్యాగరాజ గాన సభ వారు నిర్వహించినటువంటి కార్యక్రమంలో 12 గంటల పాటు నిర్విరామంగా కొనసాగిన సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ఎం స్నేహిత 9వ - తరగతి డ అదితి - 3వ తరగతి చోటును కైవసం చేసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. విజేతలందరికీ పుష్పగుచ్చాలతో పాటు ప్రశంసా పత్రాలను అందజేసి రానున్న రోజుల్లో మరిన్ని అద్భుత విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

ఆషాఢ మాస బోనాల పండుగ

జూబ్లీహిల్స్ ఆగస్టు 8 జన తెలంగాణ

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని బోరబండ డివిజన్‌లో ఆషాఢ మాస బోనాల పండుగను పురస్కరించుకుని శ్రీ సాయిబాబా దేవాలయం వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.. బోరబండ కార్పొరేటర్, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫాసియోద్దీన్ గారి ఆధ్వర్యంలో డివిజన్‌లోని 30 దేవాలయాలకు 30 చీర, సారేలు, అమ్మవారి నైవేద్యానికి 30 మేకలను ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమానికి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై దేవాలయ కమిటీ సభ్యులకు చీర, సారేలు మరియు నైవేద్య సామగ్రిని అందజేశారు. అనంతరం పోచమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ మాట్లాడుతూ.. ఆషాఢ మాస బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఆనంద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, దేవాలయ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు...

జలమండలి సిటిజన్ సర్వీసెస్ మొబైల్ అప్లికేషన్ లో సాంకేతిక సమస్య

==========

పరిష్కారానికి చర్యలు

హైదరాబాద్ ఆగస్టు 8 జన తెలంగాణ

సాంకేతిక సమస్య కారణంగా సిటిజన్ సర్వీసెస్ మొబైల్ అప్లికేషన్ సేవలు తాత్కాలికంగా అందుబాటులో లేవు. సమస్యను పరిష్కరించి సేవలను వీలైనంత త్వరగా పునరుద్ధరించేందుకు జలమండలి సాంకేతిక బృందం చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో, వాటర్ ట్యాంకర్ బుకింగ్ కోసం వినియోగదారులు తాత్కాలికంగా అందుబాటులో ఉన్న IVRS సదుపాయం లేదా జలమండలి అధికారిక వెబ్‌సైట్ ద్వారా బుకింగ్ చేసుకోవాలని కోరుతున్నాం. మొబైల్ అప్లికేషన్ సేవలు పునరుద్ధరించే వరకు వినియోగదారులు పై ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించి సహకరించగలరు. ఈ తాత్కాలిక సాంకేతిక అంతరాయం వల్ల వినియోగదారులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాం. మీ సహనం, సహకారానికి ధన్యవాదాలు.

ఓటర్ల జాబితా పారదర్శకత అత్యంత కీలకం

హైదరాబాద్ ఆగస్టు 8 జన తెలంగాణ

తెలంగాణలో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) రెండవ విడత ప్రక్రియపై బిజెపి నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ 'విశ్వేశ్వరయ్య భవన్'లో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ూ×= రాష్ట్ర కన్వీనర్ వేముల అశోక్ గారి అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ఖజ్-2 రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ... ూ×= ప్రక్రియ ముగియడానికి కేవలం మరొక రెండు రోజులు మాత్రమే (ఆగస్టు 10 వరకు) సమయం ఉన్నందున, ప్రతి నియోజకవర్గంలోనూ అర్హులైన ప్రతి ఒక్కరిచేత ఫారమ్-6 ద్వారా కొత్త ఓటు నమోదు (Enrollment) వేగవంతంగా పూర్తి చేయించాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ గడువు ముగిసిన తర్వాత కూడా రాబోయే రోజుల్లో డ్రాఫ్ట్ నోటిఫికేషన్ల పరిశీలన, నకిలీ ఓట్ల గుర్తింపు, ఆభ్యంతరాల (Objections) దాఖలు వంటి కీలకమైన అంశాలు ఉంటాయని రాంచందర్ రావు స్పష్టం చేశారు. ఫారమ్-7 (ఓట్ల తొలగింపు), ఫారమ్-8 (సవరణలు) సరైన రీతిలో దాఖలు చేయడం, నోటీసులకు తగిన ఆధారాలతో లీగల్‌గా సమాధానాలు ఇవ్వడం, పోలింగ్ బూత్‌ల రేషనలైజేషన్ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించడంపై బిఎల్ఏ-1లు (BLA-1) లీగల్ టీమ్స్ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో ఓటర్ల జాబితా పారదర్శకత అత్యంత కీలకమని, ఆ బాధ్యతను బిజెపి ప్రతినిధులు సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు.

భారత్‌పై 100శాతం టారిఫ్‌ల భారం.. బిల్లుకు అమెరికా సెనెట్ ఆమోదం

భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. రష్యా నుంచి చమురు కొనుగోలు (Russian Oil) చేసే భారత్, చైనా వంటి దేశాలపై ట్రంప్ మళ్లీ టారిఫ్‌లతో (US Tariffs) విరుచుకుపడేందుకు ముందడుగు పడింది. ఇందుకు సంబంధించిన బిల్లుకు అమెరికా సెనెట్ తాజాగా ఆమోద ముద్ర వేసింది. (Tariffs on India) ఇటీవల మృతిచెందిన సెనెటర్ లిండ్సే గ్రాహమ్ పేరు మీదుగా తీసుకొచ్చిన ఈ శాంక్షనింగ్ రష్యా (=బంంఱు), ఇరాన్ యాక్ట్ 2026ను అమెరికా సెనెట్ 86-11తో ఆమోదించింది. ఆగస్టు 31న ఈ బిల్లు ప్రతినిధుల సభ ముందుకు రానుంది. అక్కడ కూడా ఆమోదం పొందిన తర్వాత అమెరికా అధ్యక్షుడి (ణశీఱుశ్రీఽ ంతీబఎజూ) సంతకంతో ఇది చట్టరూపం దాల్చనుంది. ఈ బిల్లు అమల్లోకి వస్తే భారత్‌పై 100శాతం సుంకాలను విధించనున్నారు. ఉక్రెయిన్‌తో జరుగుతోన్న యుద్ధాన్ని ముగించేలా రష్యాపై ఒత్తిడి పెంచేందుకు అగ్రరాజ్యం ఈ బిల్లును తీసుకొచ్చింది. అప్పట్లో దీనిని ట్రంప్ ఆర్థిక బంకర్ బస్టర్‌గా అభివర్ణించారు. రష్యా అధికారులు, ఆర్థిక సంస్థలు, ఇంధన ప్రాజెక్టులు లక్ష్యంగా ఈ బిల్లును రూపొందించారు. మాస్కో నుంచి చమురు దిగుమతులు చేసుకొనే దేశాలపై అధ్యక్షుడు అసాధారణ స్థాయిలో సుంకాలు విధించే అధికారం ఈ బిల్లుతో లభిస్తుంది. ఇది అమల్లోకి వస్తే భారత్, చైనా, స్లొవేకియా, హంగరీ, అజర్‌బైజాన్ వంటి దేశాలు ప్రభావితమయ్యే అవకాశం ఉంది. గతంలో ఈ టారిఫ్‌లు 500శాతం వరకు ఉండాలని ట్రంప్ సర్కార్ ప్రతిపాదించింది. ఆ తర్వాత పశ్చిమాసియా ఉద్రిక్తతలు వంటి అంతర్జాతీయ పరిణామాలతో సుంకాల పరిమితిని సవరించి 100 శాతానికి తగ్గించారు.

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం ఆగస్ట్ 09, 2026

అంతర్జాతీయ వ్యవహారాల్లో భారత్ స్వతంత్ర వైఖరిని కొనసాగించాలి

- సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు

హైదరాబాద్ ఆగస్టు 8 జన తెలంగాణ

దేశ స్వతంత్రత, సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడంతో పాటు అంతర్జాతీయ వ్యవహారాల్లో స్వతంత్ర వైఖరిని కొనసాగించాల్సిన అవసరం ఉందని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు పేర్కొన్నారు. భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం ((ఇస్కఫ్) జాతీయ కార్యవర్గ సమావేశాల సందర్భంగా హైదరాబాద్, హిమాయత్ నగర్, అమృత ఎస్టేట్స్, ఇస్కఫ్ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం "ఇరాన్‌పై అమెరికా యుద్ధం – భారత్‌పై ప్రభావం" అనే అంశంపై ఇస్కఫ్ జాతీయ అధ్యక్షులు, మాజీ ఎంపీ సయ్యిద్ అజీజ్ పాషా అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో సయ్యిద్ అజీజ్ పాషా తోపాటు సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, మాజీ ఎమ్మెల్సీ, ప్రో. కె. నాగేశ్వర్, మంగోలియా మాజీ భారత రాయబారి టి. సురేష్, ఇస్కఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ పదిహరి, రాష్ట్ర అధ్యక్షులు కాడారు ప్రభాకర్ రావు, ప్రధాన కార్యదర్శి ఆర్. గోపాల్, ఉపాధ్యక్షులు పి.వి. దుర్గ ప్రసాద్, కోశాధికారి ఏ. విజయలక్ష్మి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ భారతదేశ విదేశాంగ విధానంలో ఒకప్పుడు కీలకంగా ఉన్న నాన్ అలియెన్డ్ మూవ్మెంట్ (అలీన) విధానాన్ని పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని అన్నారు. నెహ్రూ హయాంలో భారత్ అనుసరించిన అలీన విధానం అనంతర కాలంలో విస్మరణకు గురైందని ఆయన అన్నారు. ప్రస్తుతం దేశంలో ఫాసిస్టు భావజాలానికి సంబంధించిన అనేక విధానాలు అమలవుతున్నాయని ఆరోపించారు. మతం, దేశం, జాతి పేర్లతో ప్రజలను విభజించే ధోరణులు పెరుగుతున్నాయని విమర్శించారు. హిందుత్వ పేరుతో సాగుతున్న రాజకీయాలు ఒక రకమైన జాతి దురహంకారానికి దారితీస్తున్నాయని అన్నారు. అమెరికా తన ఆధిపత్యాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరించేందుకు ప్రయత్నిస్తోందని, భారత విదేశాంగ విధానంలోనూ అమెరికాతో సంబంధాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని కూనంనేని సాంబశివరావు విమర్శించారు. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా భారత విద్యార్థులను చేతులకు సంకెళ్లు వేసి భారత్ పంపిన ఘటనలను ఆయన ప్రస్తావించారు. ఇలాంటి సందర్భాల్లోనూ కేంద్ర ప్రభుత్వం అమెరికా వైఖరిని గట్టిగా ప్రశ్నించకపోవడం ఆందోళనకరమన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సమాజం, దేశ ప్రయోజనాల కోసం ఇస్కాఫ్ వంటి ప్రజా సంఘాలు ప్రజల గొంతుకగా నిలవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఇస్కాఫ్ చారిత్రక నేపథ్యం ఉందని, భారతదేశంలోని అనేక ప్రజా సంస్థల భావజాలంపై వామపక్ష ఉద్యమం ప్రభావం ఉందని పేర్కొన్నారు. సమాజంలోని అట్టడుగు వర్గాలు, సామాన్య ప్రజల సమస్యలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు ప్రజాస్వామ్య, లౌకిక, సామాజిక న్యాయం, సార్వభౌమత్వ విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఇస్కాఫ్ మరింత చురుకుగా పనిచేయాలని కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ మాట్లాడుతూ పశ్చిమాసియాలో మారుతున్న రాజకీయ, భద్రతా పరిణామాల నేపథ్యంలో భారతదేశం తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేలా సమతుల్యమైన, స్వతంత్ర విదేశాంగ విధానాన్ని కొనసాగించాలని సూచించారు. భారత్ ఆర్థిక, ఇంధన, భద్రతా ప్రయోజనాలకు పశ్చిమాసియా అత్యంత కీలకమైన ప్రాంతమని ఆయన పేర్కొన్నారు. పశ్చిమాసియాలో సుమారు కోటి మంది భారతీయులు వివిధ రంగాల్లో పనిచేస్తున్నారని, వారు భారత్ పంపుతున్న రెమిటెన్సులు దేశ ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైన మద్దతుగా నిలుస్తున్నాయని అన్నారు. 1991లో భారత్ తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొన్న సమయంలో గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న భారతీయులు పంపిన నగదు దేశానికి ఎంతో ఉపయోగపడిందని గుర్తుచేశారు. భారత్ ఇంధన అవసరాలకు పశ్చిమాసియా ఎంతో కీలకమని ఆయన అన్నారు. చమురు, ఎల్ సహజవాయువు వంటి ఇంధన వనరుల దిగుమతుల్లో ఈ ప్రాంతం ప్రధాన పాత్ర పోషిస్తోందన్నారు. అమెరికా, ఇజ్రాయెల్ వ్యూహాత్మక సంబంధాల నేపథ్యంలో భారత్ తన సంప్రదాయ విదేశాంగ విధానంలోని వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని కోల్పోతోందనే ఆందోళన వ్యక్తం చేశారు. ఇరాన్ చోటుచేసుకున్న పరిణామాలు, సైనిక దాడుల విషయంలో భారత్ స్పందించిన తీరుపై ప్రశ్నలు లేవనెత్తారు. గతంలో అంతర్జాతీయ సంక్షోభాల విషయంలో భారత్ వ్యవహరించిన విధానంతో పోలిస్తే ఇరాన్ విషయంలో భిన్నమైన వైఖరి కనిపించిందని ఆయన అభిప్రాయపడ్డారు. బ్రిక్స్ వంటి అంతర్జాతీయ వేదికల్లో భారత్ తన స్వతంత్ర వైఖరిని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని నాగేశ్వర్ రావు అన్నారు. అమెరికా ఒత్తిళ్ల కారణంగా కొన్ని సందర్భాల్లో భారత్ తన స్వతంత్ర దౌత్య వైఖరిని పూర్తిస్థాయిలో ప్రదర్శించలేకపోతోందనే అభిప్రాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. అజీజ్ పాషా మాట్లాడుతూ ఇతర దేశాలతో సాంస్కృతిక, సామాజిక సంబంధాలను బలోపేతం చేయడం, వివిధ దేశాల కళలు, సాహిత్యం మరియు సాంస్కృతిక విలువలను పరస్పరం పంచుకోవడం, ప్రపంచ శాంతి, సద్భావన మరియు సమైక్యత కోసం ప్రజలను ఐక్యం చేయడమే 'ఇండియన్ సొసైటీ ఫర్ కల్చరల్ కో-ఆపరేషన్ అండ్ ఫ్రెండ్‌షిప్' (ఇస్కఫ్) లక్ష్యం అని తెలిపారు. విజయ్ కుమార్ పదిహరి మాట్లాడుతూ 1944లో ముంబైలో ప్రారంభమైన ఇస్కఫ్ అనేది భారతదేశం మరియు ఇతర దేశాల మధ్య సాంస్కృతిక బంధాలను, స్నేహభావాన్ని పెంపొందించడానికి ఏర్పడిన ప్రముఖ ప్రజా సంఘం అని తెలిపారు.

ప్రతి శుక్రవారం 'ఫ్రైడే--డ్రైడే' పాటించాలి

»ఆగస్టు 11 నుంచి 21 వరకు స్పెషల్ మాన్సూన్ డ్రైవ్ లో భాగంగా IEC(ఇన్ఫర్మేషన్ , ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్) కార్యక్రమం ప్రారంభం - మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ ఆగస్టు 08, జన తెలంగాణ

హైదరాబాద్ నగరంలో దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులను అరికట్టేందుకు జీహెచ్ఎంసీ ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో విస్తృత చర్యలు చేపడుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆగస్టు 11 నుంచి 21వ తేదీ వరకు చేపట్టనున్న స్పెషల్ మాన్సూన్ డ్రైవ్లో భాగంగా దోమల నివారణకు చేపట్టనున్న చర్యలపై మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా IEC కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంటమాలజీ విభాగం అధికారులు దోమల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చేపడుతున్న కార్యక్రమాలను మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వివరించారు. దోమల నివారణకు ఉపయోగిస్తున్న వివిధ పరికరాలను మంత్రి పరిశీలించి, వాటి వినియోగం, పనితీరు తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

దోమల నివారణకు విస్తృత చర్యలు

దోమల ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను చేపడుతున్నారు.

» ప్రతి శుక్రవారం 'ఫ్రైడే--డ్రైడే' కార్యక్రమం నిర్వహించడం.

»ఇంటింటికీ వెళ్లి నీరు నిల్వ ఉండకుండా ప్రజలకు అవగాహన కల్పించడం.

»దోమల లార్వాలు వృద్ధి చెందే ప్రాంతాలను గుర్తించి యాంటీ లార్వా ఆపరేషన్స్ నిర్వహించడం.

»జీహెచ్ఎంసీ పరిధిలో విస్తృతంగా ఫాగింగ్ నిర్వహించడం.

»దోమల నివారణపై కరపత్రాలను పంపిణీ చేయడం.

»పాఠశాలల్లో విద్యార్థులకు దోమల నివారణ, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం.

»ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నిల్వ ఉన్న నీటిని తొలగించేలా ప్రజలకు సూచనలు చేయడం.

ప్రజలు స్వీయ బాధ్యతతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ నగర ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా జీహెచ్ఎంసీ ద్వారా పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇంటింటికీ వెళ్లి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజలందరూ స్వీయ బాధ్యతతో తమ ఇళ్లను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం 'ఫ్రైడే--డ్రైడే' కార్యక్రమంలో భాగంగా ఇళ్లలో, పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించి దోమల లార్వాలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. డెంగ్యూ వంటి వ్యాధులు రాకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని, ప్రజలు కూడా ప్రభుత్వానికి సహకరించి తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని మంత్రి అన్నారు. ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టినా ప్రజలు తమ ఇళ్లను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచినప్పుడే హైదరాబాద్ ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స తీసుకోవడం కంటే వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడమే ఉత్తమమని మంత్రి స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ చేస్తున్న విజ్ఞప్తిని ప్రతి ఒక్కరూ పాటించి దోమల నివారణలో భాగస్వాములు కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

ఇంటింటికీ IEC కార్యక్రమం: డా. అమర్ సింగ్ నాయక్,చీఫ్ మెడికల్ ఆఫీసర్

జీహెచ్ఎంసీ పరిధిలో 'ఫ్రైడే--డ్రైడే' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి IEC (Information, Education and Communication) కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. అమర్ సింగ్ నాయక్ తెలిపారు. దోమలను ఎలా నియంత్రించాలి, డెంగ్యూ, టైఫాయిడ్, చికున్‌గున్యా వంటి వ్యాధులు రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం 'ఫ్రైడే--డ్రైడే' కార్యక్రమం ద్వారా దోమల లార్వాలను గుర్తించి, అవి పెరిగే అవకాశం ఉన్న నీటి నిల్వలను తొలగించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా అక్కడక్కడా నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను ప్రజలు వెంటనే గుర్తించి తొలగించాలని కోరారు. ఇళ్ల పరిసరాల్లో దోమల లార్వాలు కనిపిస్తే వాటిని గుర్తించి, ఆ నీటిని బయటకు పారబోయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంటమాలజీ, శానిటేషన్ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ కు భారీ స్పందన

7,340 ఇండ్లకు దరఖాస్తు లు 35,125

మరో రెండు రోజులు మాత్రమే గడువు

ఆగస్టు 20 తరువాత లాటరీ ఏడాదిలోగా లబ్ధిదారులకు అందచేత

హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ వి.పి. గౌతం

హైదరాబాద్ , ఆగస్టు 8 జన తెలంగాణ

అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో పేద ప్రజలకు సొంతి ఇంటిని కల్పించాలన్న లక్ష్యంతో హైదరాబాద్ క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకంలో నిర్మించనున్న ఫ్లాట్లకు ఇండ్ల కోసం భారీ సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయి. ఈ పథకం కింద మొత్తం ఒక లక్ష ఇండ్లను నిర్మించాలని ప్రభుత్వం సంకల్పించిన సంగతి తెలిసిందే. పైలట్ ప్రాజెక్టుగా ప్రతి నియోజకవర్గంలోనూ 500 ఇండ్ల చొప్పున నిర్మాణాలను చేపడుతున్నారు. ఇందులో భాగంగా 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్మిస్తున్న 7,340 ఇండ్ల కోసం డిమాండ్ సర్వే ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఇంతవరకు ఈ ఇండ్లకోసం శనివారం నాటికి 35,125 దరఖాస్తులు వచ్చాయని, ఈ నెల పదో తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ శ్రీ వి.పి. గౌతం ఒక ప్రకటనలో తెలిపారు. సొంత ఇంటి వసతిని కల్పించుకోవడమనేది కష్టతరమైనదిగా, భావించే అల్పాదాయ వర్గాల ప్రజలకు అందుబాటులో, అతి తక్కువ ధరలతోనే ఇంటిని సమకూర్చేలక్ష్యంతో ఈ పథకానికి రూపకల్పన చేయడం జరిగింది. అంతే కాకుండా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తొలిసారిగా ఇటువంటి పథకాన్ని అమలు చేస్తున్నారు. ప్రతి నియోజకవర్గంలోనూ ఎంతో విలువైన భూముల్లో నిర్మిస్తున్న ఈ ఇండ్లను కేవలం నామమాత్రపు ధరకే అందిస్తున్నారు. బహిరంగ మార్కెట్ లో 30 నుంచి 58 లక్షల రూపాయల వలకు ధర పలికే ఈ ఫ్లాట్లను ప్రజల సంక్షేమం కోసం వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచాలన్న ఉద్దేశ్యంతో కేవలం 6 లక్షల రూపాయలకే ప్రభుత్వం కేటాయిస్తున్నదని ఆయన తెలిపారు. అంతే కాకుండా ఇండ్లు పొందిన వారికి రిజిస్ట్రేషన్ చేస్తామని వివరించారు. ప్రజలు సొంత ఇంటి కోసం తాము నివసిస్తున్న ప్రాంతాల నుంచి వలస/తరలి వెళ్లకుండా, ప్రస్తుతం వారు ఉంటున్న నియోజకవర్గంలోనే సొంత ఇంటిని పొందే అవకాశం ఈ పథకం ద్వారా లభిస్తుందని తెలిపారు. ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునే సమయంలో ఎటువంటి కుల, ఆదాయ సర్టిఫికేట్లు సమర్పించాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. ఇండ్లు కేటాయించని పక్షంలో దరఖాస్తుదారులు చెల్లించిన ధరావతు ఫీజు రూ. 10,000(పదివేల రూపాయలను) తిరిగి చెల్లిస్తామని ఆయన స్పష్టం చేశారు. దరఖాస్తులను సమర్పించడానికి మరో రెండు రోజులు మాత్రమే గడవు ఉన్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

20 తరువాత లాటరీ....ఏడాది లోగా నిర్మాణాలు పూర్తి

ఒకవైపు ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరిస్తూనే, మరోవైపు ఇండ్ల కేటాయింపు, నిర్మాణాలకు సంబంధించిన కార్యాచరణపై కూడా హౌసింగ్ బోర్డు చర్యలు తీసుకుంటున్నది. దరఖాస్తులకు ఇండ్ల కేటాయింపు నకు సంబంధించిన లాటరీ ప్రక్రియను ఈ నెల 20 వ తేదీ నుంచి చేపట్టాలని ప్రాథమికంగా నిర్ణయించారు. అంతే కాకుండా ఆయా ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణ పనులను చేపట్టడానికి టెండర్ ప్రక్రియను కూడా చేపట్టింది. ఈ ఇండ్లన్నిటినీ ఒక ఏడాది లోపే పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేలా పకడ్బందీ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు వైస్ ఛైర్మన్ విపి గౌతం వెల్లడించారు.

నియోజకవర్గాల వారీగా దరఖాస్తులు

ఖైరతాబాద్ 4,394, అంబర్ పేట 2,357 , బహదూర్ పుర -1,135, ఇబ్రహీం పట్నం -749, కూకట్ పల్లి -5,233, కార్వాన్ -1,574 మహేశ్వరం -471, మలక్ పేట -2,846, మల్కాజిగిరి-1,033, మేడ్చల్-1,153, నాంపల్లి-3,613, సనత్ నగర్ -1,046 , కుత్బుల్లాపూర్-4,121, రాజేంద్రనగర్-1,496, సికింద్రాబాద్ కంటోన్మెంట్ -1,374, శేరిలింగంపల్లి-2,530 మంది ఇండ్లకోసం దరఖాస్తు చేసుకున్నారు.

ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ కు సంబంధించి ఎటువంటి సందేహాలను తీర్చుకోడానికి కాల్ సెంటర్ ఫోన్ నెంబరు 040-24603572 ను సంప్రదించవచ్చని వైస్ ఛైర్మన్ ఆ ప్రకటనలో సూచించారు.

బీసీల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకు సాగాలి

»మహాత్మా జ్యోతిబాపూలే దంపతులు 14 వ తేదీ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 18 వ తేదీ జరిగే విగ్రహావిష్కరణల సభలు విజయవంతం చేసేలా ప్రజా ప్రతినిధులు, కుల సంఘాలు పాల్గొనాలి

»కుల గణన తదుపరి ప్రక్రియ ముందుకు తీసుకుపోవడానికి ఐక్యంగా ముందుకు సాగాలి

»క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంగా దిశగా ప్రత్యేక కార్యాచరణ పై బీసీ ముఖ్య నేతల సమావేశంలో చర్చ

హైదరాబాద్ ఆగస్టు 08, జన తెలంగాణ

హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ గారి నివాసంలో బీసీ మంత్రులు కొండా సురేఖ పొన్నం ప్రభాకర్ వాకిటి శ్రీహరి ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. బీసీల సమస్యలు, సంక్షేమ కార్యక్రమాల అమలు, రాబోయే విగ్రహావిష్కరణ కార్యక్రమాలు, బీసీ వర్గాల అభ్యున్నతికి తీసుకోవాల్సిన తదుపరి కార్యాచరణపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. సమావేశంలో హైదరాబాద్ హెచ్ఎండీఏ గ్రౌండ్స్ పక్కన ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఈ నెల 14వ తేదీన ప్రారంభించేందుకు నిర్ణయించారు. అలాగే ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాలను ఈ నెల 18వ తేదీన ప్రారంభించే కార్యక్రమంపై చర్చించారు. విగ్రహావిష్కరణ కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు కలిసి ఆహ్వానించాలని సమావేశంలో నిర్ణయించారు. ముఖ్యమంత్రిని కలిసి బీసీ వర్గాల సమస్యలను వివరించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా చర్చించాలని నిర్ణయించారు.

»పూలే దంపతుల విగ్రహావిష్కరణ సభను ఘనంగా నిర్వహించాలి

మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ సభను విజయవంతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజాప్రతినిధులు, బీసీ కుల సంఘాల ప్రతినిధులు, బీసీ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సమావేశం పిలుపునిచ్చింది. పూలే దంపతుల ఆశయాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు.

»బీసీ కులగణనపై తదుపరి కార్యాచరణ

రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టినప్పటికీ, బీసీ వర్గాల ఆకాంక్షలు, లక్ష్యాలు పూర్తిస్థాయిలో నెరవేరలేదనే అభిప్రాయంతో తదుపరి కార్యాచరణపై ఐక్యంగా ముందుకు సాగాలని సమావేశంలో నిర్ణయించారు. బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభ్యున్నతికి బీసీ సబ్‌ప్లాన్ ఏర్పాటు చేసి తగిన నిధులు కేటాయించే అంశంపై కృషి చేయాలని నిర్ణయించారు. అలాగే బీసీ కమిషన్‌ను మరింత బలోపేతం చేసి, బీసీల సమస్యల పరిష్కారంలో కమిషన్‌కు అవసరమైన సహకారం అందించాలని చర్చించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రజా పాలన ప్రభుత్వం కొనసాగిస్తోందని సమావేశంలో పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడతల వారీగా విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

»బీసీ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయికి చేరాలి

బీసీ సంక్షేమ శాఖ ద్వారా అమలవుతున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. బీసీ వర్గాల ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా బీసీ సంక్షేమ శాఖకు అవసరమైన నిధులు కేటాయించి, సంక్షేమం, ఉపాధి, ఆర్థిక సాధికారతకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు.

»ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి వేగం

రాష్ట్రంలోని వివిధ బీసీ కుల సంఘాలకు సంబంధించిన ఆత్మగౌరవ భవనాలకు సాధ్యమైనంత త్వరగా నిధులు కేటాయించి, నిర్మాణ పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని నాయకులు నిర్ణయించారు. బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్రంలోని బీసీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఐక్యంగా ముందుకు సాగాలని సమావేశంలో నిర్ణయించారు.

సమావేశంలో ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, నవీన్ యాదవ్, ఈర్లపల్లి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు. పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ జూమ్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.

పేదల పాలిట" రాబిన్ హుడ్" పండుగ సాయన్న : బండి రమేష్

కూకట్పల్లి ఆగస్టు 8 జన తెలంగాణ

దొరల ,పెత్తందార్ల ఆధిపత్యానికి గండికొట్టి,పేదల పక్షాన నిలబడిన తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న జయంతి కార్యక్రమం మూసాపేట్ లో జరిగింది. పండుగ రేణుక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ హాజరై పండుగ సాయన్నకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు తూము వేణు,రజనీకాంత్,చిన్నారావ్,శేఖర్,రమణ, నర్సింగరావు,వాసు, అమీర్ తదితరులు పండుగ సాయన్నకు నివాళులు అర్పించారు.

సిటిజన్ సర్వీసెస్ మొబైల్ అప్లికేషన్ సేవలు పునరుద్ధరణ

హైదరాబాద్ ఆగస్టు 8 జన తెలంగాణ

మొబైల్ ద్వారా ట్యాంకర్ బుకింగ్ సేవలు యథావిధిగా అందుబాటులోకి

జలమండలి సిటిజన్ సర్వీసెస్ మొబైల్ అప్లికేషన్‌లో తలెత్తిన సాంకేతిక సమస్యను సంబంధిత సాంకేతిక బృందాలు పరిష్కరించాయి. దీంతో మొబైల్ అప్లికేషన్ సేవలు పూర్తిస్థాయిలో పునరుద్ధరించబడ్డాయి. సాంకేతిక సమస్య కారణంగా కొంతసేపు మొబైల్ ద్వారా వాటర్ ట్యాంకర్ బుకింగ్ చేసుకునే వినియోగదారులకు తాత్కాలిక అంతరాయం ఏర్పడింది. సమస్యను గుర్తించిన వెంటనే సాంకేతిక బృందాలు చర్యలు చేపట్టి సేవలను తిరిగి అందుబాటులోకి తీసుకొచ్చాయి. ప్రస్తుతం సిటిజన్ సర్వీసెస్ మొబైల్ అప్లికేషన్ ద్వారా వాటర్ ట్యాంకర్ బుకింగ్ సేవలు యథావిధిగా కొనసాగుతున్నాయి. దీంతో వినియోగదారులు మొబైల్ అప్లికేషన్ ద్వారా కూడా ట్యాంకర్లను బుక్ చేసుకోవచ్చు. అదేవిధంగా IVRS, జలమండలి అధికారిక వెబ్‌సైట్ ద్వారా ట్యాంకర్ బుకింగ్ సేవలు కూడా యథావిధిగా అందుబాటులో ఉన్నాయి. సాంకేతిక సమస్య పరిష్కార సమయంలో సహకరించిన వినియోగదారులకు జలమండలి కృతజ్ఞతలు తెలిపింది.

ఇండియన్ సినిమాను గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌పై నిలబెట్టాలనే సంకల్పంతో 'టాక్సిక్' చేశాం. సినిమా ఖచ్చితంగా మైండ్ బ్లోయింగ్‌గా ఉంటుంది: ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో రాకింగ్ స్టార్ యశ్

జన తెలంగాణ సినిమా

రాకింగ్ స్టార్ యశ్ 'టాక్సిక్' లవ్ రివెంజ్ యాక్షన్ మాగ్నమ్ ఓపస్ ట్రైలర్ లాంచ్

ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' ట్రైలర్ విడుదలైంది. రాకింగ్ స్టార్ యశ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ ట్రైలర్.. అధికారం, ప్రేమ, ద్రోహం, ప్రతీకారం చుట్టూ తిరిగే ఓ భారీ గ్యాంగ్‌స్టర్ ప్రపంచాన్ని పరిచయం చేసింది. అదిరిపోయే యాక్షన్ సీక్వెన్సులు, అబ్బురపరిచే విజువల్స్, బలమైన క్యారెక్టర్లతో 'టాక్సిక్' ఒక భారీ యాక్షన్ మాగ్నమ్ ఓపస్‌గా కనిపిస్తోంది.

ఈ కథలో రాయా, అతని కుమారుడు మధ్య ఉండే సంక్లిష్టమైన సంబంధం ప్రధాన భావోద్వేగంగా కనిపిస్తోంది. తండ్రి, కొడుకుల మధ్యే సంఘర్షణకు దారితీసే పరిస్థితులు ఆసక్తిని పెంచుతున్నాయి. మరోవైపు నయనతార, కియారా అద్వానీ, తారా సుతారియా, రుక్మిణి వసంత్, హుమా ఖురేషి పాత్రలు కూడా కథలో కీలకంగా కనిపిస్తున్నాయి. ప్రతి పాత్రకు ప్రత్యేకమైన షేడ్స్ ఉండటంతో ఈ గ్యాంగ్‌స్టర్ ప్రపంచం మరింత ఇంట్రెస్టింగ్‌గా అనిపిస్తోంది.

అవార్డు విన్నింగ్ దర్శకురాలు గీతు మోహన్‌దాస్ తనదైన టేకింగ్, విజువల్ స్టైల్‌తో 'టాక్సిక్' ప్రపంచాన్ని పూర్తిగా డిఫరెంట్‌గా రూపొందించినట్లు ట్రైలర్ చెబుతోంది. ముఖ్యంగా యశ్ వర్సెస్ యశ్ అనే ఆసక్తికరమైన కాన్సెప్ట్ ట్రైలర్‌కు అతిపెద్ద హైలైట్‌గా నిలిచింది. రాయా, టికెట్ పాత్రల్లో యశ్ తండ్రి, కొడుకులుగా రెండు విభిన్న షేడ్స్‌లో కనిపిస్తున్నారు. యశ్ యాక్షన్‌లోని ఇంటెన్సిటీ, స్టైల్, వైల్డ్‌నెస్ ప్రతి ఫ్రేమ్‌లోనూ అడ్రినలిన్ రష్ పుట్టించేలా ఉన్నాయి.

భారీ యాక్షన్ సీక్వెన్సులు, థ్రిల్లింగ్ మూమెంట్స్, అద్భుతమైన ప్రొడక్షన్ డిజైన్, డార్క్ అండ్ టెక్చర్డ్ విజువల్స్‌తో 'టాక్సిక్' ప్రపంచాన్ని ట్రైలర్ చాలా గ్రాండ్‌గా చూపించింది. యాక్షన్‌తో పాటు ఎమోషన్, రిలేషన్‌షిప్స్, క్యారెక్టర్ డైనమిక్స్‌కు కూడా సమానమైన ప్రాధాన్యత ఇచ్చారు.

ఇంగ్లిష్, కన్నడ భాషల్లో ఏకకాలంలో తెరకెక్కిన ఈ చిత్రం హిందీ, తెలుగు, తమిళం, మలయాళం భాషల్లో డబ్బింగ్ వెర్షన్స్‌లో విడుదల కానుంది. గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో యశ్, నయనతార, కియారా అద్వానీ, తారా సుతారియా, రుక్మిణి వసంత్, హుమా ఖురేషి కీలక పాత్రల్లో నటించారు. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మించిన 'టాక్సిక్' ఆగస్టు 26, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

బెంగళూరులో గ్రాండ్ గా జరిగిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ మాట్లాడుతూ.. "అందరికీ నమస్కారం. ట్రైలర్ అద్భుతంగా ఉంది. మేమందరం సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. యశ్ నాకు బ్రదర్ లాంటివాడు. తను ప్రతి సినిమాతో ఎదుగుతుండటం నాకు చాలా ఆనందంగా ఉంది. తను అద్భుతంగా ముందుకు వెళ్తున్నాడు. తనకు మరెన్నో విజయాలు రావాలని కోరుకుంటున్నాను. కేవీఎన్ ప్రొడక్షన్స్‌కు ఆల్ ది వెరీ బెస్ట్. డైరెక్టర్ గారు ఫెంటాస్టిక్ విజువల్స్ అందించారు. ప్రతి అంశం మైండ్ బ్లోయింగ్‌గా ఉంది. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్".

రాకింగ్ స్టార్ యశ్ మాట్లాడుతూ.. "అందరికీ నమస్కారం. ఈ ఈవెంట్ కోసం కర్ణాటకకు వచ్చిన ప్రతి ఒక్కరికీ, మీడియా

మిత్రులకు, అతిథులకు అందరికీ ధన్యవాదాలు. ఇది నా సినిమా కాదు.. ఇది ఇండియన్ సినిమా. ఎంతోమంది ప్రతిభావంతులు కలిసి ఈ సినిమాను రూపొందించారు. ఇండియన్ సినిమాను గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌పై నిలబెట్టాలనే సంకల్పంతో ఈ సినిమా చేశాం. ఈ సినిమాను కన్నడ, ఇంగ్లిష్ భాషల్లో ఏకకాలంలో చిత్రీకరించాం. ఇది చాలా ప్రత్యేకమైన సినిమా. ఈ సినిమా కోసం ఎంతోమంది హార్డ్ వర్క్ చేశారు. ప్రతి ఒక్కరూ ఎంతో ప్యాషన్‌తో పనిచేశారు. గీతు మోహన్‌దాస్ చాలా అద్భుతమైన, ప్యాషనేట్ డైరెక్టర్. ఈ సినిమా కోసం ఆమె ఎన్నో త్యాగాలు చేశారు. ఎంతో అంకితభావంతో పనిచేశారు. ఈ సినిమా కచ్చితంగా గుర్తుండిపోతుంది. ఆమె విషయంలో ప్రతి ఒక్కరూ చాలా గర్వపడతారు. ఇలాంటి సినిమా చేయడం మామూలు విషయం కాదు. నిర్మాత వెంకట్ గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు. ఆయన ఎప్పుడూ రాజీ పడలేదు. మాకు కావాల్సిన ప్రతిదీ సమకూర్చారు. దాదాపు 200 రోజుల పాటు రెండు భాషల్లో ఈ సినిమాను షూట్ చేశాం. ఇందులో పనిచేసిన స్టార్స్ అందరూ తమ సమయాన్ని ఈ సినిమా కోసం డెడికేట్ చేశారు. మా నిర్మాత వెంకట్ గారు ఎప్పుడూ వెనకడుగు వేయలేదు. ఆయన ఈ సినిమాను బలంగా నమ్మారు. ఎంత భారీ స్థాయిలో ఈ సినిమాను నిర్మించారో ట్రైలర్‌లోనే మీకు కనిపిస్తుంది. వెంకట్ గారి ప్యాషన్‌తోనే ఇలాంటి సినిమా సాధ్యమైంది. ఇది చాలా హానెస్ట్ ఫిలిం. ఈ సినిమా కోసం ప్రతి ఒక్కరూ అంతే హానెస్ట్‌గా పనిచేశారు. ఈ సందర్భంగా నా భార్య రాధికకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. తన సపోర్ట్ లేకపోతే ఈ సినిమా చేయగలిగేవాడిని కాదు. ఇది చాలా హార్డ్ వర్క్‌తో కూడుకున్న సినిమా. నా కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి చేసిన సినిమా ఇది. ఇందులో రెండు, మూడు విభిన్నమైన లుక్స్‌లో కనిపిస్తాను. దాని కోసం చాలా సమయం అవసరమైంది. ఆ మొత్తం సమయాన్ని తను చాలా బాగా మేనేజ్ చేసి, నన్ను ఎంతగానో సపోర్ట్ చేసింది. నయనతార చాలా గ్రేస్‌ఫుల్‌గా ఈ సినిమాలో నటించారు. ఆమె లేడీస్ సూపర్‌స్టార్. ఆమె ఎంత బిజీగా ఉంటారో మనందరికీ తెలుసు. అయినప్పటికీ ఈ సినిమా కోసం ఎంతో అంకితభావంతో పనిచేశారు. తన బెస్ట్ ఇచ్చారు. ఇందులో చాలా మంది హీరోయిన్స్ ఉన్నారు. అందరి పాత్రలకు సమానమైన ప్రాధాన్యత ఉంటుంది. తారా, హుమా కూడా చాలా అద్భుతంగా నటించారు. వారిని చూసి మేమంతా గర్వపడేలా చేశారు. కియారా సినిమాను చాలా బాగా అర్థం చేసుకుని పనిచేశారు. కచ్చితంగా ఆమె పాత్రను ప్రేక్షకులు అభినందిస్తారు. ఈ సందర్భంగా మీడియా మిత్రులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు. నా జర్నీలో మీరు నాకు ఎంతగానో సపోర్ట్‌గా నిలిచారు. నేను ఇండియన్ సినిమాకు ఒక కార్మికుడిలా పనిచేస్తాను. నా బెస్ట్ ఇవ్వడానికి ఎప్పుడూ ప్రయత్నిస్తాను. 'టాక్సిక్' కచ్చితంగా మైండ్ బ్లోయింగ్‌గా ఉంటుంది. అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. లవ్ యూ ఆల్"

నిర్మాత కేవీఎన్ మాట్లాడుతూ.. "అందరికీ నమస్కారం. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ గారు ఈ వేడుకకు రావడం మాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. వారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మా సినిమాలో పనిచేస్తున్న నటీనటులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. మా డిస్ట్రిబ్యూటర్స్‌కి, మా కొలాబరేటర్స్‌కి అందరికీ థాంక్యూ. చాలా ప్రతిష్టాత్మకమైన సినిమా ఇది. చాలా బోల్డ్ విజన్‌తో తెరకెక్కించిన ఈ సినిమాను దర్శకురాలు గీతు మోహన్‌దాస్ గారి విజన్‌తోనే ఇంత అద్భుతంగా రూపొందించగలిగాం. నయనతార, రుక్మిణి వసంత్, తారా సుతారియా అద్భుతంగా నటించారు. రవి బస్రూర్ మ్యూజిక్‌తో సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లారు. రాకింగ్ స్టార్ యశ్ లేకపోతే ఈ సినిమా సాధ్యపడేది కాదు. ఆయన చాలా ప్యాషన్‌తో, హార్డ్ వర్క్‌తో పనిచేశారు. ఆయన ఎక్సలెంట్ యాక్టర్ మాత్రమే కాదు.. సినిమాలో రైటర్‌గా, కో-ఆపరేటివ్‌గా కూడా పనిచేశారు. ఆయనతో కలిసి పనిచేయడం నిర్మాతగా నాకు చాలా ఆనందాన్నిచ్చింది. నాకు ఇదొక మెమొరబుల్ జర్నీ. ఈ సినిమా అన్ని తరాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుంది. దేశాల సరిహద్దులు దాటి ఈ సినిమా ప్రేక్షకులను అలరిస్తుందని నమ్ముతున్నాను. గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌పై ఈ సినిమా ఇండియన్ సినిమాను మరింత ఎలివేట్ చేస్తుంది. ఈ సినిమాకి పని చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు"

హుమా ఖురేషి మాట్లాడుతూ.. నేను ఎక్కడికి వెళ్ళిన ఈ సినిమా గురించే అడుగుతున్నారు. ఈ సినిమాలో భాగం కావడం నాకు చాలా ఆనందంగా ఉంది. ట్రైలర్ చూస్తుంటే మెస్మరైజింగ్‌గా అనిపించింది. యష్ అద్భుతమైన యాక్టర్. ఆయన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. ఇలాంటి అద్భుతమైన ప్రాజెక్ట్‌లో భాగం కావడం చాలా సంతోషంగా ఉంది. ఈ సినిమా కోసం చాలా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను.

కియారా అద్వానీ మాట్లాడుతూ.. "అందరికీ నమస్కారం. ట్రైలర్ చూసిన తర్వాత అద్భుతంగా అనిపించింది. ఈ సినిమాలో నన్ను భాగం చేసిన గీతు గారికి, యశ్ గారికి థాంక్యూ. నా కెరీర్‌లో ఈ సినిమా చాలా స్పెషల్. 'బిఫోర్ టాక్సిక్, ఆఫ్టర్ టాక్సిక్' అని తప్పకుండా అంటారు. ఈ సినిమా కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు. మీరు బిగ్ స్క్రీన్‌పై ఒక అద్భుతమైన మ్యాజిక్‌ను చూస్తారు. అందరికీ థాంక్యూ"

రుక్మిణి వసంత్ మాట్లాడుతూ.. "అందరికీ నమస్కారం. చాలా అద్భుతమైన నటీనటులతో కలిసి ఈ సినిమాలో పనిచేసే అవకాశం దొరకడం చాలా ఆనందంగా ఉంది. నాకు ఈ క్యారెక్టర్ ఇచ్చి ప్రోత్సహించిన దర్శకురాలు గీతు గారికి థాంక్యూ. ఈ సినిమా ద్వారా చాలా విషయాలు నేర్చుకున్నాను. ఇది నాకు ఒక గొప్ప ఎక్స్‌పీరియన్స్. యశ్ నాకు ఎంతగానో సపోర్ట్ చేశారు. వెంకట్ గారు చాలా అద్భుతంగా ఈ సినిమాను నిర్మించారు. ఆయన నిర్మాణంలో మరెన్నో సినిమాల్లో పనిచేయాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాలో పనిచేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు. తప్పకుండా ఈ సినిమాను థియేటర్‌లో చూసి ఎంజాయ్ చేయండి.

నయనతార మాట్లాడుతూ.. "అందరికీ నమస్కారం. 'టాక్సిక్' నాకు చాలా స్పెషల్ ఫిలిం. నన్ను ఈ సినిమాలో భాగం చేసిన నిర్మాత కేవీఎన్ గారికి థాంక్యూ. ఆయనతో కలిసి మరెన్నో సినిమాలు చేయాలని ఉంది. రుక్మిణి, తారా, హుమా, కియారా అందరికీ థాంక్యూ. వారితో కలిసి నటించడం చాలా ఆనందంగా అనిపించింది. నేను గీతుతో కలిసి గతంలో ఒక సినిమా చేశాను. కానీ ఇప్పుడు గీతు పూర్తిగా వేరుగా కనిపించారు. ఈ సినిమా కథను ఆమె మైండ్ బ్లోయింగ్‌గా చెప్పారు. సినిమా మొత్తంలో ఆమె ప్రతి ఒక్కరికీ ఎంతో సపోర్ట్‌గా నిలిచారు. నేను చాలా మంది సూపర్‌స్టార్స్‌తో కలిసి పనిచేశాను. యశ్‌తో కలిసి పనిచేయడం నాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఈ సినిమా కోసం ఆయన నాలుగేళ్ల పాటు తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన చాలా హార్డ్ వర్కింగ్ యాక్టర్. దర్శకులు, నిర్మాతలంటే ఆయనకు ఎంతో గౌరవం. ఆయనపై నాకు చాలా గౌరవం ఉంది. ఖచ్చితంగా మీరు ఈ సినిమాను లవ్ చేస్తారని నమ్ముతున్నాను.

దర్శకురాలు గీతు మోహన్‌దాస్ మాట్లాడుతూ.. "అందరికీ నమస్కారం. కేవీఎన్ గారికి థాంక్యూ. ఆయన వల్లే ఈ సినిమా సాధ్యమైంది. మా కోసం ఎక్కడా రాజీ పడకుండా అన్ని సమకూర్చారు. మాపై పెట్టుకున్న నమ్మకానికి ధన్యవాదాలు. మా ప్రొడక్షన్ టీమ్‌కి, డైరెక్షన్ టీమ్‌కి, నటీనటులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. వాళ్లందరి హార్డ్ వర్క్ వల్లే ఈ సినిమా సాధ్యపడింది. యశ్ వండర్‌ఫుల్ యాక్టర్. ఆయన బ్రిలియంట్ ప్రొడ్యూసర్, అద్భుతమైన కో-రైటర్ కూడా. యష్ నాకు పెద్ద ఎమోషన్. ఈ జర్నీని నేను జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేను. గ్రాండ్ గా జరిగిన ఈ వేడుకలో సినిమా యూనిట్ అందరూ పాల్గొన్నారు.

హీరో శ్రీరామ్ (శ్రీకాంత్) "ది మేజ్" చిత్రంతో దర్శకుడిగా ప్రతిభ చాటనున్న డా. రవికిరణ్ గడలాయ్

జన తెలంగాణ సినిమా

డాక్టర్ కాబోయి యాక్టర్ కావడం చూస్తుంటాం కానీ డా. రవికిరణ్ గడలాయ్ ఎం.డి, పాథాలజిస్ట్ డాక్టర్ గా తన వృత్తిలో కీర్తి ప్రతిష్టలు గడించి ఇప్పుడు దర్శకుడిగా చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు. శ్రీరామ్ (శ్రీకాంత్) హీరోగా సైకలాజికల్ థ్రిల్లర్ కథతో "ది మేజ్" చిత్రాన్ని తన తొలి ప్రయత్నంగా తెరకెక్కిస్తున్నారు. రవికిరణ్ గడలాయ్ గతంలో "ది రాంగ్ స్వైప్" అనే షార్ట్ ఫిలింను తన ఫోన్ తో తెరకెక్కించారు. ఈ లఘుచిత్రం రూపొందించే క్రమంలో కథ చెప్పే విధానం, కెమెరా, నటన, సన్నివేశ నిర్మాణం, ఎడిటింగ్ వంటి అంశాలపై అవగాహన తెచ్చుకున్నారు. ఈ రోజు పుట్టినరోజు జరుపుకుంటున్న సందర్భంగా డైరెక్టర్ డా.రవికిరణ్ గడలాయ్ పాత్రికేయులతో ముచ్చటించారు.

డా. రవికిరణ్ గడలాయ్ మాట్లాడుతూ – నేను ఎక్కడా అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేయలేదు. ఫీచర్ ఫిల్మ్ డైరెక్టర్ అయ్యే ముందు ఇండస్ట్రీలో నా అనుభవం కూడా చాలా తక్కువే. కానీ చిన్నప్పటి నుంచే ఒక సినిమా తీయాలనే కల ఉండేది. ఎన్నో సినిమాలు చూస్తూ, వాటిని విశ్లేషిస్తూ, నా మొబైల్‌తోనే ప్రాక్టీస్ చేస్తూ సినిమా భాషను నేర్చుకున్నాను. ఎడిటింగ్‌పై ఉన్న అవగాహన వల్ల ప్రతి సన్నివేశాన్ని ముందుగానే ఊహించుకోగలిగాను. అదే దర్శకత్వాన్ని నాకు మరింత సులభం చేసింది. ఫిలింమేకింగ్ లో దర్శకులు అకిరా కురోసావా, సెల్వరాఘవన్, సందీప్ రెడ్డి వంగా నాకు స్ఫూర్తినిస్తుంటారు. ఇప్పుడు "ది మేజ్" చిత్రంతో దర్శకుడిగా తొలి ప్రయత్నం చేస్తున్నా. మీ అందరి సపోర్ట్ అందిస్తారని కోరుకుంటున్నా. అన్నారు.

"ది మేజ్" మూవీలో ప్రియాంక, హ్రితిక శ్రీనివాస్, కమల్ కామరాజు ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని డాక్టర్ నైమిష రెడ్డి కసిరెడ్డి సమర్పణలో శ్రౌష కమల ఆర్ట్స్, యూఆర్ క్రియేషన్స్ బ్యానర్స్ పై డాక్టర్ ఉదయ్ కె. రెడ్డి పాల్వాయి, డాక్టర్ కేఎస్ఆర్ (కరెడ్డి శ్రీధర్ రెడ్డి), డాక్టర్ భరత్ రెడ్డి గోపు, డాక్టర్ అనిరుధ్ రెడ్డి సోమ నిర్మిస్తున్నారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ జరుపుకుంటోంది. వాస్తవం--భ్రమ మధ్యనున్న సరిహద్దులను చెరిపేస్తూ, ప్రతి క్షణం మీ ఆలోచనలను సవాలు చేసే, జెయింట్ వీల్ ప్రయాణం లాంటి ఉత్కంఠభరితమైన సైకలాజికల్ థ్రిల్లర్ గా ఈ సినిమా రూపొందుతోంది.

నటీనటులు – శ్రీరామ్ (శ్రీకాంత్), ప్రియాంక, హ్రితిక శ్రీనివాస్, కమల్ కామరాజు, తదితరులు

టెక్నికల్ టీమ్

ఆర్ట్ డైరెక్టర్ – రాజు అడ్డాల

ఎడిటర్ – సత్య గిడుతూరి

డీవోపీ – శివ కృష్ణ

మ్యూజిక్ – శ్రావణ్ భరద్వాజ్

సమర్పణ – డాక్టర్ నైమిష రెడ్డి కసిరెడ్డి

బ్యానర్స్ – యూఆర్ క్రియేషన్స్ , శ్రౌష కమల ఆర్ట్స్,

కో ప్రొడ్యూసర్స్ – డాక్టర్ విక్రమ్ సింగిరికొండ, బండ సురేందర్ రెడ్డి, ఎన్. విజయ్ ఎస్ రెడ్డి, కరెడ్డి రఘువంశీ రెడ్డి

ప్రొడ్యూసర్స్ – డాక్టర్ ఉదయ్ కె. రెడ్డి పాల్వాయి, డాక్టర్ కేఎస్ఆర్ (కరెడ్డి శ్రీధర్ రెడ్డి), డాక్టర్ భరత్ రెడ్డి గోపు, డాక్టర్ అనిరుధ్ రెడ్డి సోమ

స్క్రిప్ట్, డైరెక్షన్ – డాక్టర్ రవికిరణ్ గడలాయ్

పీఆర్ఓ – గాండ్ల శ్రీనివాస్ (జి.ఎస్. మీడియా)

ఫ్రెండ్లీ ఘోస్ట్ టీజర్ విడుదల !!!

జన తెలంగాణ సినిమా

ఫోనిక్స్ పిక్చర్స్ బ్యానర్‌పై, మాస్టర్ జియాన్స్ సమర్పణలో సత్యం రాజేష్, రియా సచ్యదేవ్ ప్రధాన పాత్రల్లో రూపొందుతున్న "ఫ్రెండ్లీ ఘోస్ట్" ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఇటీవల హీరో మంచు మనోజ్ విడుదల చేశారు. సస్పెన్స్‌తో పాటు వినోదానికి ప్రాధాన్యమిస్తూ దర్శకుడు జి. మధుసూదన్ రెడ్డి ఈ చిత్రాన్ని తెరకెక్కించారు.

తాజాగా ఫ్రెండ్లీ ఘోస్ట్ టీజర్ ను చిత్ర యూనిట్ లహరి మ్యూజిక్ ద్వారా విడుదల చేసింది, సోషల్ మీడియాలో టీజర్ కు మంచి రెస్పాన్స్ లభిస్తోంది, "మంచి కాన్సెప్ట్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేలా 'ఫ్రెండ్లీ ఘోస్ట్' త్వరలో థియేటర్లలో రానుంది. నిర్మాత విశ్వనాథ్.డి.కె , దర్శకుడు జి. మధుసూదన్ రెడ్డి ఈ సినిమాను అందరికీ నచ్చే విధంగా తెరకెక్కిస్తున్నారు.

భీమ్స్ సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రంలో శ్రీనివాస్ రెడ్డి, సప్తగిరి, వెన్నెల కిషోర్, మధు నందన్, చమ్మక్ చంద్ర, 30 ఇయర్స్ పృథ్వి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. షూటింగ్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. త్వరలోనే పాటలు, ట్రైలర్ వరుసగా విడుదల చేయనున్నారు. ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ వస్తుందనే నమ్మకాన్ని చిత్రబృందం వ్యక్తం చేసింది.

'అగధ' డివైన్ మిస్టిక్ థ్రిల్లర్‌గా చాలా అద్భుతంగా ఉంటుంది - హీరో శ్రవణ్ రెడ్డి

ఎంఎస్ రాజు అగధ' సీక్వెల్ ఎప్పుడు అంటారో చూడాలి - హీరో శ్రవణ్ రెడ్డి

జన తెలంగాణ సినిమా

శ్రీ ఆదివరాహ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద అజయ్ కేఆర్ సమర్పణలో కాశీ విశాలాక్షి బలుసు నిర్మాణంలో ఎం.ఎస్. రాజు తెరకెక్కించిన చిత్రం 'అగధ'. ఈ మూవీలో కామాక్షి భాస్కర్ల, శ్రవణ్ రెడ్డి, ఉల్కా గుప్తా, జోవికా విజయ్‌కుమార్, భాను చందర్, షిజు, వనిత విజయ్‌కుమార్, రోషన్ బషీర్, శ్రేయా రాణి రెడ్డి, వివా రాఘవ, రాబర్ట్ మాస్టర్, ఆర్నా ములేర్, కనకవ్వ ముఖ్య పాత్రలను పోషించారు. ఈ సినిమాని ఆగస్ట్ 14న భారీ ఎత్తున విడుదల చేయబోతున్నారు. ఈ క్రమంలో హీరో శ్రవణ్ రెడ్డి శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ చిత్ర విశేషాల్ని పంచుకున్నారు.

'డర్టీ హరి' తర్వాత ఇంత గ్యాప్ ఎందుకు వచ్చింది?

'డర్టీ హరి' కరోనాలో రిలీజ్ అయింది. ఓటీటీలోకి నేరుగా వచ్చినా అక్కడ మాకు అద్భుతమైన రెస్పాన్స్ దక్కింది. ఆ టైంలోనే నాకు చాలా ఆఫర్స్ వచ్చాయి. కానీ కరోనా, లాక్డౌన్ కారణంగా ఆలస్యం అవుతూ వచ్చాయి. 'మంగళవారం' సినిమా కోసం దాదాపు ఏడాది వెచ్చించాను. ఇక చివరకు మళ్లీ ఎంఎస్ రాజు గారు నాకు ఈ 'అగధ' అవకాశాన్ని ఇచ్చారు.

'అగధ'లో మీ పాత్ర తీరు గురించి చెప్పండి?

'డర్టీ హరి'కి పూర్తి భిన్నంగా 'అగధ' పాత్ర ఉంటుంది. చాలా పార్శ్వాలు ఉండేలా కారెక్టర్‌ను డిజైన్ చేశారు. చాలా షేడ్స్ ఉన్న ఈ పాత్రను పోషించడం ఆనందంగా ఉంది. ఎంఎస్ రాజు గారి వంటి విజన్ ఉన్న ఫిల్మ్ మేకర్ మళ్లీ నాకు అవకాశం ఇవ్వడం చాలా లక్కీ అనిపిస్తుంది. 'అగధ' నాకు ఎంతో ఛాలెంజింగ్‌గా, డిఫరెంట్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చింది. డివైన్ మిస్టిక్ థ్రిల్లర్‌గా 'అగధ' చాలా అద్భుతంగా ఉంటుంది. ఇందులో హారర్, థ్రిల్ మూమెంట్స్ చాలా ఉంటాయి. ఏదైనా సరే కొత్తగా ఓ హుక్ పాయింట్ ఉండాలని ఎంఎస్ రాజు గారు ఎప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటారు.

'అగధ' ట్రైలర్ చూస్తే మీదే నెగెటివ్ పాత్రలా కనిపిస్తోంది?

ఇందులో నెగెటివ్ పాత్ర అనేది ఉండదు. పరిస్థితుల వల్లే పాత్రలు అలా ప్రవర్తిస్తుంటాయి. గుడ్ వర్సెస్ బ్యాడ్, గాడ్ వర్సెస్ ఈవిల్ అన్నట్టుగా సాగుతుంది. నా పాత్ర కోసం హోం వర్క్ చేయడానికి గానీ, ప్రిపేర్ అవ్వడానికి గానీ నాకు టైం దొరకలేదు. కథ చెప్పిన నాలుగో రోజే సెట్ మీదకు వచ్చాను. ఎంఎస్ రాజు గారు చెప్పింది చెప్పినట్టుగా నటించేశాను. నేను అంతా కూడా సెట్‌లోనే ప్రిపేర్ అయ్యానని చెప్పొచ్చు.

'అగధ' విజయంపై, మీ పాత్రపై ఎలాంటి అంచనాలున్నాయి?

అంచనాలు లేకుండాఎలా ఉంటాయి (నవ్వుతూ). 'డర్టీ హరి' ఓటీటీలో సక్సెస్ అయింది. అయితే హీరోకి బాక్సాఫీస్ నంబర్లే ముఖ్యం. 'అగధ'తో నాకు ఆ బాక్సాఫీస్ స్టాంప్ వస్తుందని ఆశిస్తున్నాను.

ఎం.ఎస్. రాజు గారితో మీ వర్క్ ఎక్స్‌పీరియెన్స్ గురించి చెప్పండి?

'డర్టీ హరి', 'అగధ' కోసం ఎంఎస్ రాజు గారు రాసిన కథ, నా పాత్ర చాలా కొత్తగా అనిపిస్తుంది. ఎంఎస్ రాజు గారిని 'అగధ' సెట్‌లో చూస్తే చాలా కొత్తగా కనిపించారు. ఆయనకి సినిమా పట్ల ఉండే తాపత్రయం, డెడికేషన్‌ను నేను మ్యాచ్ చేయలేను.

'అగధ'లో వీఎఫ్ఎక్స్ వర్క్ ఎలా ఉంటుంది?

'అగధ' చిత్రాన్ని దాదాపు నేచురల్ లొకేషన్స్‌లోనే షూట్ చేశారు. కొన్ని మాత్రం సెట్స్ వేశారు. ఈ మిస్టిక్, హారర్ ఫీల్‌ను ఇవ్వడానికి సెట్స్ వేయాల్సి వచ్చింది. మా సినిమాలోని వీఎఫ్ఎక్స్ వర్క్ చాలా నీట్‌గా, ఇంపాక్ట్ క్రియేట్ చేసేలా ఉంటుంది.

'అగధ'కి సీక్వెల్ గానీ ప్రీక్వెల్ గానీ ఉంటుందా?

ఇలాంటి చిత్రాలకు కచ్చితంగా అలాంటి సౌలభ్యం ఉంటుంది. పర్టిక్యులర్‌గా పార్ట్ 2 అని వేయకపోయినా.. కథను అల్లుకోవచ్చు. మరి ఎంఎస్ రాజు గారు రెండో పార్ట్ ఎప్పుడు అంటారో చూడాలి (నవ్వుతూ).

ప్రస్తుతం చేస్తున్న, భవిష్యత్ ప్రాజెక్ట్‌ల గురించి చెప్పండి?

రాజ్ అండ్ డీకే టీంలో పని చేసిన చంద్ర దర్శకత్వంలో ఓ మూవీని చేస్తున్నాను. ఆల్రెడీ కాశ్మీర్‌లో ఫస్ట్ షెడ్యూల్ పూర్తి చేశాం. కొన్ని ప్రాజెక్ట్‌లు చర్చల్లో ఉన్నాయి.

ఎలాంటి పాత్రల్ని చేయాలనే కోరిక ఉంది?

నా పాత్రకు ఇంపార్టెన్స్ ఉండాలని కోరుకుంటాను. 'అగధ'లో నా కారెక్టర్ చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. ప్రతిసారి డిఫరెంట్ జానర్‌లో కొత్తగా ప్రయత్నించాలని చూస్తుంటాను.

హాయ్ చెప్పడానికి నయన్ సిద్ధం

'హాయ్' సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించనుంది నటి నయనతార. ఆమె.. కవిన్ కలిసి నటించిన ఈ సినిమాని విష్ణు తెరకెక్కించారు. జీ స్టూడియోస్, ది రౌడీ పిక్చర్స్, సెవెన్ స్క్రీన్ స్టూడియోస్ సంస్థలు నిర్మించాయి. కె భాగ్యరాజ్, రాధికా శరత్‌కుమార్, ప్రభు తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా దర్శకుడు విష్ణు మాట్లాడుతూ.. "ఇదొక మంచి ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్. కుటుంబ బంధాలు, భావోద్వేగాలు, హాస్యం మేళవింపుగా ఉంటుంది. కచ్చితంగా కుటుంబ సమేతంగా కలిసి ఆస్వాదించే చిత్రమిది" అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి జెన్ మార్టిన్ సంగీతమందించగా.. రాజేశ్ శుక్లా ఛాయాగ్రాహకుడిగా వ్యవహరించారు.

డబ్బు సౌకర్యాన్నివ్వాలి... అహంకారాన్ని కాదు!

"గెలిచేదాకా ఆగకూడదు. గెలిచిన తర్వాత ఆ గెలుపు గురించి ఎక్కువగా మాట్లాడకూడదు" అంటున్నారు కథానాయకుడు సూర్య. ఇప్పుడాయన నుంచి వస్తున్న కొత్త చిత్రం 'విశ్వనాథ్ అండ్ సన్స్'. వెంకీ అట్లూరి తెరకెక్కించిన ఈ సినిమాని సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు. మమితా బైజు కథానాయిక. రాధికా శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రం ఈనెల 14న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. పిస్టల్ షూటర్ సంజయ్ విశ్వనాథ్‌గా సూర్య పాత్రని పరిచయం చేస్తూ ట్రైలర్‌ని ప్రారంభించిన తీరు ఆసక్తిరేకెత్తించింది. 40ఏళ్ల వయసు దాటినా కలలను వదలకుండా ముందుకెళ్లే తనకి.. కొడుకుకి ఉన్న ఆరోగ్య సమస్య ఓ సవాల్‌గా మారుతుంది. ఆ బాబు ఆపరేషన్‌కి అవసరమైన అవయవదాతను వెతుకుతుండగా మ్యాడీ అనే యువతి పరిచయమవడం.. ఆమె రాకతో ఆ తండ్రీకొడుకుల జీవితాలు కొత్త మలుపు తిరగడం.. తనకంటే వయసులో 20ఏళ్లు పెద్దవాడైన కథానాయకుడితో ప్రేమలో పడటం.. ఈ ప్రయాణాన్ని ట్రైలర్‌లో ఆకట్టుకునేలా చూపించారు. ఈ ప్రచార చిత్రాన్ని తీర్చిదిద్దిన తీరును బట్టి.. ప్రేమ, హాస్యం, భావోద్వేగాల మేళవింపుగా ఈ సినిమాని ముస్తాబు చేసినట్లు అర్థమవుతోంది. "మన డబ్బు, స్టేటస్.. అన్నీ మనకు సౌకర్యం ఇవ్వాలి. అహంకారం కాకూడదు", "మనుషులు విడిపోయేది గొడవల వల్ల కాదండి. ఒక గొడవ తర్వాత ఎలా మాట్లాడాలో తెలియక" అంటూ ట్రైలర్‌లో వినిపించిన డైలాగ్స్ ఆకర్షణగా నిలిచాయి.

అహాలో 100o మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ తో దూసుకెళ్తున్న "దీవాన" మూవీ

- కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలను ఆదరిస్తామని "దీవాన" ఓటీటీ సక్సెస్ తో మరోసారి ప్రూవ్ చేసిన ప్రేక్షకులు

జన తెలంగాణ సినిమా



యంగ్ టాలెంటెడ్ హీరో హర్షిత్ రెడ్డి నటించిన "దీవాన" సినిమా ఫీల్ గుడ్ ఎమోషనల్ లవ్ స్టోరీ గా తెలుగు ఆడియన్స్ ని అలరించింది. థియేట్రికల్ గా ఈ సినిమా మంచి సక్సెస్ అందుకుంది. ఇప్పుడు ఓటీటీలోనూ దీవాన మూవీ సత్తా చాటుతోంది. ఇటీవల 'ఆహా' లో స్ట్రీమింగ్ కి వచ్చిన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణతో 100o మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ మైల్ స్టోన్ కు చేరుకుంది. థియేటర్, ఓటీటీ.. వేదిక ఏదైనా మంచి సినిమాకు తప్పకుండా సక్సెస్ అందిస్తామని తెలుగు ప్రేక్షకులు మరోసారి ప్రూవ్ చేశారు. ఇక ఆహా ఎప్పటిలాగే తన వ్యూయర్స్ ని ఎంగేజ్ చేసే దీవాన వంటి ఎక్సైటింగ్ కంటెంట్ ని తీసుకొచ్చి ప్రశంసలు పొందుతోంది. ఇలాంటి మంచి కంటెంట్ ని మరింతగా ఆహా ఆడియన్స్ ముందుకు తీసుకురాబోతోంది దీవాన చిత్రాన్ని అర్హ మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్ పై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి నిర్మించారు. ఈ బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో హీరోయిన్ స్మేహ మణిమేగలై, దర్శకుడు శ్రీకాంత్ సంగిశెట్టి పరిచయ్యారు.

నటీనటులు – హర్షిత్ రెడ్డి, స్మేహ మణిమేగలై, వీకే నరేష్, ఝాన్సీ, బలగం వేణు, నర్సింగ్, టోనీ, తదితరులు

టెక్నికల్ టీమ్

కాస్ట్యూమ్స్ – మానసపొడక్షన్ డిజైనర్ – ఝాన్సీ గోజలఎడిటర్ – హృషికేశ్ పాస్పల్,డీవోపీ – వంశీ పచ్చిపులుసుమ్యూజిక్ – ఈశ్వర్ చంద్‌డిజిటల్ మార్కెటింగ్ – హౌస్ ఫుల్‌పీఆర్ఓ – సురేష్ (ఎస్ కె మీడియా),ప్రొడ్యూసర్స్ – వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి

స్క్రిప్ట్, డైరెక్షన్ – శ్రీకాంత్ సంగిశెట్టి

మా నమ్మకాన్ని నిజం చేశాడు.... కొరియన్ కనకరాజు

"అందరూ నవ్వుకోవాలనే లక్ష్యంతో... హాస్యంపైనే దృష్టిపెడుతూ 'కొరియన్ కనకరాజు' చేశాం. ప్రతి సన్నివేశాన్నీ ప్రేక్షకులు ఆస్వాదిస్తుంటే ఎంతో ఆనందంగా ఉంది" అన్నారు వరుణ్‌తేజ్. ఆయన కథానాయకుడిగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమే 'కొరియన్ కనకరాజు'. రితికానాయక్ కథానాయిక. యు.వి.క్రియేషన్స్, ఫస్ట్‌ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. గురువారం సాయంత్రం ప్రత్యేక ప్రదర్శనలతోనే ఈ సినిమా సందడి మొదలైంది. ప్రేక్షకుల స్పందనపై ఆనందం వ్యక్తం చేస్తూ చిత్రబృందం శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించింది. వరుణ్‌తేజ్ మాట్లాడుతూ "ఓ మంచి సినిమా చేశామనే నమ్మకం నాకు మొదట్నుంచీ ఉంది. ఎడిటింగ్ దశలోనే ఈ సినిమాని చూసిన నిర్మాత శిరీష్ 'మీరొక మంచి సినిమాతో వస్తున్నారు' అని మాకు మరింత నమ్మకాన్నిచ్చారు. మా అందరి నమ్మకాల్ని నిజం చేసిందీ చిత్రం. ఈ విజయం నాకెంతో ప్రత్యేకం. గొప్ప నటుల్నే అనుకరిస్తుంటాం. ఇందులో కూడా చాలామందిని అనుకరిస్తూ చేసిన సన్నివేశాలు ఉన్నాయి. గతంలోనూ ఇలాంటి సన్నివేశాలు చాలా సినిమాల్లో ఉన్నాయి. ఎవరినీ అగౌరవపరచాలనే ఉద్దేశంతో మేం ఆ సన్నివేశాల్ని చేయలేదు" అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ "మాకు కావల్సిన విజయం ఈ సినిమాతో దక్కింది. 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్', 'ఎక్స్‌ప్రెస్ రాజా' తర్వాత ప్రేక్షకులు ఆ స్థాయిలో నవ్వుతూ సినిమాని చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉంది" అన్నారు. "చాలా రోజుల తర్వాత మాకు ఓ పెద్ద విజయం దక్కింది. 'గమ్యం' తర్వాత థియేటర్ల దగ్గర మళ్లీ హౌస్‌ఫుల్ బోర్డులు చూసిన ఆనందం నిర్మాతలుగా మాకెంతో ప్రత్యేకం" అన్నారు నిర్మాతల్లో ఒకరైన రాజీవ్‌రెడ్డి. ఈ కార్యక్రమంలో కథానాయిక రితికా నాయక్, నిర్మాత శిరీష్ తదితరులు పాల్గొన్నారు.

రామాయణ.. రిలీజ్‌లో కొత్త ట్విస్ట్



రామాయణం ఇతిహాసం ఆధారంగా తెరకెక్కుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణ' . ప్రపంచవ్యాప్త విడుదలపై నిర్మాత నమిత్ మల్హోత్రా కీలక ప్రకటన చేశారు. ఈ సినిమాను అంతర్జాతీయ మార్కెట్‌లో ముందుగా.. ఆ తర్వాత భారత్‌లో విడుదల చేసేలా వినూత్న వ్యూహాన్ని అనుసరిస్తున్నట్లు వెల్లడించారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాతో ఆయన మాట్లాడారు. "నవంబర్ 6న విదేశాల్లో 'రామాయణ' విడుదల చేస్తున్నాం. విదేశీ మార్కెట్లలో సినిమాల విడుదల సాధారణంగా శుక్రవారం నుంచే ప్రారంభమవుతుంది. ఇండియాలో మాత్రం దీపావళి (నవంబర్ 8) రోజే విడుదల చేస్తాం" అని చెప్పారు

ప్రియాంక రహస్య మిషన్

భాషతో సంబంధం లేకుండా చిత్రాల్ని ఎంచుకుంటూ, అవకాశం వచ్చినప్పుడల్లా అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలకు హాజరవుతూ తీరిక లేకుండా గడుపుతోంది అందాల తార ప్రియాంక చోప్రా. ఈ మధ్యే 'ది బ్లఫ్' అనే యాక్షన్ చిత్రంతో అలరించిన ఆమె.. ఇప్పుడు ఓ సైన్స్ ఫిక్షన్ కథతో తెరపైకి రాబోతుంది. ప్రియాంక, హాలీవుడ్ నటుడు రస్సెల్ క్రో ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'బ్లూఫై'. 'స్ట్రేంజర్ థింగ్స్' ఫేమ్ నిమ్రోడ్ అంటాల్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా అధికారికంగా ప్రకటిస్తూ.. ఓ పోస్ట్ పెట్టింది ప్రియాంక. ఉనికిలో లేని ఓ విమానాన్ని తిరిగి తీసుకురావడానికి చేపట్టిన ఒక రహస్య మిషన్ చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుందని, ఈ ఏడాది ఆఖర్లో చిత్రీకరణను ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ప్రియాంక.. మహేశ్ బాబుతో కలిసి 'వారణాసి' షూటింగ్‌లో ఉంది.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775

RNI NO. TELTEL/2014/61071
జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
విలేకరులు కావలెను
రెండు తెలుగు రాష్ట్రాల్లో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అనుభవం ఉన్నవారు
నియోజకవర్గ, జిల్లా విలేకరులు కావలెను
స్థానిక వార్తల సేకరణ
ఫొటోలు, వీడియోలు సేకరించగల వారు
రచనా నైపుణ్యం కలిగి ఉండాలి
ప్రజలతో మమేకం కాలిగిన వారు అధిక ప్రాధాన్యం
ఆసక్తిగల వారు వెంటనే సంప్రదించండి
మిగిలిన వివరాల కోసం 9391832673

RNI NO. TELTEL/2014/61071

జన తెలంగాణ

తెలుగు దిన పత్రిక

PUBLISHED PROM:HYDARABAD,KARIMNAGAR,KAMMAM,V IZAYAWADA,KADAPA,THIRUPATHI

సంపుటి : 14 సంచిక :105 | ఆదివారం ఆగస్ట్ 09, 2026 | ఎడిటర్ - ఆర్. చైతన్య | పేజీలు 6 | వెల-5

డీప్‌ఫేక్ వీడియోలపై చర్యలు తీసుకోండి:

మెటాకు కేంద్రం ఆదేశాలు

2లో

- డీప్‌ఫేక్‌లపై చర్యలు తీసుకోండి: మెటాకు కేంద్రం ఆదేశం
- సోషల్ మీడియా కంటెంట్‌కు సంస్థలే బాధ్యత
- జూఖావీపై కూడా కేంద్రం చర్చలు
- భారత చట్టాలపై మెటాను కేంద్రం ప్రశ్నించింది
- ఇన్‌స్టాగ్రామ్ రికమండేషన్ అల్గోరిథమ్‌పై ఆరా
- డీప్‌ఫేక్‌లను అడ్డుకునేందుకు చర్యలు ఉన్నాయన్న మెటా

ప్రశ్నించడం కాదు.. పరిష్కారం చూపాలి:

యువతకు మోదీ పిలుపు

- యువత సమస్యలకు పరిష్కారాలు చూపాలి: మోదీ
- సవాళ్లను అవకాశాలుగా మార్చాలి
- నిరంతరం నేర్చుకుంటూ ఉండాలి
- మార్పులకు భయపడకుండా ధైర్యంగా ముందుకు సాగాలి
- దేశ అభివృద్ధిలో యువత భాగస్వాములు కావాలి
- యువత నిర్ణయాలు వికసిత్ భారత్‌కు కీలకం
- ప్రతి నిర్ణయంలో దేశ ప్రయోజనాలు చూడాలి
- మహిళల ప్రాతినిధ్యం పెరగాలి: మోదీ
- 'పరం ప్రజ్ఞ' ఏఐ సూపర్ కంప్యూటింగ్ కేంద్రం ప్రారంభం

దేశ యువతరం సామర్థ్యాలపై తమకు ఎంతో విశ్వాసం ఉందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ అన్నారు. వికసిత్ భారత్ దిశగా సాగే మన దేశ ప్రయాణానికి వారి అవసరం ఎంతో ఉందని తెలిపారు. అయితే, ఏ తరం వారైనా దేశ బాధ్యతను విస్మరించొద్దని సూచించారు. ఐఐటీ దిల్లీ స్నాతకోత్సవ కార్యక్రమానికి ప్రధాని ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మోదీ ప్రసంగించారు. "ఐఐటీ దిల్లీ గ్రాడ్యుయేట్ల పట్ల గర్వంగా ఉంది. ఇప్పుడు చదువు పూర్తిచేసుకుని మీరు (విద్యార్థులు) అడుగుపెట్టే బయటి ప్రపంచం చాలా వేగంగా మారుతోంది. సాంకేతికత దగ్గర్నుంచి అనేక రంగాల్లో విస్తృత మార్పులు చోటుచేసుకుంటున్నాయి. రాబోయే 20-30 ఏళ్లలో ఏం జరుగుతుందో ఎవరూ చెప్పలేరు. అందువల్ల జీవితంలో ఎప్పుడూ కుతూహలం కలిగి ఉండాలి. నిత్య విద్యార్థిలా నేర్చుకోవాలి. అలాంటి వారే విజేతలుగా నిలుస్తారు" అని మోదీ విద్యార్థులకు మార్గనిర్దేశనం చేశారు.

పేజ 2లో ▶

నా కూతురు ఐసీయూలో ఇలా ఉండటం కలిచివేస్తోంది:



2లో

- ప్రియాంక ఆరోగ్యం అత్యంత విషమం
- ఐసీయూలో చికిత్స పొందుతున్న వైద్య విద్యార్థిని
- ఆప్నియా టెస్ట్‌కు శరీరం సహకరించలేదు
- సోడియం స్థాయిలు 160కి పైగా
- కుమార్తె బతికేందుకు అన్ని ప్రయత్నాలు చేస్తున్నాం
- ఘటనపై ప్రియాంక తండ్రి తీవ్ర ఆవేదన
- ప్రమాదంలో ప్రియాంకకు తలకు తీవ్ర గాయాలు
- మద్యం మత్తులో కారు ఢీకొట్టినట్లు ఆరోపణలు
- కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోంది

ఇకనుంచి స్మార్ట్ రేషన్ కార్డులు

15 ఆగస్టున ప్రారంభించనున్న సిఎం

రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీకి జిల్లా పౌర సరఫరాల శాఖ సన్నద్ధమవుతోంది. స్మార్ట్ కార్డు విషయంలో దాదాపు 8 నెలల నుంచి ప్రభుత్వం చేసిన ఆలోచన ఎట్టకేలకు కార్యరూపం దాల్చనుంది. ఆగస్ట్ 15న సంగారెడ్డిలో సిఎం వీటిని ప్రారంభిస్తారు. ఈ స్మార్ట్ కార్డులతో బోగస్ కార్డుల ఎత్తివేత సులువవుతందని భావిస్తున్నారు. జిల్లాల వారిగా స్మార్ట్ కార్డు పంపిణీ అంశంపై శ రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, పౌర సర ఫరాల శాఖ కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర పౌరసరఫరాల శాఖ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. స్వాతంత్ర్య దినోత్సవం పురస్కరించుకొని ఆగస్టు 15 నుంచి స్మార్ట్ కార్డులను పంపిణీ చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించింది. ఆ రోజున ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంగారెడ్డి జిల్లాలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ ప్రారంభిస్తారు. అదేరోజున మిగతా జిల్లాల్లో కూడా ప్రజా ప్రతినిధులు కార్డుల పంపిణీని లాంఛనంగా చేపడతారు. అయితే పంపిణీ వేదికలు, ఏర్పాట్లు తదితర అంశాలపై ఈనెల 11 వరకు స్పష్టత రానుంది. స్మార్ట్ రేషన్ కార్డు ఆకర్షణీయంగా ఉండనుంది. డ్రైవింగ్ లైసెన్స్, క్రెడిట్, డెబిట్ కార్డు సైజులో ఈజీగా వాలెట్‌లో పెట్టుకు నేలా ప్రభుత్వం రూపొందించింది. ఆధునిక సాంకేతిక విలువాలతో కార్డు ఆకర్షణీయంగా ఉంటుందని అధికా రులు అంటున్నారు. కొత్త కార్డుల దరఖాస్తు నిరంతర పక్రియ కావడంతో కార్డుల సంఖ్య పెరుగుతూనే ఉంటుంది. నిజామాబాద్ జిల్లాలో ప్రస్తుతం ఉన్న కార్డుల స్థానే కొత్త కార్డులను అందిస్తారు. ఈ మేరకు ఉమ్మడి జిల్లా అధికారులు జాబితాను సిద్ధం చేశారు.

సాగునీటి ప్రాజెక్టులకు 5వేల కోట్లు మంజూరు

పెండింగ్ ప్రాజెక్టుల పూర్తికి అత్యధిక ప్రాధాన్యం

తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

సాగునీటి ప్రాజెక్టులకు రూ.5 వేల కోట్ల నిధులు మంజూరు చేసినట్లు తెలంగాణ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. భూసేకరణ, ఆర్ఆర్ కోసం రూ.5 వేల కోట్లు మంజూరు చేశామని వెల్లడించారు. నిధుల కొరతతో సాగునీటి పనులు ఆగొద్దని చెప్పుకొచ్చారు. శనివారం సచివాలయంలో మీడియాతో మంత్రి ఉత్తమ్ మాట్లాడారు. పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయడానికి అత్యధిక ప్రాధాన్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు.

2లో

ఎల్‌నినోతో సాగునీటికి కష్టాలు

2లో

సాగర్ నీళ్లు తాగడానికే సరిపోవు

రైతులు ఆరుతడి పంటలనే వేయాలి

సాగునీటి సలహామండలి సమావేశంలో కోమటిరెడ్డి

ఎల్‌నినో కారణంగా ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టులో ఉన్న నీరు తాగునీటికే సరిపోతుందని, అంతేకాక పైనుంచి నీరు వచ్చే అవకాశం కూడా లేనందున రైతులు ఎట్టి పరిస్థితుల్లోనూ వరి వేయకుండా ఆరుతడి పంటలు వేసుకునేలా అధికారులు అవగాహన కల్పించాలని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి అధికారులను ఆదేశించారు.

టీచర్లపై బురదజల్లే

చర్యలు సహించడం

- మెగా డిఎస్సీని ..దగా డిఎస్సీ అంటే ఎలా
- అసలు డిఎస్సీ అంటే రక్తం తెలియని వరే విమర్శలు
- కష్టపడి చదివి ఉద్యోగాలు సంపాదిస్తే నిందలేస్తారా
- కర్నూలు కొండారెడ్డి బురుజు వద్ద డిఎస్సీ టీచర్ల ధర్నా

2లో

వైసీపీ అరాచకాలను ఎండగట్టాలి: మంత్రి సవిత

- రెండు ఏళ్ల కూటమి పాలనలో సుపరిపాలన
- వైసీపీ హత్యా రాజకీయాన్ని తిప్పికొట్టాలి
- బీసీలకు వెన్నెముకగా నిలిచిన తెదేపా
- పారిశ్రామిక ప్రగతితో యువతకు భవిష్యత్తు
- మెగా డిఎస్సీతో వేలాది ఉద్యోగాలు

మంగళగిరి, ఆగష్టు 08 : కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా రాష్ట్రంలో సుపరిపాలనకు పెద్దపీట వేస్తూ ముందుకు సాగుతున్నామని బీసీ సంక్షేమం, చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, సంక్షేమంతో పాటు అభివృద్ధికి సమాన ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. నరేంద్ర మోడీ ఆశీస్సులతో, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దూరదృష్టి, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారం, నారా లోకేష్ కష్టంతో రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని పేర్కొన్నారు. గతంలో అధికారంలో ఉన్న వైసీపీ రాష్ట్రాన్ని తీవ్రంగా నష్టపరిచిందని మండిపడ్డారు.

2లో

క్షుద్ర రాజకీయాలు కాంగ్రెస్‌కే చెల్లు

తెలంగాణ కోసం కొట్లాడిన మాకు తెలియదు నీటి వాటాల విఒషయంలో తేడా వస్తే తెలంగాణ భగ్గుమంటది

నీళ్లు ఎత్తిపోయడం కూడా చేతకాని సిఎం రేవంత్ రెడ్డి

మీడియా సమావేశంలో మండిపడ్డ బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం ఆగస్ట్ 09, 2026

సంపాదకీయం

గాంధీ గర్వించే 'దేశద్రోహులు'!

'ఏ దేశ పౌరులలోనైనా మహోన్నతులు ఎవరు? ప్రజాహితాన్ని పట్టించుకోని పాలకులను ప్రశ్నించేవారు, అధికారానికి ఎట్టి పరిస్థితులలోను మోకరిల్లనివారు, దేశ స్వాతంత్ర్యాన్ని, జాతి గౌరవాన్ని కాపాడేందుకు, అవసరమైతే ప్రభుత్వాన్ని సైతం ఎదిరించేందుకు వెనుకాడనివారే నిక్కమైన దేశభక్తులు, గొప్ప పౌరులు' -- ఇవి, ఫ్రెంచ్ రచయిత ఆల్బర్ట్ కామూ ఉద్ఘాటించిన సత్యాలు.

ఇరవయో శతాబ్ది బ్రిటిష్ చరిత్రకారులలో అగ్రగణ్యుడైన ఏజేపీ టేలర్ ఆధునిక జర్మనీ, ఆధునిక బ్రిటన్, ప్రథమ, ద్వితీయ ప్రపంచ యుద్ధాలు, లార్డ్ బీవర్ బ్రూక్ మీడియా సామ్రాజ్యంపై పలు పుస్తకాలు రాశారు. అయితే అన్నిటిలోకి తనకు బాగా ఇష్టమైన పుస్తకం ఽష్ట్రవ ఽతీశీబఎశ్రీవ మీఎవతీం' అని ఆయనే స్వయంగా చెప్పుకున్నారు. గ్రేట్ బ్రిటన్ విస్తరణవాద, సామ్రాజ్యవాద విదేశాంగ విధానాలను వ్యతిరేకించిన బ్రిటిష్ రాజనీతిజ్ఞుల గురించిన అధ్యయనాలే ఆ విశిష్ట గ్రంథం.

19వ శతాబ్ది ఉదారవాద రాజకీయవేత్త జాన్ బ్రైట్ ఆ రాజనీతిజ్ఞులలో ఒకరు. బ్రైట్ మహాశయుడు ఒక సార్వకాలిక మహావక్త. కామన్స్ సభలో పార్లమెంటరీ సంస్కరణలు, విదేశాలలో బ్రిటిష్ సైనిక జోక్యాలకు వ్యతిరేకంగా ఆయన ప్రసంగాలు ప్రజలను ప్రభావితం చేశాయి, పాలకులకు దడ పుట్టించాయి. ప్రభుత్వ విధానాలపై ఆయన విమర్శలు టోరీలను కోపావేశులను చేశాయి. దేశ ప్రయోజనాలకు విరుద్ధంగా బ్రైట్ వదరుతున్నాడని వారు ఆరోపించారు. ఆ అభియోగంపై ఆ ఉదారవాద రాజనీతిజ్ఞుడు తీక్షణంగా ప్రతిస్పందించాడు: 'నేను మీ కంటే ఎక్కువగా ఆంగ్లేతరుడిని, దేశ వ్యతిరేకిని ఎలా కాగలను? నేను ఈ గడ్డపై పుట్టలేదా? నేను కూడా మీరు వచ్చిన ఇంగ్లీష్ వంశం నుంచే రాలేదా? నా కుటుంబం ఈ దేశ భద్రత, శ్రేయస్సుకు కట్టుబడలేదా? నాకు ఉన్న సిరి సంపదలు ఏవైనా మీ ఆస్తిపాస్తుల మాదిరిగానే మన మాతృభూమి సుపరిపాలనపైనే ఆధారపడి ఉన్నాయి కదా. మరి ఈ దేశ వ్యవహారాలకు సంబంధించిన ఒక అంశంపై తోటి దేశస్థుడు ఒకరు భిన్నాభిప్రాయాన్ని కలిగి ఉన్నాడనే కారణంతో అతడిని దేశ ద్రోహి, జాతి వ్యతిరేకి అని మీరు ఎలా అంటారు?'

నేను ఈ మాటలను మూడు దశాబ్దాల క్రితం మొట్టమొదటిసారి చదివినప్పుడు నా మనసులో నాటుకుపోయాయి. ముఖ్యంగా 'దేశ ద్రోహి' లేదా 'దేశ వ్యతిరేకి' (యాంటీ--నేషనల్) అనే నిందాపూర్వకమైన తిట్టు నా యవ్వనకాల భారతదేశంలో సర్వత్రా వినిపిస్తుండేది. సాక్షాత్తూ మన ప్రధానమంత్రే స్వయంగా ఆ దూషణ పదాన్ని ఉపయోగించారు. 1971లో భారీ మెజారిటీతో అధికారాన్ని గెలుచుకున్న ఇందిరాగాంధీ క్రమంగా నిరంకుశ పాలకురాలిగా పరిణమించారు. భిన్నాభిప్రాయాల వ్యక్తీకరణను సహించలేకపోయారు. రాజ్యాంగ వ్యవస్థలు, సంస్థలు అన్నిటినీ తన అధికారానికి దాసోహం చేసుకున్నారు. భారత జాతీయ కాంగ్రెస్‌ను తన కుటుంబ సంస్థానంగా మార్చివేశారు. ఇందిర పాలనా విధానాలను స్వాతంత్ర్య సమరయోధుడు, నిష్కళంక ప్రజానాయకుడు జయప్రకాశ్ నారాయణ్ ప్రశ్నించారు.

ఆయనతో సహా ప్రతిపక్ష నాయకులు చాలామందికి విదేశీ నిధులు అందుతున్నాయని ఇందిర ఆరోపించారు.

ఇటీవల ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సైతం తన విమర్శకులను దేశ వ్యతిరేకులు అని నిందించారు. మోదీ సర్కార్ విధానాలను వ్యతిరేకించే వారికి ప్రత్యర్థి దేశమైన పాకిస్థాన్ నుంచి ఆర్థిక లబ్ధి సమకూరుతుందని లేదా అమెరికా వ్యాపార దిగ్గజం జార్జి సోరోస్ తరఫున వ్యవహరిస్తున్నారని ప్రధానమంత్రి మద్దతుదారులు ఆరోపిస్తున్నారు. మోదీ ప్రభుత్వ నిరంకుశ పాలనను, మెజారిటేరియన్ విధానాలను వ్యతిరేకించేవారిని 'తుక్డే తుక్డే గ్యాంగ్'గా అభివర్ణిస్తున్నారు. ఈ సువిశాల భారతదేశాన్ని మరోసారి ముక్కలు చెక్కలు చేసేందుకు విదేశీ ప్రభుత్వాల తరఫున వ్యవహరిస్తున్నారని కూడా విమర్శిస్తున్నారు. 'అర్బన్ నక్సల్స్', 'మెకాలే పుత్రులు' సహా మరెన్నో నిందాపూర్వక మాటలతో దూషిస్తున్నారు.

ఈ దూషణలు, ఆరోపణలు అన్నీ నిరాధారమైన అనుమానాలే. ఒక స్పష్టమైన మానసిక రుగ్మతకు అవి తార్కాణాలు. ప్రశ్న పత్రాల లీక్‌లతో సహా ప్రభుత్వ విద్యావ్యవస్థలోని అవినీతికి వ్యతిరేకంగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద అశేష విద్యార్థుల నిరసనలపై సంఘ్ పరివార్ విమర్శలు ఆ అనుమానాస్పద ఆలోచనా విధానానికి తాజా నిదర్శనాలు. భారతీయులను రెండు వర్గాలుగా విభజించడం సంఘ్ పరివార్‌కు చెందిన అతి జాతీయవాదులకు పరిపాటి. మొదటి వర్గం దేశభక్తులు. వీరు జాతిశ్రేయస్సుకు అంకితమయినవారు. రెండో వర్గం దేశద్రోహులు. వీరు విశ్వాసఘాతకులు. మాతృభూమి ఉన్నతికి వ్యతిరేకులు. మోదీ ప్రభుత్వ మద్దతుదారులు మొదటివర్గం కిందకు వస్తారు. ప్రభుత్వ విధానాలతో విభేదించేవారు రెండో వర్గం కిందకు వస్తారు. అప్పుడప్పుడూ భిన్నాభిప్రాయాలను వ్యక్తం చేసేవారు సైతం దేశద్రోహుల కిందే లెక్క.

విద్యార్థుల నిరసనల సందర్భంలో 'దేశద్రోహి' అనే నిందాపూర్వక మాటలోని ద్వేషపూరిత కపటత్వం సుస్పష్టంగా కనిపిస్తున్నది. నేహా దీక్షిత్ ఇటీవల 'హిమల్'లో రాసిన ఒక వ్యాసంలో, ఆ నిరసనల్లో పాల్గొన్న ఉత్తరప్రదేశ్ విద్యార్థిని ఒకరు చేసిన వ్యాఖ్యలను ఉటంకించారు: 'నాకు ఊహ వచ్చినప్పటి నుంచీ భారత ప్రభుత్వానికి వ్యతిరేకంగా మాట్లాడేవారంతా 'దేశద్రోహులే' అన్న తిరస్కారపూరిత మాట వింటున్నాను. అయితే జాతీయ ప్రవేశ పరీక్షల ప్రశ్నపత్రాల లీక్‌లు, వాటికి కారణమైన అవినీతి, అక్రమాలను కప్పిపుచ్చేందుకు దేశాన్ని పరిపాలిస్తున్న పార్టీ చేసిన ప్రయత్నాలు అవగతమైన తరువాత నేను ఒక సత్యాన్ని గ్రహించాను-- లీక్‌లకు వ్యతిరేకంగా నిరసన తెలుపుతున్న విద్యార్థులు దేశద్రోహులు కారని, భారత ప్రభుత్వమే దేశద్రోహానికి పాల్పడుతోందని'. నిండు సత్యం ఉన్న నిశిత వ్యాఖ్య ఇది, సందేహం లేదు.

ప్రభుత్వాన్ని అధిక్షేపించేందుకు వ్యంగ్యాన్ని ఉపయోగించుకోవడం ప్రస్తుత విద్యార్థి నిరసనల విలక్షణ విశేషం. ఈ యువ నిరసనకారులకు తెలియకపోవచ్చుగానీ దేశ పాలకులను నిలదీసేందుకు తాము ప్రస్తుతం అనుసరిస్తున్న వ్యంగ్యాత్మక అవహేళనలకు గౌరవార్హమైన పూర్వ దృష్టాంతాలు ఉన్నాయి. ప్రతిపక్ష నాయకులు విదేశీ ప్రభుత్వాల నుంచి ఆర్థిక లబ్ధి పొందుతున్నారని ఇందిరాగాంధీ ఆరోపించినప్పుడు స్వతంత్ర పార్టీ ఎంపీ పిలూ మోదీ ఒకరోజు 'నేను సీఐఏ ఏజెంట్‌ను' అని రాసి ఉన్న ప్లకార్డును మెడకు కట్టుకుని లోక్‌సభకు వచ్చారు. దశాబ్దాల అనంతరం మోదీ సర్కార్ నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా ప్రజా నిరసనలు ప్రజ్వరిల్లినప్పుడు బెంగళూరులో ఒక బహిరంగ సభకు స్వాతంత్ర్యానంతర భారతీయ సాహిత్య దిగ్గజాలలో ఒకరైన గిరీశ్ కర్నాడ్ 'నేనూ అర్బన్ నక్సల్‌నే' అని రాసి ఉన్న ఒక ప్లకార్డును మెడకు కట్టుకుని వచ్చారు. అధికారాన్ని వెటకారం చేయడంలో ఈ విలక్షణ సంప్రదాయాన్ని విద్యార్థి నిరసనకారులు మరింత ప్రభావవంతంగా ముందుకు తీసుకెళ్లారు.

నిజమైన జాతీయవాది ఎవరు? ఆగ్నేయాసియా దేశాలలో జాతీయోద్యమాలను సమగ్రంగా అధ్యయనం చేసిన ఆంగ్లో--ఐరిష్ రాజకీయ శాస్త్రవేత్త బెనిడిక్ట్ ఆండర్సన్ ఒకసారి ఇలా రాశారు: 'ఇంట సొంత పౌరులపైన, బయట విశాల ప్రజానీకానికి వ్యతిరేకంగా తమ సొంత దేశం లేదా ప్రభుత్వం పాల్పడుతున్న నేరాలకు సిగ్గుపడనివారు, పడలేనివారు ఒక నిజమైన జాతీయవాది కాదు, కాలేడు కూడా. ఆండర్సన్ భావనతో గాంధీ, అంబేద్కర్ అంగీకరించి ఉండేవారు. భారతీయ సమాజంలో సర్వత్రా ఉన్న అసమానతలు, జాతి పురోభివృద్ధికి ఆటంకమవుతున్నాయని, బ్రిటిష్ వలసపాలన నుంచి విముక్తమయ్యే లోగానే సామాజిక అంతరాలు, ఆర్థిక అసమానతలను అంతమొందించే కృషి ఆరంభమవ్వాల్సిన అవసరం ఉందని గాంధీ, అంబేద్కర్ ఇరువురూ భిన్నరీతుల్లోనే అయినప్పటికీ, పూర్తిగా గుర్తించారు. మరీ ముఖ్యంగా నిమ్న కులాల వారు ఎదుర్కొంటున్న అణచివేతలు, మహిళలకు మానవ హుందాను నిరాకరిస్తోన్న సామాజిక దురాచారాలు, దౌష్ట్యాలు శిఖరసమానులైన ఆ మానవీయులను అమితంగా వ్యాకులపరిచాయి. వివక్షలు, అన్యాయాల నుంచి వారిని విముక్తం చేసేందుకు ఆ ఇరువురూ దృఢ సంకల్పంతో కృషి చేశారు.పరాయి పాలనను వదిలించుకుని, ప్రజాస్వామిక గణతంత్ర రాజ్యంగా వ్యవస్థీకృతమైన భారత్, కుల అస్తిత్వాలను, జెండర్ అసమానతలను నిషేధించిన రాజ్యాంగాన్ని శిరసావహిస్తోంది.

ఎడిటర్ చైతన్య

టీచర్లపై బురదజల్లే

చర్యలు సహించడం

మొదటిపేజీ తరువాయి

వైకాపా చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తిప్పికొట్టాలని కోరుతూ మెగా డీఎస్సీ 2025 ఉపాధ్యాయులు కదం తొక్కారు. కడప, అనంతపురం నుంచి భారీగా చేరుకున్న టీచర్లు కర్నూలు కొండారెడ్డి బురుజు నుంచి జెడ్పీ కార్యాలయం వరకు ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించారు. ఉపాధ్యాయుల నియామకాలపై కుట్రలు చేయొద్దంటూ ప్లకార్డులు ప్రదర్శించారు. వాస్తవాలు వివరించినా తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. కుట్రలు చేసిన వారికి గుణపాఠం చెబుతామని హెచ్చరించారు.

మెగా డీఎస్సీపై వైకాపా కుట్రలను తిప్పికొట్టేందుకే శనివారం చలో కర్నూలు కార్యక్రమాన్ని చేపట్టామని ఉపాధ్యాయులు తెలిపారు. 2025 మెగా డీఎస్సీలో తాము కష్టపడి ఉద్యోగాలు సాధిస్తే ఓర్చుకోలేని వైకాపా నేతలు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. దగా డీఎస్సీ అంటే టీచర్లందరూ వైసీపీపైన యుద్ధం చేస్తారని వార్నింగ్ ఇచ్చారు. మెగా డీఎస్సీ నిర్వహించిన మంత్రి నారా లోకేశ్ చరిత్రలో నిలిచిపోతారన్నారు. డీఎస్సీ అంటే చంద్రబాబు... చంద్రబాబు అంటే డీఎస్సీ అని తెలిపారు. టీచర్లపై బురదజల్లే ప్రయత్నం చేస్తే ఎన్నికల్లో వైసీపీకి గుణపాఠం చెప్తామంటూ ఉపాధ్యాయులు హెచ్చరించారు. వైకాపా ప్రభుత్వంలో ఒక్క డీఎస్సీ ప్రకటన లేక ఎంతోమంది నిరుద్యోగులు ఇబ్బందులు పడ్డారన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మొదటి సంతకంతో 16 వేలకు పైగా డీఎస్సీ ఉద్యోగాలు ఇచ్చిందన్నారు. వైకాపా తప్పుడు ప్రచారం మానుకోవాలని హెచ్చరించారు. జిల్లాలోని కొండారెడ్డి బురుజు నుంచి మెగా డీఎస్సీ 2025 ఆత్మ గౌరవ ర్యాలీ ప్రారంభమైంది. ఉపాధ్యాయుల హక్కు - న్యాయమైన నియామకాలకు మద్దతు అంటూ ఉపాధ్యాయ సంఘాలు పిలుపునిచ్చాయి. మెగా డీఎస్సీ నియామకాలపై జరుగుతోన్న తప్పుడు ప్రచారం, నిరాధార ఆరోపణలను ఖండిద్దాం అంటూ ఉపాధ్యాయ సంఘాల పిలుపు మేరకు ఉమ్మడి కర్నూలు, కడప, అనంతపురం జిల్లాలకు చెందిన వందలాది నూతన ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున తరలివచ్చి ర్యాలీలో పాల్గొన్నారు. కర్నూలు కొండారెడ్డి బురుజు నుంచి జిల్లా పరిషత్ కార్యాలయం వరకు ర్యాలీ కొనసాగనుంది. కర్నూలు నడిబొడ్డున కొండారెడ్డి బురుజు వద్ద 'థ్యాంక్యూ సీఎం సార్... థ్యాంక్యూ మినిస్టర్ నారా లోకేశ్' అంటూ టీచర్స్ నినాదాలు చేశారు. కొండారెడ్డి బురుజుపైకి ఎక్కిన ఉపాధ్యాయులు.. వైసీపీకి వ్యతిరేకంగా నిరసన తెలియజేశారు. 'కష్టపడి చదివి ఉద్యోగాలు పొందాం... ఎవరికీ డబ్బులు ఇవ్వలేదు. మాపై వైసీపీ దుష్ప్రచారం చేయడం తగదు' అంటూ ఉపాధ్యాయులు ఆగ్రహం వ్యక్తం చేశారు. డీఎస్సీ అంటే మీనింగ్ తెలియని వాళ్లు తమపై ఆరోపణలు చేస్తున్నారని ఉపాధ్యాయులు మండిపడ్డారు. గత ప్రభుత్వంలో డీఎస్సీ నోటిఫికేషన్ ఇవ్వని వారు నేడు విమర్శించడం సిగ్గు చేటన్నారు. డీఎస్సీ పరీక్షలు రాయని వారు రిలే నిరాహార దీక్షలు చేస్తున్నారని దుయ్యబట్టారు. ఇచ్చిన మాట ప్రకారం సీఎం చంద్రబాబు.. ఆరు నెలల్లో నోటిఫికేషన్ ఇచ్చి ఉద్యోగాలు కల్పించారని తెలిపారు. గత ప్రభుత్వం ఉపాధ్యాయులతో పెట్టుకొని 11 సీట్లకు పరిమితమైందని.. టీచర్స్‌ను అవమానిస్తే వచ్చే ఎన్నికల్లో వైసీపీ పీఠం మళ్లీ కదిలిస్తామని హెచ్చరించారు.

వైసీపీ అరాచకాలను ఎండగట్టాలి: మంత్రి సవిత

మొదటిపేజీ తరువాయి

అరాచకాలపై ఆగ్రహం

గొడ్డలి పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి సొంత రాజకీయ లబ్ధి కోసం, కుర్చీ కాపాడుకోవడం కోసం ఎంతటికైనా తెగిస్తారని మంత్రి సవిత విమర్శించారు. శవయాత్రలు, పాదయాత్రల పేరుతో సొంత పార్టీ కార్యకర్తలనే బలి తీసుకుంటున్నారని ఆరోపించారు. పలాసాలో దానయ్య యాదవ్ కుటుంబానికి భరోసా ఇవ్వకుండా, నిందితులకు కొమ్ముకాయడం దారుణమని అన్నారు. శ్రీకాకుళంలో మహిళా పోలీస్ స్టేషన్ సిబ్బందిపై వైసీపీ నేత దౌర్జన్యాన్ని ఖండించారు. అధికారం కోసం సొంత బంధువులను, కార్యకర్తలను బలి తీసుకోవడం వైసీపీకి అలవాటుగా మారిందని ధ్వజమెత్తారు.

పరిశ్రమలు, ఉద్యోగాల కల్పన

తెలుగుదేశం పార్టీ మొదటి నుండి బీసీ, బడుగు, బలహీన వర్గాలకు అగ్రతాంబూలం ఇస్తోందని తెలిపారు. "వన్ ఫ్యామిలీ, వన్ ఎంటర్‌ప్రెన్యూర్" లక్ష్యంతో ప్రభుత్వం పనిచేస్తోందని చెప్పారు. చంద్రబాబు విజన్, నమ్మకమైన పాలన వల్లే పారిశ్రామికవేత్తలు ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నారని స్పష్టం చేశారు. భోగాపురం విమానాశ్రయం పనులను వేగవంతం చేశామని, అమరావతి, పోలవరం నిర్మిస్తూనే రాయలసీమ, ఉత్తరాంధ్ర జిల్లాలను అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు.

మెగా డిఎస్సీతో పారదర్శకత

అధికారంలోకి రాగానే పెట్టిన మొదటి సంతకం మెగా డిఎస్సీపైనేనని, దాని ద్వారా వేలాది మంది నిరుద్యోగులు ఉద్యోగాలు సాధించారని తెలిపారు. గత ప్రభుత్వం ఇచ్చిన జాబ్ క్యాలెండర్, మద్యపాన నిషేధం వంటి హామీలను గాలికి వదిలేసి ప్రజలను మోసం చేసిందని విమర్శించారు. రాష్ట్ర భావితరాల భవిష్యత్తు బాగుండాలంటే అలజడులు రేపే పార్టీలను ప్రజలు శాశ్వతంగా దూరంగా పెట్టాలని సవిత పిలుపునిచ్చారు.

ఎల్‌నినోతో సాగునీటికి కష్టాలు

మొదటిపేజీ తరువాయి

ఒకవేళ నాగార్జునసాగర్ నిండినప్పటికీ చెరువులు నింపే పరిస్థితి లేదని, ఇప్పటికే బోర్లలో కూడా గ్రౌండ్ వాటర్ తగ్గిపోతున్నందున కష్టకాలంలో అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులకు అండగా నిలబడి ఆరుతడి పంటలు వేసుకునేలా చూడాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. శనివారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి మాట్లాడుతూ.. ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టులో నీరు డెడ్‌స్టోరేజీలో ఉందని, శ్రీశైలం నుంచి నీరు వచ్చినప్పటికీ పంటలకు సాగునీరు ఇచ్చే పరిస్థితి లేదని, ఉన్న నీరు జూన్ 2027 వరకు తాగునీటికే సరిపోతుందని తెలిపారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకొని రైతులు ఆరుతడి పంటలు వేసుకోవాలని కోరారు.

ఏఎంఆర్‌పీ కూడా సగమే నిండిందని, గతంలో ఎప్పుడూ ఇలాంటి పరిస్థితి లేదని మంత్రి అన్నారు.

కరువు వచ్చినప్పటికీ నల్గొండ జిల్లాకు శాశ్వతంగా సాగునీరు అందించే ఎస్ఎల్‌బీసీ సొరంగం పనులు ఆగస్టు 2028 నాటికి పూర్తి చేస్తామని మంత్రి తెలిపారు. పనులు కొనసాగుతున్నాయని, ఏఎంఆర్‌పీ, ఎస్ఎల్‌బీసీ, బ్రాహ్మణ వె÷-లలెంల ద్వారా జిల్లాలో నాలుగు లక్షల ఎకరాలకు సాగునీరు అందుతుందని అన్నారు. ఎస్ఎల్‌బీసీ కోసం ఎంతైనా ఖర్చు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించారని తెలిపారు. కరువు వచ్చినా, శ్రీశైలం డెడ్‌స్టోరేజీలో ఉన్నప్పటికీ ఎస్ఎల్‌బీసీ నుంచి సాగునీరు అందించవచ్చన్నారు. రాబోయే రోజుల్లో సూపర్ ఎల్‌నినో కారణంగా దక్షిణ తెలంగాణలో పరిస్థితులు ఎలా ఉంటాయో తెలియని పరిస్థితి నెలకొందని తెలిపారు. అందువల్ల అధికారులు, ప్రజాప్రతినిధులు రైతులు ఆరుతడి పంటలు వేసుకునేలా కష్టపడి పనిచేయాలని, ఇలాంటి కరువు పరిస్థితుల్లో రైతులకు అందరూ అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో పంట మార్పిడిలో భాగంగా 33 వేల ఎకరాల్లో వరికి బదులు ఆరుతడి పంటలు వేయడం జరిగిందని మంత్రి తెలిపారు. అయితే దీన్ని లక్షన్నర ఎకరాల లక్ష్యంగా తీసుకుని రైతులతో ఆరుతడి పంటలు వేయించాలని ఆదేశించారు. జిల్లాలో 9 వేల ట్రాన్స్‌ఫార్మర్లపై ఉన్న ఓవర్‌లోడ్‌ను దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి అవసరమైన విద్యుత్ సామగ్రిని తెప్పిస్తామన్నారు. అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి కష్టకాలంలో రైతులకు అండగా ఉండాలని, ప్రజలకు ధైర్యం చెప్పాలని, ఆరుతడి పంటలు వేసుకునే విధంగా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇకపై జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశాలను నిరంతరం నిర్వహించాలని సూచించారు.

జిల్లాలోని వివిధ ప్రాజెక్టుల కింద రైతులు రెండు పంటలు వరి వేస్తున్నారని, దీనివల్ల భవిష్యత్తులో భూములు సారం కోల్పోయి ఎందుకూ పనికిరాకుండా పోతాయని మంత్రి అన్నారు. విపరీతంగా ఎరువులు వాడటం, నిరంతరం వరి సాగు చేయడం వల్ల భవిష్యత్తులో ఎలాంటి పంటలు వేసుకోలేని పరిస్థితి వస్తుందన్న విషయాన్ని రైతులకు అవగాహన కల్పించాలన్నారు. ఇందులో భాగంగా కూరగాయల పంటలు,

ఉద్యాన పంటలు పండించాలని, ఆర్గానిక్ వ్యవసాయం చేసే విధంగా రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. జిల్లాకు 5 వేల యూనిట్ల స్ప్రిం÷-రక్లర్లు కావాలని అధికారులు కోరగా.. తక్షణమే వాటిని మంజూరు చేయించేందుకు చర్యలు తీసుకుంటామని మంత్రి తెలిపారు.

ప్రశ్నించడం కాదు.. పరిష్కారం చూపాలి:

మొదటిపేజీ తరువాయి

ప్రశ్నించడం మాత్రమే కాదు..

"మార్పు అనేది సవాళ్లు, అవకాశాలతో కూడుకుని ఉంటుంది. జీవితం మనకు ఎన్నో సమస్యలు తీసుకొస్తుంది. కానీ, ఆ సమస్యలే అవకాశాలు కల్పిస్తాయి. మీకు పెద్ద సవాలు ఎదురైనప్పుడు దాన్ని చూసి భయపడకండి. దాన్ని చిన్న చిన్న భాగాలుగా విడదీసి చూడండి. కొత్త పరిష్కారాలను కనుగొనే ధైర్యమే సవాళ్లను అవకాశాలుగా మార్చగలదు. అందుకే, ప్రశ్నించడం కాదు.. సమస్యకు పరిష్కారం కనుగొనడంపై దృష్టిపెట్టాలి" అని మోదీ సూచించారు.

"ప్రతి తరానికి జాతీయ బాధ్యత ఉంటుంది. దేశ అభివృద్ధి ప్రయాణంలో యువత కూడా భాగస్వామి కావాలి. వచ్చే 30-35 ఏళ్లలో మీరు ఏం చేస్తున్నారన్నదే.. వికసిత్ భారత్‌ను నిర్ణయిస్తుంది. అందువల్ల మీరు తీసుకునే ఏ నిర్ణయమైనా సరే.. ఈ దేశానికి ఏ విధంగా ఉపయోగపడుతుందనేది ఆలోచించాలి. దేశ ప్రయోజనాల కోసం మనం ఏం చేయగలమనేది ప్రశ్నించుకోవాలి" అని ప్రధాని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులకు దీన్‌దయాల్ శర్మ స్వర్ణ పతకం, డైరెక్టర్ స్వర్ణ పతకాలను ప్రదానం చేశారు. పతకాలు స్వీకరించిన వారిలో ఒకరిద్దరే మహిళలు ఉన్నారని, వీరి సంఖ్య ఎక్కువగా ఉంటే బాగుండేదని మోదీ అన్నారు. కార్యక్రమంలో భాగంగా ఐఐటీ దిల్లీ సోనిపత్ క్యాంపస్‌లో ఏఐ ఆధారిత సూపర్ కంప్యూటింగ్ కేంద్రమైన 'పరం ప్రజ్ఞ'ను ఆయన ప్రారంభించారు.

డీప్‌ఫేక్ వీడియోలపై చర్యలు తీసుకోండి:

మొదటిపేజీ తరువాయి

సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో డీప్‌ఫేక్ వీడియోలు.. బాలలపై లైంగిక వేధింపుల మెటీరియల్ పై 'మెటా' ప్రతినిధుల బృందంతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరిపింది. ఇందులో భాగంగా డీప్‌ఫేక్ వీడియోలపై చర్యలు తీసుకోవాని మెటా (వీమ్ఖ)ను కేంద్రం ఆదేశించింది. సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలో ఉండే కంటెంట్‌కు ఆయా సంస్థలే బాధ్యత వహించాలని పేర్కొంది. భారత చట్టాలకనుగుణంగా మెటా మాధ్యమాలు ఎంత మేరకు నడుచుకుంటున్నాయన్నదానిపై అధికారులు ఆ సంస్థ ప్రతినిధులను ప్రశ్నించారు. ఇన్‌స్టాగ్రామ్ కంటెంట్ రికమండేషన్ అల్గోరిథమ్‌ల గురించి ఆరా తీశారు.

కంపెనీ ప్రతినిధులతో జరిపిన సమావేశాల ఫలితాలను సమీక్షించిన తర్వాత తదుపరి చర్యలపై కార్యాచరణను ప్రకటించనున్నట్లు అధికారులు వెల్లడించారు. ఇతర సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు కూడా స్థానిక చట్టాలను పాటిస్తున్నాయా లేదా అనే విషయాలను పరిశీలిస్తున్నట్లు సమాచారం. చర్చల్లో భాగంగా.. తమ ప్లాట్‌ఫామ్‌లలోని డీప్‌ఫేక్‌ల (ణవవజూటుఎవం)పై కేంద్రం వ్యక్తం చేసిన ఆందోళనలపై మెటా స్పందించింది. అటువంటి కంటెంట్‌ను నిలిపివేసేందుకు తమ వద్ద పలు పరిష్కారాలు ఉన్నాయని తెలిపింది.

ప్రధాని మోదీ విడుదల చేసిన ఓ వీడియో సందేశాన్ని ఫేస్‌బుక్ కొన్ని గంటల పాటు నిలిపివేసినందుకు సమన్లు జారీ చేయడంతో దాని మాతృసంస్థ 'మెటా' ప్రతినిధుల బృందం భారత్‌కు విచ్చేసిన విషయం తెలిసిందే. ఈ క్రమంలోనే సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లలోని ఇతర కంటెంట్‌పైనా కేంద్ర ప్రభుత్వం వారితో చర్చలు జరుపుతోంది. మెటా ప్రపంచ వ్యవహారాల హెడ్ జోయెల్ కప్లన్ నేతృత్వంలోని బృందంతో.. కేంద్ర ఐటీమంత్రి అశ్వినీ వైష్ణవ్ సహా పలువురు అధికారులు చర్చిస్తున్నారు.

నా కూతురు ఐసీయూలో ఇలా ఉండటం కలిచివేస్తోంది:

మొదటిపేజీ తరువాయి

రాజమహేంద్రవరం ఘటనలో ఇటీవల తీవ్రంగా గాయపడి సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వైద్య విద్యార్థిని ప్రియాంక ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమంగా ఉందని వైద్యులు వెల్లడించారు. ప్రియాంకకు ఆప్నియా టెస్ట్ చేయడానికి వైద్యులు ప్రయత్నించగా.. ఆమె శరీరం సహకరించకపోవడంతో విరమించుకున్నారు. ఈ నేపథ్యంలో తన కుమార్తె పరిస్థితిపై ప్రియాంక తండ్రి వెంకటేశ్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు.

"మా కుమార్తె బతకాలని అన్ని ప్రయత్నాలూ చేస్తున్నాం. ఆప్నియా టెస్టుకు సోడియం లెవెల్స్ తక్కువగా ఉండాలని వైద్యులు చెబుతున్నారు. సోడియం లెవెల్స్ 160కి పైగా ఉన్నాయి. కంట్రోల్ కోసం ప్రయత్నిస్తున్నారు. అవయవ దానానికి సంబంధించి మమ్మల్ని ఎవరూ సంప్రదించలేదు. దీనిపై ఇంకా మేం నిర్ణయం తీసుకోలేదు. రాజమండ్రి ఎమ్మెల్యే ఫోన్ చేసి ప్రభుత్వం అండగా ఉంటుందని చెప్పారు. నా కుమార్తెకు ఇలాంటి గతి పట్టించిన వాళ్లని నడిరోడ్డుపై ఉరితీయాలి. కొద్ది రోజులైతే వైద్యురాలిగా సేవలందించేది. ఐసీయూలో ఇలా ఉండటం మా కుటుంబాన్ని కలిచివేస్తోంది. మా కుటుంబానికి తనే పెద్ద దిక్కుగా ఉండి అన్నీ చూసుకోవాలనుకుంది" అని కంటతడి పెట్టారు.

ఏం జరిగిందంటే..?

తూర్పుగోదావరి జిల్లా రాజానగరంలోని జీఎస్ఎల్ వైద్య కళాశాలలో కర్నూలుకు చెందిన ప్రియాంక డెర్మటాలజీ విభాగంలో పీజీ మొదటి సంవత్సరం చదువుతున్నారు. ఆమె తల్లిదండ్రులు హైదరాబాద్‌లో స్థిరపడ్డారు. ఈ నెల 3న రాత్రి రాజమహేంద్రవరం ప్రసాద్ ఆదిత్యమాల్‌లో సినిమా చూసి, సహచర విద్యార్థితో కలిసి ద్విచక్ర వాహనంపై బయలుదేరారు. రద్దీ కారణంగా వాహనాలు థియేటర్ గేటు వద్ద ఆగగా.. అదే సమయంలో నామవరానికి చెందిన సురవరపు దుష్యంత్, లాలాచెరువుకు చెందిన ఆంధ్రూ విలియం జోసెఫ్‌లు మద్యం మత్తులో కారు వేగంగా నడుపుతూ వచ్చి వీరి వాహనాన్ని ఢీకొట్టారు. తరువాత మరోసారి బలంగా ఢీకొట్టి.. పైనుంచి కారు వెళ్లడంతో కిందపడిపోయిన ప్రియాంక తలకు తీవ్ర గాయమైంది. ఆమెను ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చేర్చారు. పరిస్థితి విషమించడంతో బుధవారం సికింద్రాబాద్‌లోని కిమ్స్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు.

సాగునీటి ప్రాజెక్టులకు

5వేల కోట్లు మంజూరు

మొదటిపేజీ తరువాయి

మిడ్‌మానేరు ఎడమ కాలువ పనులను వెంటనే పున:ప్రారంభిస్తామని వివరించారు. పత్తిపాక రిజర

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం ఆగస్ట్ 09, 2026

తెలంగాణలో పెట్టుబడులకు అపార అవకాశాలు

»రూ.3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థే లక్ష్యం

»వేమో డ్రైవర్‌లెస్ కారులో ప్రయాణం

»హైదరాబాద్‌లో స్వయంచాలక మొబిలిటీపై ఆసక్తి

»ప్రవాసులతో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

హైదరాబాద్ ఆగస్టు 8: జన తెలంగాణ

తెలంగాణలో పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం ఉందని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. పరిశ్రమలకు అవసరమైన భూమి, నైపుణ్యం కలిగిన మానవ వనరులు, నిరంతర విద్యుత్ సరఫరా, మెరుగైన మౌలిక సదుపాయాలు రాష్ట్ర బలాలని పేర్కొన్నారు. అమెరికాలోని శాన్‌ఫ్రాన్సిస్కోలో భారత కాన్సులేట్ జనరల్ (సీజీఐ ఎస్ఎఫ్ఓ) ఆధ్వర్యంలో నిర్వహించిన మీట్ అండ్ గ్రీట్ కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో బే ఏరియాకు చెందిన తెలుగు ప్రవాసులు, పారిశ్రామికవేత్తలు, సాంకేతిక నిపుణులు, వృత్తి నిపుణులతో ఆయన సమావేశమయ్యారు. తెలంగాణను దేశంలోనే అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడుల గమ్యస్థానంగా తీర్చిదిద్దుతున్నామని భట్టి విక్రమార్క చెప్పారు. పారిశ్రామిక కారిడార్లు, పార్కుల్లో తయారీ, ఐటీ, జీవశాస్త్రం, స్వచ్ఛ ఇంధనం తదితర రంగాల్లో పెట్టుబడులకు అనువైన భూమి అందుబాటులో ఉందన్నారు. పరిశ్రమలకు అవసరమైన నైపుణ్య మానవ వనరులను అందించేందుకు యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో పాటు ఇతర విద్యా, సాంకేతిక సంస్థలను బలోపేతం చేస్తున్నామని వివరించారు. తెలంగాణలో పరిశ్రమలకు 24 గంటలూ నాణ్యమైన విద్యుత్ అందించే సామర్థ్యం ఉందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సంప్రదాయ విద్యుత్‌తో పాటు పునరుత్పాదక ఇంధన వనరు రంగంలోనూ రాష్ట్రం గరిష్ట ప్రగతిని సాధిస్తోందని చెప్పారు. పెట్టుబడిదారులకు వేగంగా అనుమతులు ఇచ్చేందుకు సింగిల్ విండో విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు. అనుమతులకు ఎక్కడా అలస్యం జరక్కుండా పారిశ్రామిక అనుకూల వాతావరణాన్ని కల్పిస్తున్నామని పేర్కొన్నారు. అత్యాధునిక సాంకేతికత, ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాలు, సుస్థిర పట్టణ ప్రణాళికను సమన్వయం చేస్తూ ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. ప్రపంచస్థాయి సంస్థలను ఆకర్షించేందుకు ఈ ప్రాజెక్టు కీలకంగా మారనుందని చెప్పారు. ఐటీ, ఫార్మా, గ్రీన్ ఎనర్జీ, అధునాతన తయారీ, నాలెడ్జ్ ఆధారిత పరిశ్రమలపై దృష్టి సారించి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను 3 ట్రిలియన్ డాలర్ల స్థాయికి తీసుకెళ్లడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమని వివరించారు. ఈ అభివృద్ధి ప్రయాణంలో తెలంగాణ ప్రవాసులు భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టడంతో పాటు సాంకేతికత, ఆవిష్కరణలు, పరిశ్రమల విస్తరణలో భాగస్వాములు కావాలని కోరారు. అమెరికా పర్యటనలో భాగంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క శాన్‌ఫ్రాన్సిస్కోలో వేమో స్వయంచాలక (డ్రైవర్‌లెస్) వాహనంలో ప్రయాణించారు. అనంతరం వేమో ప్రతినిధులతో సమావేశమై స్వయంచాలక వాహన సాంకేతికత, దాని నిర్వహణకు అవసరమైన మౌలిక సదుపాయాలు, నియంత్రణ విధానాలపై వివరాలు తెలుసుకున్నారు. హైదరాబాద్‌తో పాటు ప్రతిపాదిత ఫ్యూచర్ సిటీలో స్వయంచాలక మొబిలిటీ పరిష్కారాలను ప్రయోగాత్మకంగా అమలు చేసే అవకాశాలపై ఆయన ఆరా తీశారు. ఇందుకు అవసరమైన అధిక రిజల్యూషన్ మ్యాపింగ్, సెన్సార్ అనుకూల రోడ్డు డిజైన్, ప్రత్యేక టెస్టింగ్ కారిడార్లు, డేటా కనెక్టివిటీ, ఏఐ కంప్యూటింగ్ మౌలిక సదుపాయాల గురించి వేమో ప్రతినిధులను అడిగి తెలుసుకున్నారు. స్వయంచాలక వాహనాల ట్రయల్స్, భవిష్యత్ విస్తరణకు అవసరమైన నియంత్రణ, విధానపరమైన చట్రాలపైనా చర్చించారు. నూతన తరం మొబిలిటీ సాంకేతికతను హైదరాబాద్, ఫ్యూచర్ సిటీ పట్టణాభివృద్ధి ప్రణాళికల్లో అనుసంధానం చేసే అవకాశాలను పరిశీలించాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆసక్తి వ్యక్తం చేశారు.

"బాల్యం నుంచే సమానత్వం బోధించాలి"

- #StandWithHer ఆరో విడత చర్చాగోష్ఠిలో వక్తల పిలుపు

హైదరాబాద్, ఆగస్టు 08: జన తెలంగాణ అమ్మాయిలు, అబ్బాయిలకు చిన్నప్పటి నుంచే సమానత్వం, పరస్పర గౌరవం, సమ్మతి (కన్సెంట్) విలువలను నేర్పించాలని వక్తలు పిలుపునిచ్చారు. చూఖఅఽఔఔ్ఫ్ఞనవతీ ప్రచారంలో భాగంగా శనివారం హైదరాబాద్‌లోని వీహబ్‌లో నిర్వహించిన ఆరో విడత ప్యానెల్ చర్చలో వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు పాల్గొని పేరెంటింగ్‌లో తల్లిదండ్రుల పాత్రపై అభిప్రాయాలు వ్యక్తం చేశారు. సీఐడీ, ఏసీబీ, మహిళా భద్రత విభాగాల డీజీ చారు సిన్హా మాట్లాడుతూ.. సమానత్వం, గౌరవం, సమ్మతి వంటి విలువలను పిల్లలకు బాల్యం నుంచే అలవాటు చేయాల్సిన అవసరం ఉందన్నారు. అబ్బాయిలు తమ భావోద్వేగాలను భయపడకుండా వ్యక్తపరిచే వాతావరణాన్ని తల్లిదండ్రులు కల్పించాలని సూచించారు. బాధ్యత, సానుభూతి, పరస్పర గౌరవం వంటి విలువలు కుటుంబంలోనే పెంపొందుతాయని చెప్పారు. నటి అమల అక్కినేని

మాట్లాడుతూ.. విద్యతో పాటు వివేకం కూడా పిల్లలకు నేర్పడం ఎంతో ముఖ్యమన్నారు. మంచి--చెడుల మధ్య తేడాను గుర్తించే సామర్థ్యాన్ని చిన్నప్పటి నుంచే పెంపొందించాలని సూచించారు. దర్శకురాలు నందిని రెడ్డి మాట్లాడుతూ.. సమాజంలో ఉన్న మూస ధోరణులను పిల్లలపై రుద్దకుండా, ప్రతి విషయాన్ని వారికి అర్థమయ్యేలా వివరించాలని చెప్పారు. అబ్బాయిలు, అమ్మాయిలు ఎలా ఉండాలనే పాత అభిప్రాయాలను ప్రశ్నించేలా వారిని తీర్చిదిద్దాలని సూచించారు. వ్యవస్థాపకుడు ఉత్తమ్ రెడ్డి మాట్లాడుతూ.. డిజిటల్ యుగంలో గ్యాడ్జెట్‌లకు దూరంగా పిల్లలతో నిత్యం మాట్లాడేందుకు తల్లిదండ్రులు సమయం కేటాయించాలని అన్నారు. అలాంటి సంభాషణలే పిల్లల్లో నమ్మకాన్ని పెంచుతాయని పేర్కొన్నారు. హైదరాబాద్ విశ్వవిద్యాలయం సామాజిక శాస్త్ర విభాగం ఆచార్యురాలు ప్రొఫెసర్ అనురేఖ చారి వాఘ్ మాట్లాడుతూ.. 'నో' చెప్పడం అమ్మాయిలకే కాదు, 'నో'ను గౌరవించడం అబ్బాయిలకు కూడా నేర్పాల్సిన అవసరం ఉందన్నారు. సమ్మతి అంటే పరస్పర గౌరవమేనని వివరించారు. పరిశోధకుడు చిన్నగారి చరణ్ మాట్లాడుతూ.. పిల్లలు తల్లిదండ్రుల ప్రవర్తనను అనుకరిస్తారని, అందువల్ల పెద్దలు తమ ప్రవర్తనలోనే మంచి విలువలకు ఆదర్శంగా నిలవాలని అన్నారు. చర్చలో పిల్లలకు సమానత్వం, గౌరవం, భావోద్వేగాలను వ్యక్తపరిచే స్వేచ్ఛ, వ్యక్తిగత హద్దుల పట్ల గౌరవం వంటి విలువలు ఇంటి నుంచే నేర్పించాల్సిన అవసరాన్ని వక్తలు నొక్కిచెప్పారు. కుటుంబంలోనే సమానత్వం ఆచరణలో ఉంటే సమాజంలో సానుకూల మార్పు శ్రీని అభిప్రాయపడ్డారు. ఏడాది పొడవునా నిర్వహిస్తున్న చూఖఅఽఔఔ్ఫ్ఞనవతీ కార్యక్రమం ద్వారా ప్రతి నెలా ఒక సామాజిక అంశంపై చర్చలు నిర్వహిస్తూ లింగ సమానత్వంపై అవగాహన కల్పించడం లక్ష్యంగా నిర్వాహకులు తెలిపారు.

మహిళలు ఓటు వేసే స్థాయి నుంచి నిర్ణయాలు తీసుకునే స్థాయికి ఎదగాలి: మంత్రి సీతక్క

ఢిల్లీలో యూత్ కాంగ్రెస్ నారీ శక్తి అభియాన్ శిక్షణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మంత్రి సీతక్క

మహిళా సాధికారతకు కాంగ్రెస్ ఎప్పుడూ అండగా నిలిచింది

మహిళల రాజకీయ భాగస్వామ్యమే బలమైన ప్రజాస్వామ్యానికి పునాది

మహిళలను అణిచివేసే ఆన్‌లైన్ ట్రోలింగ్‌ను అడ్డుకోవాలి

హైదరాబాద్ ఆగస్టు 8 జన తెలంగాణ

మహిళలు కేవలం ఓటర్లుగా కాకుండా.. దేశ భవిష్యత్తును నిర్ణయించే నిర్ణయాత్మక శక్తిగా ఎదగాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ సీతక్క అన్నారు. ఢిల్లీలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహించిన నారీ శక్తి అభియాన్ శిక్షణ కార్యక్రమానికి మంత్రి సీతక్క ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా రాజకీయాల్లో మహిళల పాత్ర, మహిళా సాధికారత, ప్రజాస్వామ్యంలో మహిళల భాగస్వామ్యం, ఆన్‌లైన్ యుగంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లపై ఆమె కీలక ఉపన్యాసం చేశారు. మహిళల అభివృద్ధి లేకుండా దేశ అభివృద్ధి సాధ్యం కాదని సీతక్క అన్నారు. మహిళల హక్కులు, సమాన అవకాశాలు, రాజకీయ భాగస్వామ్యం కోసం కాంగ్రెస్ పార్టీ చారిత్రకంగా పోరాడిందని తెలిపారు. మహిళలకు సమాన అవకాశాలు కల్పించడం కేవలం సంక్షేమ కార్యక్రమం కాదని.. అది సామాజిక న్యాయానికి, ప్రజాస్వామ్యానికి పునాది అని అన్నారు. దేశంలో మహిళల రాజకీయ ప్రాతినిధ్యం పెరగాల్సిన అవసరం ఉందని మంత్రి పేర్కొన్నారు. మహిళలకు ఓటు హక్కు రావడంతోనే సమానత్వం పూర్తికాదని.. ఎన్నికల్లో పోటీ చేసే అవకాశం, విధాన నిర్ణయాల్లో భాగస్వామ్యం, ప్రభుత్వాలను నడిపించే అవకాశం కూడా సమానంగా ఉండాలని అన్నారు. మహిళలు రాజకీయాల్లోకి వస్తే వారి దృష్టి కేవలం రోడ్లు, భవనాలపై మాత్రమే ఉండదని సీతక్క అన్నారు. పిల్లల విద్య, తల్లుల ఆరోగ్యం, తాగునీరు, అంగన్‌వాడీ కేంద్రాలు, పోషకాహారం, గ్రామీణ జీవనోపాధులు, మహిళల ఆర్థిక స్వావలంబన వంటి అంశాలకు మహిళా నాయకత్వం ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. తన రాజకీయ ప్రస్థానాన్ని ప్రస్తావిస్తూ.. మారుమూల అడవుల్లో, గిరిజన ప్రాంతాల్లో ప్రజలతో కలిసి పనిచేసిన అనుభవం మహిళల రాజకీయ భాగస్వామ్యం ఎంత అవసరమో తనకు నేర్పిందని అన్నారు. అవకాశాలు కల్పిస్తే మహిళలు నాయకత్వంలో అద్భుతంగా రాణించగలరని చెప్పారు. ఆన్‌లైన్ యుగంలో మహిళలు ఎదుర్కొంటున్న సవాళ్లపై మంత్రి సీతక్క తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు ప్రజా సమస్యలను లేవనెత్తినప్పుడు వారి వాదనలకు సమాధానం చెప్పకుండా వ్యక్తిగత దూషణలు, ట్రోలింగ్, అసభ్యకర వ్యాఖ్యలు, తప్పుడు ప్రచారం, మార్ఫింగ్, బెదిరింపులకు పాల్పడటం ఆందోళనకరమని అన్నారు. మహిళల గొంతును అణిచివేసే డిజిటల్ వేధింపులు కేవలం ఒక మహిళకు ఎదురవుతున్న సమస్య కాదని.. అది ప్రజాస్వామ్యానికి ఎదురవుతున్న సవాలని సీతక్క అన్నారు. ఇలాంటి దాడులు రాజకీయాల్లోకి రావాలనుకునే యువతులను కూడా వెనక్కి తగ్గించే ప్రమాదం ఉందని తెలిపారు. రాజకీయ విభేదాలు విధానాలపై ఉండాలి కానీ వ్యక్తులపై కాదని మంత్రి స్పష్టం చేశారు. మహిళలపై ఆన్‌లైన్ వేధింపులకు పాల్పడే సంస్కృతిని అడ్డుకోవాల్సిన బాధ్యత రాజకీయ పార్టీలు, మీడియా, డిజిటల్ వేదికలు, పౌర సమాజంపై ఉందన్నారు. తెలంగాణలో మహిళా స్వయం సహాయక సంఘాల విజయాలను ఈ సందర్భంగా మంత్రి సీతక్క ప్రస్తావించారు. చిన్న పొదుపులతో ప్రారంభించిన, మహిళలు నేడు వ్యాపారవేత్తలుగా ఎదిగి, ప్రభుత్వ కార్యక్రమాల అమలులో భాగస్వాములుగా మారారని చెప్పారు. పాఠశాల యూనిఫామ్‌ల తయారీ నుంచి గ్రామీణ జీవనోపాధుల బలోపేతం వరకు మహిళలు తమ సామర్థ్యాన్ని నిరూపించుకున్నారని తెలిపారు. గ్రామ పంచాయతీ నుంచి పార్లమెంట్ వరకు మహిళల గొంతు వినిపించాలని సీతక్క పిలుపునిచ్చారు. మహిళలకు కేవలం ప్రాతినిధ్యం కాకుండా నిర్ణయాధికారం దక్కాలని అన్నారు. మహిళలు భయపడకుండా మాట్లాడాలి.. ధైర్యంగా ఎన్నికల్లో పోటీ చేయాలి.. నిర్ణయాలు తీసుకునే స్థాయికి ఎదగాలి. మహిళలను బలోపేతం చేయడం అంటే ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడమేనని మంత్రి సీతక్క అన్నారు.

పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న నగర మేయర్ కొలగాని శ్రీనివాస్

కరీంనగర్ ఆగస్టు 8 జన తెలంగాణ

కరీంనగర్ నగరంలోని 6వ డివిజన్ బొమ్మకల్ గ్రామంలో నిర్వహించిన శ్రీ పోచమ్మ తల్లి బోనాల ఉత్సవాలలో నగర మేయర్ కొలగాని శ్రీనివాస్ పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు సమర్పించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారి ఆశీస్సులతో నగర ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని మేయర్ ప్రార్థించారు. బొనాల ఉత్సవాలు తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తాయని, ఇటువంటి పండుగలు సమాజంలో ఐక్యతను, ఆధ్యాత్మిక భావాన్ని పెంపొందిస్తాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్లు మేకల వెంకటేష్ గాదె రూప శ్రీనివాస్ కో-ఆప్షన్ సభ్యులు ఎలగందుల నందకుమార్ నాయకులు పురమళ్ళ శ్రీనివాస్ ఆలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు తప్పనిసరి సాంస్కృతిక

కరీంనగర్ ఆగస్టు 8 జన తెలంగాణ

కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా విజయాలను సులభంగా సాధించవచ్చు

సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొనడం ద్వారా ఒత్తిడి నుండి ఉపశమనం పొందవచ్చు

విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల విస్తృతమైన అవగాహన కల్పించాలని వాటిలో పాల్గొనేందుకు సరైన ప్రోత్సాహంతో పాటు ఉత్తేజ పరచాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డ విఎన్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ వి.నరేందర్ రెడ్డి గారు స్థానిక కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇ-టెక్నో పాఠశాలలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు ప్రతిష్టాత్మక తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో చోటు సంపాదించిన సందర్భంగా ఏర్పాటు చేసినటువంటి ప్రత్యేక అభినందన సభకు వారు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు సాంస్కృతిక కార్యక్రమాల పట్ల చక్కటి అవగాహన ఉండడమే కాకుండా వాటిలో పాల్గొని పై చేయి సాధించాలని వారు చెప్పారు. అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో సాంస్కృతిక కార్యక్రమాలకు చాలా ప్రాముఖ్యత ఇస్తారని మరియు వాటి నిర్వహణకు తోడ్పాటునందిస్తుందని వారు గుర్తు చేస్తూ. ఇటీవల కాలంలో హైదరాబాద్ లోని శ్రీ త్యాగరాజ గాన సభ వారు నిర్వహించినటువంటి కార్యక్రమంలో 12 గంటల పాటు నిర్విరామంగా కొనసాగిన సాంస్కృతిక కార్యక్రమంలో పాల్గొని తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్ లో ఎం స్నేహిత 9వ - తరగతి డ అదితి - 3వ తరగతి చోటును కైవసం చేసుకున్నారని హర్షం వ్యక్తం చేశారు. విజేతలందరికీ పుష్పగుచ్చాలతో పాటు ప్రశంసా పత్రాలను అందజేసి రానున్న రోజుల్లో మరిన్ని అద్భుత విజయాలను నమోదు చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

ఆషాఢ మాస బోనాల పండుగ

జూబ్లీహిల్స్ ఆగస్టు 8 జన తెలంగాణ

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోని బోరబండ డివిజన్‌లో ఆషాఢ మాస బోనాల పండుగను పురస్కరించుకుని శ్రీ సాయిబాబా దేవాలయం వద్ద ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు.. బోరబండ కార్పొరేటర్, మాజీ డిప్యూటీ మేయర్ బాబా ఫాసియోద్దీన్ గారి ఆధ్వర్యంలో డివిజన్‌లోని 30 దేవాలయాలకు 30 చీర, సారేలు, అమ్మవారి నైవేద్యానికి 30 మేకలను ఏర్పాటు చేశారు.. ఈ కార్యక్రమానికి జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై దేవాలయ కమిటీ సభ్యులకు చీర, సారేలు మరియు నైవేద్య సామగ్రిని అందజేశారు. అనంతరం పోచమ్మ దేవాలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్ మాట్లాడుతూ.. ఆషాఢ మాస బోనాల పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీక అని, అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు ఆనంద్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, దేవాలయ కమిటీ సభ్యులు, కార్యకర్తలు, భక్తులు తదితరులు పాల్గొన్నారు...

జలమండలి సిటిజన్ సర్వీసెస్ మొబైల్ అప్లికేషన్ లో సాంకేతిక సమస్య

==========

పరిష్కారానికి చర్యలు

హైదరాబాద్ ఆగస్టు 8 జన తెలంగాణ

సాంకేతిక సమస్య కారణంగా సిటిజన్ సర్వీసెస్ మొబైల్ అప్లికేషన్ సేవలు తాత్కాలికంగా అందుబాటులో లేవు. సమస్యను పరిష్కరించి సేవలను వీలైనంత త్వరగా పునరుద్ధరించేందుకు జలమండలి సాంకేతిక బృందం చర్యలు చేపట్టింది. ఈ నేపథ్యంలో, వాటర్ ట్యాంకర్ బుకింగ్ కోసం వినియోగదారులు తాత్కాలికంగా అందుబాటులో ఉన్న IVRS సదుపాయం లేదా జలమండలి అధికారిక వెబ్‌సైట్ ద్వారా బుకింగ్ చేసుకోవాలని కోరుతున్నాం. మొబైల్ అప్లికేషన్ సేవలు పునరుద్ధరించే వరకు వినియోగదారులు పై ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించి సహకరించగలరు. ఈ తాత్కాలిక సాంకేతిక అంతరాయం వల్ల వినియోగదారులకు కలిగిన అసౌకర్యానికి చింతిస్తున్నాం. మీ సహనం, సహకారానికి ధన్యవాదాలు.

ఓటర్ల జాబితా పారదర్శకత అత్యంత కీలకం

హైదరాబాద్ ఆగస్టు 8 జన తెలంగాణ

తెలంగాణలో కేంద్ర ఎన్నికల సంఘం చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) రెండవ విడత ప్రక్రియపై బిజెపి నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పూర్తిస్థాయిలో దృష్టి సారించాలని బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు పిలుపునిచ్చారు. శనివారం హైదరాబాద్‌లోని ఖైరతాబాద్ 'విశ్వేశ్వరయ్య భవన్'లో బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ూ×= రాష్ట్ర కన్వీనర్ వేముల అశోక్ గారి అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక సమగ్ర సవరణ (SIR) ఖజ్-2 రాష్ట్రస్థాయి వర్క్‌షాప్ కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా ఎన్. రాంచందర్ రావు మాట్లాడుతూ... ూ×= ప్రక్రియ ముగియడానికి కేవలం మరొక రెండు రోజులు మాత్రమే (ఆగస్టు 10 వరకు) సమయం ఉన్నందున, ప్రతి నియోజకవర్గంలోనూ అర్హులైన ప్రతి ఒక్కరిచేత ఫారమ్-6 ద్వారా కొత్త ఓటు నమోదు (Enrollment) వేగవంతంగా పూర్తి చేయించాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ గడువు ముగిసిన తర్వాత కూడా రాబోయే రోజుల్లో డ్రాఫ్ట్ నోటిఫికేషన్ల పరిశీలన, నకిలీ ఓట్ల గుర్తింపు, ఆభ్యంతరాల (Objections) దాఖలు వంటి కీలకమైన అంశాలు ఉంటాయని రాంచందర్ రావు స్పష్టం చేశారు. ఫారమ్-7 (ఓట్ల తొలగింపు), ఫారమ్-8 (సవరణలు) సరైన రీతిలో దాఖలు చేయడం, నోటీసులకు తగిన ఆధారాలతో లీగల్‌గా సమాధానాలు ఇవ్వడం, పోలింగ్ బూత్‌ల రేషనలైజేషన్ ప్రక్రియను క్షుణ్ణంగా పరిశీలించడంపై బిఎల్ఏ-1లు (BLA-1) లీగల్ టీమ్స్ నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించడంలో ఓటర్ల జాబితా పారదర్శకత అత్యంత కీలకమని, ఆ బాధ్యతను బిజెపి ప్రతినిధులు సమర్థవంతంగా నిర్వహించాలని కోరారు.

భారత్‌పై 100శాతం టారిఫ్‌ల భారం.. బిల్లుకు అమెరికా సెనెట్ ఆమోదం

భారత్-అమెరికా మధ్య వాణిజ్య చర్చలు కొనసాగుతోన్న వేళ కీలక పరిణామం చోటుచేసుకుంది. రష్యా నుంచి చమురు కొనుగోలు (Russian Oil) చేసే భారత్, చైనా వంటి దేశాలపై ట్రంప్ మళ్లీ టారిఫ్‌లతో (US Tariffs) విరుచుకుపడేందుకు ముందడుగు పడింది. ఇందుకు సంబంధించిన బిల్లుకు అమెరికా సెనెట్ తాజాగా ఆమోద ముద్ర వేసింది. (Tariffs on India) ఇటీవల మృతిచెందిన సెనెటర్ లిండ్సే గ్రాహమ్ పేరు మీదుగా తీసుకొచ్చిన ఈ శాంక్షనింగ్ రష్యా (=బంంఱు), ఇరాన్ యాక్ట్ 2026ను అమెరికా సెనెట్ 86-11తో ఆమోదించింది. ఆగస్టు 31న ఈ బిల్లు ప్రతినిధుల సభ ముందుకు రానుంది. అక్కడ కూడా ఆమోదం పొందిన తర్వాత అమెరికా అధ్యక్షుడి (ణశీఱుశ్రీఽ ంతీబఎజూ) సంతకంతో ఇది చట్టరూపం దాల్చనుంది. ఈ బిల్లు అమల్లోకి వస్తే భారత్‌పై 100శాతం సుంకాలను విధించనున్నారు. ఉక్రెయిన్‌తో జరుగుతోన్న యుద్ధాన్ని ముగించేలా రష్యాపై ఒత్తిడి పెంచేందుకు అగ్రరాజ్యం ఈ బిల్లును తీసుకొచ్చింది. అప్పట్లో దీనిని ట్రంప్ ఆర్థిక బంకర్ బస్టర్‌గా అభివర్ణించారు. రష్యా అధికారులు, ఆర్థిక సంస్థలు, ఇంధన ప్రాజెక్టులు లక్ష్యంగా ఈ బిల్లును రూపొందించారు. మాస్కో నుంచి చమురు దిగుమతులు చేసుకొనే దేశాలపై అధ్యక్షుడు అసాధారణ స్థాయిలో సుంకాలు విధించే అధికారం ఈ బిల్లుతో లభిస్తుంది. ఇది అమల్లోకి వస్తే భారత్, చైనా, స్లొవేకియా, హంగరీ, అజర్‌బైజాన్ వంటి దేశాలు ప్రభావితమయ్యే అవకాశం ఉంది. గతంలో ఈ టారిఫ్‌లు 500శాతం వరకు ఉండాలని ట్రంప్ సర్కార్ ప్రతిపాదించింది. ఆ తర్వాత పశ్చిమాసియా ఉద్రిక్తతలు వంటి అంతర్జాతీయ పరిణామాలతో సుంకాల పరిమితిని సవరించి 100 శాతానికి తగ్గించారు.

జన తెలంగాణ
తెలుగు దిన పత్రిక
ఆదివారం ఆగస్ట్ 09, 2026

అంతర్జాతీయ వ్యవహారాల్లో భారత్ స్వతంత్ర వైఖరిని కొనసాగించాలి

- సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు

హైదరాబాద్ ఆగస్టు 8 జన తెలంగాణ

దేశ స్వతంత్రత, సార్వభౌమత్వాన్ని కాపాడుకోవడంతో పాటు అంతర్జాతీయ వ్యవహారాల్లో స్వతంత్ర వైఖరిని కొనసాగించాల్సిన అవసరం ఉందని సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు పేర్కొన్నారు. భారత సాంస్కృతిక సహకార స్నేహ సంఘం ((ఇస్కఫ్) జాతీయ కార్యవర్గ సమావేశాల సందర్భంగా హైదరాబాద్, హిమాయత్ నగర్, అమృత ఎస్టేట్స్, ఇస్కఫ్ రాష్ట్ర కార్యాలయంలో శుక్రవారం "ఇరాన్‌పై అమెరికా యుద్ధం – భారత్‌పై ప్రభావం" అనే అంశంపై ఇస్కఫ్ జాతీయ అధ్యక్షులు, మాజీ ఎంపీ సయ్యిద్ అజీజ్ పాషా అధ్యక్షతన జరిగింది. ఈ సదస్సులో సయ్యిద్ అజీజ్ పాషా తోపాటు సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివ రావు, మాజీ ఎమ్మెల్సీ, ప్రో. కె. నాగేశ్వర్, మంగోలియా మాజీ భారత రాయబారి టి. సురేష్, ఇస్కఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ పదిహరి, రాష్ట్ర అధ్యక్షులు కాడారు ప్రభాకర్ రావు, ప్రధాన కార్యదర్శి ఆర్. గోపాల్, ఉపాధ్యక్షులు పి.వి. దుర్గ ప్రసాద్, కోశాధికారి ఏ. విజయలక్ష్మి, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు కె. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ భారతదేశ విదేశాంగ విధానంలో ఒకప్పుడు కీలకంగా ఉన్న నాన్ అలియెన్డ్ మూవ్మెంట్ (అలీన) విధానాన్ని పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని అన్నారు. నెహ్రూ హయాంలో భారత్ అనుసరించిన అలీన విధానం అనంతర కాలంలో విస్మరణకు గురైందని ఆయన అన్నారు. ప్రస్తుతం దేశంలో ఫాసిస్టు భావజాలానికి సంబంధించిన అనేక విధానాలు అమలవుతున్నాయని ఆరోపించారు. మతం, దేశం, జాతి పేర్లతో ప్రజలను విభజించే ధోరణులు పెరుగుతున్నాయని విమర్శించారు. హిందుత్వ పేరుతో సాగుతున్న రాజకీయాలు ఒక రకమైన జాతి దురహంకారానికి దారితీస్తున్నాయని అన్నారు. అమెరికా తన ఆధిపత్యాన్ని ప్రపంచవ్యాప్తంగా విస్తరించేందుకు ప్రయత్నిస్తోందని, భారత విదేశాంగ విధానంలోనూ అమెరికాతో సంబంధాలకు అధిక ప్రాధాన్యం ఇస్తున్నారని కూనంనేని సాంబశివరావు విమర్శించారు. డొనాల్డ్ ట్రంప్ అమెరికా అధ్యక్షుడిగా భారత విద్యార్థులను చేతులకు సంకెళ్లు వేసి భారత్ పంపిన ఘటనలను ఆయన ప్రస్తావించారు. ఇలాంటి సందర్భాల్లోనూ కేంద్ర ప్రభుత్వం అమెరికా వైఖరిని గట్టిగా ప్రశ్నించకపోవడం ఆందోళనకరమన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో సమాజం, దేశ ప్రయోజనాల కోసం ఇస్కాఫ్ వంటి ప్రజా సంఘాలు ప్రజల గొంతుకగా నిలవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ఇస్కాఫ్ చారిత్రక నేపథ్యం ఉందని, భారతదేశంలోని అనేక ప్రజా సంస్థల భావజాలంపై వామపక్ష ఉద్యమం ప్రభావం ఉందని పేర్కొన్నారు. సమాజంలోని అట్టడుగు వర్గాలు, సామాన్య ప్రజల సమస్యలను ముందుకు తీసుకెళ్లడంతో పాటు ప్రజాస్వామ్య, లౌకిక, సామాజిక న్యాయం, సార్వభౌమత్వ విలువలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఇస్కాఫ్ మరింత చురుకుగా పనిచేయాలని కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. ప్రొఫెసర్ కె.నాగేశ్వర్ మాట్లాడుతూ పశ్చిమాసియాలో మారుతున్న రాజకీయ, భద్రతా పరిణామాల నేపథ్యంలో భారతదేశం తన జాతీయ ప్రయోజనాలను కాపాడుకునేలా సమతుల్యమైన, స్వతంత్ర విదేశాంగ విధానాన్ని కొనసాగించాలని సూచించారు. భారత్ ఆర్థిక, ఇంధన, భద్రతా ప్రయోజనాలకు పశ్చిమాసియా అత్యంత కీలకమైన ప్రాంతమని ఆయన పేర్కొన్నారు. పశ్చిమాసియాలో సుమారు కోటి మంది భారతీయులు వివిధ రంగాల్లో పనిచేస్తున్నారని, వారు భారత్ పంపుతున్న రెమిటెన్సులు దేశ ఆర్థిక వ్యవస్థకు ముఖ్యమైన మద్దతుగా నిలుస్తున్నాయని అన్నారు. 1991లో భారత్ తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొన్న సమయంలో గల్ఫ్ దేశాల్లో పనిచేస్తున్న భారతీయులు పంపిన నగదు దేశానికి ఎంతో ఉపయోగపడిందని గుర్తుచేశారు. భారత్ ఇంధన అవసరాలకు పశ్చిమాసియా ఎంతో కీలకమని ఆయన అన్నారు. చమురు, ఎల్ సహజవాయువు వంటి ఇంధన వనరుల దిగుమతుల్లో ఈ ప్రాంతం ప్రధాన పాత్ర పోషిస్తోందన్నారు. అమెరికా, ఇజ్రాయెల్ వ్యూహాత్మక సంబంధాల నేపథ్యంలో భారత్ తన సంప్రదాయ విదేశాంగ విధానంలోని వ్యూహాత్మక స్వయంప్రతిపత్తిని కోల్పోతోందనే ఆందోళన వ్యక్తం చేశారు. ఇరాన్ చోటుచేసుకున్న పరిణామాలు, సైనిక దాడుల విషయంలో భారత్ స్పందించిన తీరుపై ప్రశ్నలు లేవనెత్తారు. గతంలో అంతర్జాతీయ సంక్షోభాల విషయంలో భారత్ వ్యవహరించిన విధానంతో పోలిస్తే ఇరాన్ విషయంలో భిన్నమైన వైఖరి కనిపించిందని ఆయన అభిప్రాయపడ్డారు. బ్రిక్స్ వంటి అంతర్జాతీయ వేదికల్లో భారత్ తన స్వతంత్ర వైఖరిని మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని నాగేశ్వర్ రావు అన్నారు. అమెరికా ఒత్తిళ్ల కారణంగా కొన్ని సందర్భాల్లో భారత్ తన స్వతంత్ర దౌత్య వైఖరిని పూర్తిస్థాయిలో ప్రదర్శించలేకపోతోందనే అభిప్రాయాలు ఉన్నాయని పేర్కొన్నారు. అజీజ్ పాషా మాట్లాడుతూ ఇతర దేశాలతో సాంస్కృతిక, సామాజిక సంబంధాలను బలోపేతం చేయడం, వివిధ దేశాల కళలు, సాహిత్యం మరియు సాంస్కృతిక విలువలను పరస్పరం పంచుకోవడం, ప్రపంచ శాంతి, సద్భావన మరియు సమైక్యత కోసం ప్రజలను ఐక్యం చేయడమే 'ఇండియన్ సొసైటీ ఫర్ కల్చరల్ కో-ఆపరేషన్ అండ్ ఫ్రెండ్‌షిప్' (ఇస్కఫ్) లక్ష్యం అని తెలిపారు. విజయ్ కుమార్ పదిహరి మాట్లాడుతూ 1944లో ముంబైలో ప్రారంభమైన ఇస్కఫ్ అనేది భారతదేశం మరియు ఇతర దేశాల మధ్య సాంస్కృతిక బంధాలను, స్నేహభావాన్ని పెంపొందించడానికి ఏర్పడిన ప్రముఖ ప్రజా సంఘం అని తెలిపారు.

ప్రతి శుక్రవారం 'ఫ్రైడే--డ్రైడే' పాటించాలి

»ఆగస్టు 11 నుంచి 21 వరకు స్పెషల్ మాన్సూన్ డ్రైవ్ లో భాగంగా IEC(ఇన్ఫర్మేషన్ , ఎడ్యుకేషన్, కమ్యూనికేషన్) కార్యక్రమం ప్రారంభం - మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ ఆగస్టు 08, జన తెలంగాణ

హైదరాబాద్ నగరంలో దోమల ద్వారా వ్యాప్తి చెందే వ్యాధులను అరికట్టేందుకు జీహెచ్ఎంసీ ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో విస్తృత చర్యలు చేపడుతున్నట్లు మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ఆగస్టు 11 నుంచి 21వ తేదీ వరకు చేపట్టనున్న స్పెషల్ మాన్సూన్ డ్రైవ్లో భాగంగా దోమల నివారణకు చేపట్టనున్న చర్యలపై మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ చేతుల మీదుగా IEC కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంటమాలజీ విభాగం అధికారులు దోమల నివారణకు ప్రజల్లో అవగాహన కల్పించేందుకు చేపడుతున్న కార్యక్రమాలను మంత్రి పొన్నం ప్రభాకర్‌కు వివరించారు. దోమల నివారణకు ఉపయోగిస్తున్న వివిధ పరికరాలను మంత్రి పరిశీలించి, వాటి వినియోగం, పనితీరు తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

దోమల నివారణకు విస్తృత చర్యలు

దోమల ద్వారా వచ్చే వ్యాధులను అరికట్టేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా ఎంటమాలజీ విభాగం ఆధ్వర్యంలో పలు కార్యక్రమాలను చేపడుతున్నారు.

» ప్రతి శుక్రవారం 'ఫ్రైడే--డ్రైడే' కార్యక్రమం నిర్వహించడం.

»ఇంటింటికీ వెళ్లి నీరు నిల్వ ఉండకుండా ప్రజలకు అవగాహన కల్పించడం.

»దోమల లార్వాలు వృద్ధి చెందే ప్రాంతాలను గుర్తించి యాంటీ లార్వా ఆపరేషన్స్ నిర్వహించడం.

»జీహెచ్ఎంసీ పరిధిలో విస్తృతంగా ఫాగింగ్ నిర్వహించడం.

»దోమల నివారణపై కరపత్రాలను పంపిణీ చేయడం.

»పాఠశాలల్లో విద్యార్థులకు దోమల నివారణ, పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం.

»ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నిల్వ ఉన్న నీటిని తొలగించేలా ప్రజలకు సూచనలు చేయడం.

ప్రజలు స్వీయ బాధ్యతతో పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి: మంత్రి పొన్నం ప్రభాకర్

హైదరాబాద్ నగర ప్రజల ఆరోగ్య పరిరక్షణలో భాగంగా జీహెచ్ఎంసీ ద్వారా పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ఇంటింటికీ వెళ్లి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. ప్రజలందరూ స్వీయ బాధ్యతతో తమ ఇళ్లను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం 'ఫ్రైడే--డ్రైడే' కార్యక్రమంలో భాగంగా ఇళ్లలో, పరిసరాల్లో నిల్వ ఉన్న నీటిని తొలగించి దోమల లార్వాలు పెరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. డెంగ్యూ వంటి వ్యాధులు రాకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందని, ప్రజలు కూడా ప్రభుత్వానికి సహకరించి తమ ఇళ్ల పరిసరాల్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని మంత్రి అన్నారు. ప్రభుత్వం ఎన్ని చర్యలు చేపట్టినా ప్రజలు తమ ఇళ్లను, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచినప్పుడే హైదరాబాద్ ఆరోగ్యంగా ఉంటుందని పేర్కొన్నారు. వ్యాధి వచ్చిన తర్వాత చికిత్స తీసుకోవడం కంటే వ్యాధులు రాకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవడమే ఉత్తమమని మంత్రి స్పష్టం చేశారు. జీహెచ్ఎంసీ చేస్తున్న విజ్ఞప్తిని ప్రతి ఒక్కరూ పాటించి దోమల నివారణలో భాగస్వాములు కావాలని మంత్రి పొన్నం ప్రభాకర్ కోరారు.

ఇంటింటికీ IEC కార్యక్రమం: డా. అమర్ సింగ్ నాయక్,చీఫ్ మెడికల్ ఆఫీసర్

జీహెచ్ఎంసీ పరిధిలో 'ఫ్రైడే--డ్రైడే' కార్యక్రమంలో భాగంగా ఇంటింటికీ వెళ్లి IEC (Information, Education and Communication) కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు చీఫ్ మెడికల్ ఆఫీసర్ డా. అమర్ సింగ్ నాయక్ తెలిపారు. దోమలను ఎలా నియంత్రించాలి, డెంగ్యూ, టైఫాయిడ్, చికున్‌గున్యా వంటి వ్యాధులు రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలనే అంశాలపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇళ్లలో, ఇంటి పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం 'ఫ్రైడే--డ్రైడే' కార్యక్రమం ద్వారా దోమల లార్వాలను గుర్తించి, అవి పెరిగే అవకాశం ఉన్న నీటి నిల్వలను తొలగించేలా చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఇటీవల కురిసిన వర్షాల కారణంగా అక్కడక్కడా నీరు నిల్వ ఉన్న ప్రాంతాలను ప్రజలు వెంటనే గుర్తించి తొలగించాలని కోరారు. ఇళ్ల పరిసరాల్లో దోమల లార్వాలు కనిపిస్తే వాటిని గుర్తించి, ఆ నీటిని బయటకు పారబోయాలని సూచించారు. కార్యక్రమంలో ఎంటమాలజీ, శానిటేషన్ విభాగాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ కు భారీ స్పందన

7,340 ఇండ్లకు దరఖాస్తు లు 35,125

మరో రెండు రోజులు మాత్రమే గడువు

ఆగస్టు 20 తరువాత లాటరీ ఏడాదిలోగా లబ్ధిదారులకు అందచేత

హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ వి.పి. గౌతం

హైదరాబాద్ , ఆగస్టు 8 జన తెలంగాణ

అభివృద్ధి చెందిన ప్రాంతాల్లో పేద ప్రజలకు సొంతి ఇంటిని కల్పించాలన్న లక్ష్యంతో హైదరాబాద్ క్యూర్ పరిధిలో ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ పథకంలో నిర్మించనున్న ఫ్లాట్లకు ఇండ్ల కోసం భారీ సంఖ్యలో దరఖాస్తులు వస్తున్నాయి. ఈ పథకం కింద మొత్తం ఒక లక్ష ఇండ్లను నిర్మించాలని ప్రభుత్వం సంకల్పించిన సంగతి తెలిసిందే. పైలట్ ప్రాజెక్టుగా ప్రతి నియోజకవర్గంలోనూ 500 ఇండ్ల చొప్పున నిర్మాణాలను చేపడుతున్నారు. ఇందులో భాగంగా 16 అసెంబ్లీ నియోజకవర్గాల్లో నిర్మిస్తున్న 7,340 ఇండ్ల కోసం డిమాండ్ సర్వే ద్వారా దరఖాస్తులను స్వీకరిస్తున్నారు. ఇంతవరకు ఈ ఇండ్లకోసం శనివారం నాటికి 35,125 దరఖాస్తులు వచ్చాయని, ఈ నెల పదో తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని హౌసింగ్ బోర్డు వైస్ ఛైర్మన్ శ్రీ వి.పి. గౌతం ఒక ప్రకటనలో తెలిపారు. సొంత ఇంటి వసతిని కల్పించుకోవడమనేది కష్టతరమైనదిగా, భావించే అల్పాదాయ వర్గాల ప్రజలకు అందుబాటులో, అతి తక్కువ ధరలతోనే ఇంటిని సమకూర్చేలక్ష్యంతో ఈ పథకానికి రూపకల్పన చేయడం జరిగింది. అంతే కాకుండా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తొలిసారిగా ఇటువంటి పథకాన్ని అమలు చేస్తున్నారు. ప్రతి నియోజకవర్గంలోనూ ఎంతో విలువైన భూముల్లో నిర్మిస్తున్న ఈ ఇండ్లను కేవలం నామమాత్రపు ధరకే అందిస్తున్నారు. బహిరంగ మార్కెట్ లో 30 నుంచి 58 లక్షల రూపాయల వలకు ధర పలికే ఈ ఫ్లాట్లను ప్రజల సంక్షేమం కోసం వారి జీవన ప్రమాణాలను మెరుగు పరచాలన్న ఉద్దేశ్యంతో కేవలం 6 లక్షల రూపాయలకే ప్రభుత్వం కేటాయిస్తున్నదని ఆయన తెలిపారు. అంతే కాకుండా ఇండ్లు పొందిన వారికి రిజిస్ట్రేషన్ చేస్తామని వివరించారు. ప్రజలు సొంత ఇంటి కోసం తాము నివసిస్తున్న ప్రాంతాల నుంచి వలస/తరలి వెళ్లకుండా, ప్రస్తుతం వారు ఉంటున్న నియోజకవర్గంలోనే సొంత ఇంటిని పొందే అవకాశం ఈ పథకం ద్వారా లభిస్తుందని తెలిపారు. ఈ పథకం కింద దరఖాస్తు చేసుకునే సమయంలో ఎటువంటి కుల, ఆదాయ సర్టిఫికేట్లు సమర్పించాల్సిన అవసరం లేదని ఆయన పేర్కొన్నారు. ఇండ్లు కేటాయించని పక్షంలో దరఖాస్తుదారులు చెల్లించిన ధరావతు ఫీజు రూ. 10,000(పదివేల రూపాయలను) తిరిగి చెల్లిస్తామని ఆయన స్పష్టం చేశారు. దరఖాస్తులను సమర్పించడానికి మరో రెండు రోజులు మాత్రమే గడవు ఉన్నందున ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

20 తరువాత లాటరీ....ఏడాది లోగా నిర్మాణాలు పూర్తి

ఒకవైపు ప్రజల నుంచి దరఖాస్తుల స్వీకరిస్తూనే, మరోవైపు ఇండ్ల కేటాయింపు, నిర్మాణాలకు సంబంధించిన కార్యాచరణపై కూడా హౌసింగ్ బోర్డు చర్యలు తీసుకుంటున్నది. దరఖాస్తులకు ఇండ్ల కేటాయింపు నకు సంబంధించిన లాటరీ ప్రక్రియను ఈ నెల 20 వ తేదీ నుంచి చేపట్టాలని ప్రాథమికంగా నిర్ణయించారు. అంతే కాకుండా ఆయా ప్రాంతాల్లో ఇందిరమ్మ ఇండ్ల టవర్స్ నిర్మాణ పనులను చేపట్టడానికి టెండర్ ప్రక్రియను కూడా చేపట్టింది. ఈ ఇండ్లన్నిటినీ ఒక ఏడాది లోపే పూర్తి చేసి లబ్ధిదారులకు అందించేలా పకడ్బందీ ప్రణాళికను అమలు చేస్తున్నట్లు వైస్ ఛైర్మన్ విపి గౌతం వెల్లడించారు.

నియోజకవర్గాల వారీగా దరఖాస్తులు

ఖైరతాబాద్ 4,394, అంబర్ పేట 2,357 , బహదూర్ పుర -1,135, ఇబ్రహీం పట్నం -749, కూకట్ పల్లి -5,233, కార్వాన్ -1,574 మహేశ్వరం -471, మలక్ పేట -2,846, మల్కాజిగిరి-1,033, మేడ్చల్-1,153, నాంపల్లి-3,613, సనత్ నగర్ -1,046 , కుత్బుల్లాపూర్-4,121, రాజేంద్రనగర్-1,496, సికింద్రాబాద్ కంటోన్మెంట్ -1,374, శేరిలింగంపల్లి-2,530 మంది ఇండ్లకోసం దరఖాస్తు చేసుకున్నారు.

ఇందిరమ్మ ఇండ్లు టవర్స్ కు సంబంధించి ఎటువంటి సందేహాలను తీర్చుకోడానికి కాల్ సెంటర్ ఫోన్ నెంబరు 040-24603572 ను సంప్రదించవచ్చని వైస్ ఛైర్మన్ ఆ ప్రకటనలో సూచించారు.

బీసీల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకు సాగాలి

»మహాత్మా జ్యోతిబాపూలే దంపతులు 14 వ తేదీ, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ 18 వ తేదీ జరిగే విగ్రహావిష్కరణల సభలు విజయవంతం చేసేలా ప్రజా ప్రతినిధులు, కుల సంఘాలు పాల్గొనాలి

»కుల గణన తదుపరి ప్రక్రియ ముందుకు తీసుకుపోవడానికి ఐక్యంగా ముందుకు సాగాలి

»క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతంగా దిశగా ప్రత్యేక కార్యాచరణ పై బీసీ ముఖ్య నేతల సమావేశంలో చర్చ

హైదరాబాద్ ఆగస్టు 08, జన తెలంగాణ

హైదరాబాద్‌లోని మినిస్టర్ క్వార్టర్స్‌లో మంత్రి పొన్నం ప్రభాకర్ గారి నివాసంలో బీసీ మంత్రులు కొండా సురేఖ పొన్నం ప్రభాకర్ వాకిటి శ్రీహరి ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకుల సమావేశం జరిగింది. బీసీల సమస్యలు, సంక్షేమ కార్యక్రమాల అమలు, రాబోయే విగ్రహావిష్కరణ కార్యక్రమాలు, బీసీ వర్గాల అభ్యున్నతికి తీసుకోవాల్సిన తదుపరి కార్యాచరణపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. సమావేశంలో హైదరాబాద్ హెచ్ఎండీఏ గ్రౌండ్స్ పక్కన ఏర్పాటు చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహాలను ఈ నెల 14వ తేదీన ప్రారంభించేందుకు నిర్ణయించారు. అలాగే ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాలను ఈ నెల 18వ తేదీన ప్రారంభించే కార్యక్రమంపై చర్చించారు. విగ్రహావిష్కరణ కార్యక్రమాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారిని బీసీ మంత్రులు, ఎమ్మెల్యేలు, ముఖ్య నాయకులు కలిసి ఆహ్వానించాలని సమావేశంలో నిర్ణయించారు. ముఖ్యమంత్రిని కలిసి బీసీ వర్గాల సమస్యలను వివరించి, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా చర్చించాలని నిర్ణయించారు.

»పూలే దంపతుల విగ్రహావిష్కరణ సభను ఘనంగా నిర్వహించాలి

మహాత్మా జ్యోతిరావు పూలే, సావిత్రిబాయి పూలే విగ్రహావిష్కరణ సభను విజయవంతం చేసేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ప్రజాప్రతినిధులు, బీసీ కుల సంఘాల ప్రతినిధులు, బీసీ వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని సమావేశం పిలుపునిచ్చింది. పూలే దంపతుల ఆశయాలను ప్రజల్లోకి మరింత విస్తృతంగా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని నాయకులు పేర్కొన్నారు.

»బీసీ కులగణనపై తదుపరి కార్యాచరణ

రాష్ట్రంలో బీసీ కులగణన చేపట్టినప్పటికీ, బీసీ వర్గాల ఆకాంక్షలు, లక్ష్యాలు పూర్తిస్థాయిలో నెరవేరలేదనే అభిప్రాయంతో తదుపరి కార్యాచరణపై ఐక్యంగా ముందుకు సాగాలని సమావేశంలో నిర్ణయించారు. బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభ్యున్నతికి బీసీ సబ్‌ప్లాన్ ఏర్పాటు చేసి తగిన నిధులు కేటాయించే అంశంపై కృషి చేయాలని నిర్ణయించారు. అలాగే బీసీ కమిషన్‌ను మరింత బలోపేతం చేసి, బీసీల సమస్యల పరిష్కారంలో కమిషన్‌కు అవసరమైన సహకారం అందించాలని చర్చించారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రజా పాలన ప్రభుత్వం కొనసాగిస్తోందని సమావేశంలో పేర్కొన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడతల వారీగా విడుదల చేసేలా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు.

»బీసీ సంక్షేమ పథకాలు క్షేత్రస్థాయికి చేరాలి

బీసీ సంక్షేమ శాఖ ద్వారా అమలవుతున్న పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ క్షేత్రస్థాయిలో మరింత సమర్థవంతంగా అందేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. బీసీ వర్గాల ప్రజలు ఆర్థికంగా అభివృద్ధి చెందేలా బీసీ సంక్షేమ శాఖకు అవసరమైన నిధులు కేటాయించి, సంక్షేమం, ఉపాధి, ఆర్థిక సాధికారతకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని నిర్ణయించారు.

»ఆత్మగౌరవ భవనాల నిర్మాణానికి వేగం

రాష్ట్రంలోని వివిధ బీసీ కుల సంఘాలకు సంబంధించిన ఆత్మగౌరవ భవనాలకు సాధ్యమైనంత త్వరగా నిధులు కేటాయించి, నిర్మాణ పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని సమావేశంలో నిర్ణయించారు. అదేవిధంగా క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేసేందుకు తీసుకోవాల్సిన చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని నాయకులు నిర్ణయించారు. బీసీల సామాజిక, ఆర్థిక, రాజకీయ అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్రంలోని బీసీ ప్రజాప్రతినిధులు, నాయకులు ఐక్యంగా ముందుకు సాగాలని సమావేశంలో నిర్ణయించారు.

సమావేశంలో ప్రభుత్వ సలహాదారు కే. కేశవరావు, మాజీ ఎంపీ వి. హనుమంతరావు, బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్, రాజ్యసభ సభ్యులు అనిల్ కుమార్ యాదవ్, ప్రభుత్వ విప్‌లు ఆది శ్రీనివాస్, బీర్ల ఐలయ్య, ఎమ్మెల్యేలు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్, నవీన్ యాదవ్, ఈర్లపల్లి శంకరయ్య తదితరులు పాల్గొన్నారు. పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యే దానం నాగేందర్ జూమ్ ద్వారా సమావేశంలో పాల్గొన్నారు.

పేదల పాలిట" రాబిన్ హుడ్" పండుగ సాయన్న : బండి రమేష్

కూకట్పల్లి ఆగస్టు 8 జన తెలంగాణ

దొరల ,పెత్తందార్ల ఆధిపత్యానికి గండికొట్టి,పేదల పక్షాన నిలబడిన తెలంగాణ రాబిన్ హుడ్ పండుగ సాయన్న జయంతి కార్యక్రమం మూసాపేట్ లో జరిగింది. పండుగ రేణుక ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ బండి రమేష్ హాజరై పండుగ సాయన్నకు పూలమాల వేసి నివాళులు అర్పించారు. కాంగ్రెస్ పార్టీ బ్లాక్ బి అధ్యక్షులు తూము వేణు,రజనీకాంత్,చిన్నారావ్,శేఖర్,రమణ, నర్సింగరావు,వాసు, అమీర్ తదితరులు పండుగ సాయన్నకు నివాళులు అర్పించారు.

సిటిజన్ సర్వీసెస్ మొబైల్ అప్లికేషన్ సేవలు పునరుద్ధరణ

హైదరాబాద్ ఆగస్టు 8 జన తెలంగాణ

మొబైల్ ద్వారా ట్యాంకర్ బుకింగ్ సేవలు యథావిధిగా అందుబాటులోకి

జలమండలి సిటిజన్ సర్వీసెస్ మొబైల్ అప్లికేషన్‌లో తలెత్తిన సాంకేతిక సమస్యను సంబంధిత సాంకేతిక బృందాలు పరిష్కరించాయి. దీంతో మొబైల్ అప్లికేషన్ సేవలు పూర్తిస్థాయిలో పునరుద్ధరించబడ్డాయి. సాంకేతిక సమస్య కారణంగా కొంతసేపు మొబైల్ ద్వారా వాటర్ ట్యాంకర్ బుకింగ్ చేసుకునే వినియోగదారులకు తాత్కాలిక అంతరాయం ఏర్పడింది. సమస్యను గుర్తించిన వెంటనే సాంకేతిక బృందాలు చర్యలు చేపట్టి సేవలను తిరిగి అందుబాటులోకి తీసుకొచ్చాయి. ప్రస్తుతం సిటిజన్ సర్వీసెస్ మొబైల్ అప్లికేషన్ ద్వారా వాటర్ ట్యాంకర్ బుకింగ్ సేవలు యథావిధిగా కొనసాగుతున్నాయి. దీంతో వినియోగదారులు మొబైల్ అప్లికేషన్ ద్వారా కూడా ట్యాంకర్లను బుక్ చేసుకోవచ్చు. అదేవిధంగా IVRS, జలమండలి అధికారిక వెబ్‌సైట్ ద్వారా ట్యాంకర్ బుకింగ్ సేవలు కూడా యథావిధిగా అందుబాటులో ఉన్నాయి. సాంకేతిక సమస్య పరిష్కార సమయంలో సహకరించిన వినియోగదారులకు జలమండలి కృతజ్ఞతలు తెలిపింది.

ఇండియన్ సినిమాను గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌పై నిలబెట్టాలనే సంకల్పంతో 'టాక్సిక్' చేశాం. సినిమా ఖచ్చితంగా మైండ్ బ్లోయింగ్‌గా ఉంటుంది: ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో రాకింగ్ స్టార్ యశ్

జన తెలంగాణ సినిమా

రాకింగ్ స్టార్ యశ్ 'టాక్సిక్' లవ్ రివెంజ్ యాక్షన్ మాగ్నమ్ ఓపస్ ట్రైలర్ లాంచ్

ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న 'టాక్సిక్: ఎ ఫెయిరీ టేల్ ఫర్ గ్రోన్-అప్స్' ట్రైలర్ విడుదలైంది. రాకింగ్ స్టార్ యశ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న ఈ ట్రైలర్.. అధికారం, ప్రేమ, ద్రోహం, ప్రతీకారం చుట్టూ తిరిగే ఓ భారీ గ్యాంగ్‌స్టర్ ప్రపంచాన్ని పరిచయం చేసింది. అదిరిపోయే యాక్షన్ సీక్వెన్సులు, అబ్బురపరిచే విజువల్స్, బలమైన క్యారెక్టర్లతో 'టాక్సిక్' ఒక భారీ యాక్షన్ మాగ్నమ్ ఓపస్‌గా కనిపిస్తోంది.

ఈ కథలో రాయా, అతని కుమారుడు మధ్య ఉండే సంక్లిష్టమైన సంబంధం ప్రధాన భావోద్వేగంగా కనిపిస్తోంది. తండ్రి, కొడుకుల మధ్యే సంఘర్షణకు దారితీసే పరిస్థితులు ఆసక్తిని పెంచుతున్నాయి. మరోవైపు నయనతార, కియారా అద్వానీ, తారా సుతారియా, రుక్మిణి వసంత్, హుమా ఖురేషి పాత్రలు కూడా కథలో కీలకంగా కనిపిస్తున్నాయి. ప్రతి పాత్రకు ప్రత్యేకమైన షేడ్స్ ఉండటంతో ఈ గ్యాంగ్‌స్టర్ ప్రపంచం మరింత ఇంట్రెస్టింగ్‌గా అనిపిస్తోంది.

అవార్డు విన్నింగ్ దర్శకురాలు గీతు మోహన్‌దాస్ తనదైన టేకింగ్, విజువల్ స్టైల్‌తో 'టాక్సిక్' ప్రపంచాన్ని పూర్తిగా డిఫరెంట్‌గా రూపొందించినట్లు ట్రైలర్ చెబుతోంది. ముఖ్యంగా యశ్ వర్సెస్ యశ్ అనే ఆసక్తికరమైన కాన్సెప్ట్ ట్రైలర్‌కు అతిపెద్ద హైలైట్‌గా నిలిచింది. రాయా, టికెట్ పాత్రల్లో యశ్ తండ్రి, కొడుకులుగా రెండు విభిన్న షేడ్స్‌లో కనిపిస్తున్నారు. యశ్ యాక్షన్‌లోని ఇంటెన్సిటీ, స్టైల్, వైల్డ్‌నెస్ ప్రతి ఫ్రేమ్‌లోనూ అడ్రినలిన్ రష్ పుట్టించేలా ఉన్నాయి.

భారీ యాక్షన్ సీక్వెన్సులు, థ్రిల్లింగ్ మూమెంట్స్, అద్భుతమైన ప్రొడక్షన్ డిజైన్, డార్క్ అండ్ టెక్చర్డ్ విజువల్స్‌తో 'టాక్సిక్' ప్రపంచాన్ని ట్రైలర్ చాలా గ్రాండ్‌గా చూపించింది. యాక్షన్‌తో పాటు ఎమోషన్, రిలేషన్‌షిప్స్, క్యారెక్టర్ డైనమిక్స్‌కు కూడా సమానమైన ప్రాధాన్యత ఇచ్చారు.

ఇంగ్లిష్, కన్నడ భాషల్లో ఏకకాలంలో తెరకెక్కిన ఈ చిత్రం హిందీ, తెలుగు, తమిళం, మలయాళం భాషల్లో డబ్బింగ్ వెర్షన్స్‌లో విడుదల కానుంది. గీతు మోహన్‌దాస్ దర్శకత్వం వహించిన ఈ చిత్రంలో యశ్, నయనతార, కియారా అద్వానీ, తారా సుతారియా, రుక్మిణి వసంత్, హుమా ఖురేషి కీలక పాత్రల్లో నటించారు. కేవీఎన్ ప్రొడక్షన్స్, మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మించిన 'టాక్సిక్' ఆగస్టు 26, 2026న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల కానుంది.

బెంగళూరులో గ్రాండ్ గా జరిగిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్‌లో కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ మాట్లాడుతూ.. "అందరికీ నమస్కారం. ట్రైలర్ అద్భుతంగా ఉంది. మేమందరం సినిమా కోసం ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నాం. యశ్ నాకు బ్రదర్ లాంటివాడు. తను ప్రతి సినిమాతో ఎదుగుతుండటం నాకు చాలా ఆనందంగా ఉంది. తను అద్భుతంగా ముందుకు వెళ్తున్నాడు. తనకు మరెన్నో విజయాలు రావాలని కోరుకుంటున్నాను. కేవీఎన్ ప్రొడక్షన్స్‌కు ఆల్ ది వెరీ బెస్ట్. డైరెక్టర్ గారు ఫెంటాస్టిక్ విజువల్స్ అందించారు. ప్రతి అంశం మైండ్ బ్లోయింగ్‌గా ఉంది. టీమ్ అందరికీ ఆల్ ది వెరీ బెస్ట్".

రాకింగ్ స్టార్ యశ్ మాట్లాడుతూ.. "అందరికీ నమస్కారం. ఈ ఈవెంట్ కోసం కర్ణాటకకు వచ్చిన ప్రతి ఒక్కరికీ, మీడియా

మిత్రులకు, అతిథులకు అందరికీ ధన్యవాదాలు. ఇది నా సినిమా కాదు.. ఇది ఇండియన్ సినిమా. ఎంతోమంది ప్రతిభావంతులు కలిసి ఈ సినిమాను రూపొందించారు. ఇండియన్ సినిమాను గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌పై నిలబెట్టాలనే సంకల్పంతో ఈ సినిమా చేశాం. ఈ సినిమాను కన్నడ, ఇంగ్లిష్ భాషల్లో ఏకకాలంలో చిత్రీకరించాం. ఇది చాలా ప్రత్యేకమైన సినిమా. ఈ సినిమా కోసం ఎంతోమంది హార్డ్ వర్క్ చేశారు. ప్రతి ఒక్కరూ ఎంతో ప్యాషన్‌తో పనిచేశారు. గీతు మోహన్‌దాస్ చాలా అద్భుతమైన, ప్యాషనేట్ డైరెక్టర్. ఈ సినిమా కోసం ఆమె ఎన్నో త్యాగాలు చేశారు. ఎంతో అంకితభావంతో పనిచేశారు. ఈ సినిమా కచ్చితంగా గుర్తుండిపోతుంది. ఆమె విషయంలో ప్రతి ఒక్కరూ చాలా గర్వపడతారు. ఇలాంటి సినిమా చేయడం మామూలు విషయం కాదు. నిర్మాత వెంకట్ గారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు. ఆయన ఎప్పుడూ రాజీ పడలేదు. మాకు కావాల్సిన ప్రతిదీ సమకూర్చారు. దాదాపు 200 రోజుల పాటు రెండు భాషల్లో ఈ సినిమాను షూట్ చేశాం. ఇందులో పనిచేసిన స్టార్స్ అందరూ తమ సమయాన్ని ఈ సినిమా కోసం డెడికేట్ చేశారు. మా నిర్మాత వెంకట్ గారు ఎప్పుడూ వెనకడుగు వేయలేదు. ఆయన ఈ సినిమాను బలంగా నమ్మారు. ఎంత భారీ స్థాయిలో ఈ సినిమాను నిర్మించారో ట్రైలర్‌లోనే మీకు కనిపిస్తుంది. వెంకట్ గారి ప్యాషన్‌తోనే ఇలాంటి సినిమా సాధ్యమైంది. ఇది చాలా హానెస్ట్ ఫిలిం. ఈ సినిమా కోసం ప్రతి ఒక్కరూ అంతే హానెస్ట్‌గా పనిచేశారు. ఈ సందర్భంగా నా భార్య రాధికకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నాను. తన సపోర్ట్ లేకపోతే ఈ సినిమా చేయగలిగేవాడిని కాదు. ఇది చాలా హార్డ్ వర్క్‌తో కూడుకున్న సినిమా. నా కంఫర్ట్ జోన్ నుంచి బయటకు వచ్చి చేసిన సినిమా ఇది. ఇందులో రెండు, మూడు విభిన్నమైన లుక్స్‌లో కనిపిస్తాను. దాని కోసం చాలా సమయం అవసరమైంది. ఆ మొత్తం సమయాన్ని తను చాలా బాగా మేనేజ్ చేసి, నన్ను ఎంతగానో సపోర్ట్ చేసింది. నయనతార చాలా గ్రేస్‌ఫుల్‌గా ఈ సినిమాలో నటించారు. ఆమె లేడీస్ సూపర్‌స్టార్. ఆమె ఎంత బిజీగా ఉంటారో మనందరికీ తెలుసు. అయినప్పటికీ ఈ సినిమా కోసం ఎంతో అంకితభావంతో పనిచేశారు. తన బెస్ట్ ఇచ్చారు. ఇందులో చాలా మంది హీరోయిన్స్ ఉన్నారు. అందరి పాత్రలకు సమానమైన ప్రాధాన్యత ఉంటుంది. తారా, హుమా కూడా చాలా అద్భుతంగా నటించారు. వారిని చూసి మేమంతా గర్వపడేలా చేశారు. కియారా సినిమాను చాలా బాగా అర్థం చేసుకుని పనిచేశారు. కచ్చితంగా ఆమె పాత్రను ప్రేక్షకులు అభినందిస్తారు. ఈ సందర్భంగా మీడియా మిత్రులందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు. నా జర్నీలో మీరు నాకు ఎంతగానో సపోర్ట్‌గా నిలిచారు. నేను ఇండియన్ సినిమాకు ఒక కార్మికుడిలా పనిచేస్తాను. నా బెస్ట్ ఇవ్వడానికి ఎప్పుడూ ప్రయత్నిస్తాను. 'టాక్సిక్' కచ్చితంగా మైండ్ బ్లోయింగ్‌గా ఉంటుంది. అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. లవ్ యూ ఆల్"

నిర్మాత కేవీఎన్ మాట్లాడుతూ.. "అందరికీ నమస్కారం. కన్నడ సూపర్ స్టార్ శివరాజ్ కుమార్ గారు ఈ వేడుకకు రావడం మాకు ఎంతో ఆనందాన్ని ఇచ్చింది. వారికి నా హృదయపూర్వక కృతజ్ఞతలు. మా సినిమాలో పనిచేస్తున్న నటీనటులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. మా డిస్ట్రిబ్యూటర్స్‌కి, మా కొలాబరేటర్స్‌కి అందరికీ థాంక్యూ. చాలా ప్రతిష్టాత్మకమైన సినిమా ఇది. చాలా బోల్డ్ విజన్‌తో తెరకెక్కించిన ఈ సినిమాను దర్శకురాలు గీతు మోహన్‌దాస్ గారి విజన్‌తోనే ఇంత అద్భుతంగా రూపొందించగలిగాం. నయనతార, రుక్మిణి వసంత్, తారా సుతారియా అద్భుతంగా నటించారు. రవి బస్రూర్ మ్యూజిక్‌తో సినిమాను మరో స్థాయికి తీసుకెళ్లారు. రాకింగ్ స్టార్ యశ్ లేకపోతే ఈ సినిమా సాధ్యపడేది కాదు. ఆయన చాలా ప్యాషన్‌తో, హార్డ్ వర్క్‌తో పనిచేశారు. ఆయన ఎక్సలెంట్ యాక్టర్ మాత్రమే కాదు.. సినిమాలో రైటర్‌గా, కో-ఆపరేటివ్‌గా కూడా పనిచేశారు. ఆయనతో కలిసి పనిచేయడం నిర్మాతగా నాకు చాలా ఆనందాన్నిచ్చింది. నాకు ఇదొక మెమొరబుల్ జర్నీ. ఈ సినిమా అన్ని తరాల ప్రేక్షకులను ఆకట్టుకునేలా ఉంటుంది. దేశాల సరిహద్దులు దాటి ఈ సినిమా ప్రేక్షకులను అలరిస్తుందని నమ్ముతున్నాను. గ్లోబల్ ప్లాట్‌ఫామ్‌పై ఈ సినిమా ఇండియన్ సినిమాను మరింత ఎలివేట్ చేస్తుంది. ఈ సినిమాకి పని చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు"

హుమా ఖురేషి మాట్లాడుతూ.. నేను ఎక్కడికి వెళ్ళిన ఈ సినిమా గురించే అడుగుతున్నారు. ఈ సినిమాలో భాగం కావడం నాకు చాలా ఆనందంగా ఉంది. ట్రైలర్ చూస్తుంటే మెస్మరైజింగ్‌గా అనిపించింది. యష్ అద్భుతమైన యాక్టర్. ఆయన నుంచి ఎన్నో విషయాలు నేర్చుకున్నాను. ఇలాంటి అద్భుతమైన ప్రాజెక్ట్‌లో భాగం కావడం చాలా సంతోషంగా ఉంది. ఈ సినిమా కోసం చాలా ఆసక్తిగా ఎదురుచూస్తున్నాను.

కియారా అద్వానీ మాట్లాడుతూ.. "అందరికీ నమస్కారం. ట్రైలర్ చూసిన తర్వాత అద్భుతంగా అనిపించింది. ఈ సినిమాలో నన్ను భాగం చేసిన గీతు గారికి, యశ్ గారికి థాంక్యూ. నా కెరీర్‌లో ఈ సినిమా చాలా స్పెషల్. 'బిఫోర్ టాక్సిక్, ఆఫ్టర్ టాక్సిక్' అని తప్పకుండా అంటారు. ఈ సినిమా కోసం పనిచేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు. మీరు బిగ్ స్క్రీన్‌పై ఒక అద్భుతమైన మ్యాజిక్‌ను చూస్తారు. అందరికీ థాంక్యూ"

రుక్మిణి వసంత్ మాట్లాడుతూ.. "అందరికీ నమస్కారం. చాలా అద్భుతమైన నటీనటులతో కలిసి ఈ సినిమాలో పనిచేసే అవకాశం దొరకడం చాలా ఆనందంగా ఉంది. నాకు ఈ క్యారెక్టర్ ఇచ్చి ప్రోత్సహించిన దర్శకురాలు గీతు గారికి థాంక్యూ. ఈ సినిమా ద్వారా చాలా విషయాలు నేర్చుకున్నాను. ఇది నాకు ఒక గొప్ప ఎక్స్‌పీరియన్స్. యశ్ నాకు ఎంతగానో సపోర్ట్ చేశారు. వెంకట్ గారు చాలా అద్భుతంగా ఈ సినిమాను నిర్మించారు. ఆయన నిర్మాణంలో మరెన్నో సినిమాల్లో పనిచేయాలని కోరుకుంటున్నాను. ఈ సినిమాలో పనిచేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా ధన్యవాదాలు. తప్పకుండా ఈ సినిమాను థియేటర్‌లో చూసి ఎంజాయ్ చేయండి.

నయనతార మాట్లాడుతూ.. "అందరికీ నమస్కారం. 'టాక్సిక్' నాకు చాలా స్పెషల్ ఫిలిం. నన్ను ఈ సినిమాలో భాగం చేసిన నిర్మాత కేవీఎన్ గారికి థాంక్యూ. ఆయనతో కలిసి మరెన్నో సినిమాలు చేయాలని ఉంది. రుక్మిణి, తారా, హుమా, కియారా అందరికీ థాంక్యూ. వారితో కలిసి నటించడం చాలా ఆనందంగా అనిపించింది. నేను గీతుతో కలిసి గతంలో ఒక సినిమా చేశాను. కానీ ఇప్పుడు గీతు పూర్తిగా వేరుగా కనిపించారు. ఈ సినిమా కథను ఆమె మైండ్ బ్లోయింగ్‌గా చెప్పారు. సినిమా మొత్తంలో ఆమె ప్రతి ఒక్కరికీ ఎంతో సపోర్ట్‌గా నిలిచారు. నేను చాలా మంది సూపర్‌స్టార్స్‌తో కలిసి పనిచేశాను. యశ్‌తో కలిసి పనిచేయడం నాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది. ఈ సినిమా కోసం ఆయన నాలుగేళ్ల పాటు తన జీవితాన్ని అంకితం చేశారు. ఆయన చాలా హార్డ్ వర్కింగ్ యాక్టర్. దర్శకులు, నిర్మాతలంటే ఆయనకు ఎంతో గౌరవం. ఆయనపై నాకు చాలా గౌరవం ఉంది. ఖచ్చితంగా మీరు ఈ సినిమాను లవ్ చేస్తారని నమ్ముతున్నాను.

దర్శకురాలు గీతు మోహన్‌దాస్ మాట్లాడుతూ.. "అందరికీ నమస్కారం. కేవీఎన్ గారికి థాంక్యూ. ఆయన వల్లే ఈ సినిమా సాధ్యమైంది. మా కోసం ఎక్కడా రాజీ పడకుండా అన్ని సమకూర్చారు. మాపై పెట్టుకున్న నమ్మకానికి ధన్యవాదాలు. మా ప్రొడక్షన్ టీమ్‌కి, డైరెక్షన్ టీమ్‌కి, నటీనటులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. వాళ్లందరి హార్డ్ వర్క్ వల్లే ఈ సినిమా సాధ్యపడింది. యశ్ వండర్‌ఫుల్ యాక్టర్. ఆయన బ్రిలియంట్ ప్రొడ్యూసర్, అద్భుతమైన కో-రైటర్ కూడా. యష్ నాకు పెద్ద ఎమోషన్. ఈ జర్నీని నేను జీవితంలో ఎప్పటికీ మర్చిపోలేను. గ్రాండ్ గా జరిగిన ఈ వేడుకలో సినిమా యూనిట్ అందరూ పాల్గొన్నారు.

హీరో శ్రీరామ్ (శ్రీకాంత్) "ది మేజ్" చిత్రంతో దర్శకుడిగా ప్రతిభ చాటనున్న డా. రవికిరణ్ గడలాయ్

జన తెలంగాణ సినిమా

డాక్టర్ కాబోయి యాక్టర్ కావడం చూస్తుంటాం కానీ డా. రవికిరణ్ గడలాయ్ ఎం.డి, పాథాలజిస్ట్ డాక్టర్ గా తన వృత్తిలో కీర్తి ప్రతిష్టలు గడించి ఇప్పుడు దర్శకుడిగా చిత్ర పరిశ్రమలోకి అడుగుపెడుతున్నారు. శ్రీరామ్ (శ్రీకాంత్) హీరోగా సైకలాజికల్ థ్రిల్లర్ కథతో "ది మేజ్" చిత్రాన్ని తన తొలి ప్రయత్నంగా తెరకెక్కిస్తున్నారు. రవికిరణ్ గడలాయ్ గతంలో "ది రాంగ్ స్వైప్" అనే షార్ట్ ఫిలింను తన ఫోన్ తో తెరకెక్కించారు. ఈ లఘుచిత్రం రూపొందించే క్రమంలో కథ చెప్పే విధానం, కెమెరా, నటన, సన్నివేశ నిర్మాణం, ఎడిటింగ్ వంటి అంశాలపై అవగాహన తెచ్చుకున్నారు. ఈ రోజు పుట్టినరోజు జరుపుకుంటున్న సందర్భంగా డైరెక్టర్ డా.రవికిరణ్ గడలాయ్ పాత్రికేయులతో ముచ్చటించారు.

డా. రవికిరణ్ గడలాయ్ మాట్లాడుతూ – నేను ఎక్కడా అసిస్టెంట్ డైరెక్టర్‌గా పని చేయలేదు. ఫీచర్ ఫిల్మ్ డైరెక్టర్ అయ్యే ముందు ఇండస్ట్రీలో నా అనుభవం కూడా చాలా తక్కువే. కానీ చిన్నప్పటి నుంచే ఒక సినిమా తీయాలనే కల ఉండేది. ఎన్నో సినిమాలు చూస్తూ, వాటిని విశ్లేషిస్తూ, నా మొబైల్‌తోనే ప్రాక్టీస్ చేస్తూ సినిమా భాషను నేర్చుకున్నాను. ఎడిటింగ్‌పై ఉన్న అవగాహన వల్ల ప్రతి సన్నివేశాన్ని ముందుగానే ఊహించుకోగలిగాను. అదే దర్శకత్వాన్ని నాకు మరింత సులభం చేసింది. ఫిలింమేకింగ్ లో దర్శకులు అకిరా కురోసావా, సెల్వరాఘవన్, సందీప్ రెడ్డి వంగా నాకు స్ఫూర్తినిస్తుంటారు. ఇప్పుడు "ది మేజ్" చిత్రంతో దర్శకుడిగా తొలి ప్రయత్నం చేస్తున్నా. మీ అందరి సపోర్ట్ అందిస్తారని కోరుకుంటున్నా. అన్నారు.

"ది మేజ్" మూవీలో ప్రియాంక, హ్రితిక శ్రీనివాస్, కమల్ కామరాజు ఇతర కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ చిత్రాన్ని డాక్టర్ నైమిష రెడ్డి కసిరెడ్డి సమర్పణలో శ్రౌష కమల ఆర్ట్స్, యూఆర్ క్రియేషన్స్ బ్యానర్స్ పై డాక్టర్ ఉదయ్ కె. రెడ్డి పాల్వాయి, డాక్టర్ కేఎస్ఆర్ (కరెడ్డి శ్రీధర్ రెడ్డి), డాక్టర్ భరత్ రెడ్డి గోపు, డాక్టర్ అనిరుధ్ రెడ్డి సోమ నిర్మిస్తున్నారు. ఈ సినిమా రెగ్యులర్ షూటింగ్ జరుపుకుంటోంది. వాస్తవం--భ్రమ మధ్యనున్న సరిహద్దులను చెరిపేస్తూ, ప్రతి క్షణం మీ ఆలోచనలను సవాలు చేసే, జెయింట్ వీల్ ప్రయాణం లాంటి ఉత్కంఠభరితమైన సైకలాజికల్ థ్రిల్లర్ గా ఈ సినిమా రూపొందుతోంది.

నటీనటులు – శ్రీరామ్ (శ్రీకాంత్), ప్రియాంక, హ్రితిక శ్రీనివాస్, కమల్ కామరాజు, తదితరులు

టెక్నికల్ టీమ్

ఆర్ట్ డైరెక్టర్ – రాజు అడ్డాల

ఎడిటర్ – సత్య గిడుతూరి

డీవోపీ – శివ కృష్ణ

మ్యూజిక్ – శ్రావణ్ భరద్వాజ్

సమర్పణ – డాక్టర్ నైమిష రెడ్డి కసిరెడ్డి

బ్యానర్స్ – యూఆర్ క్రియేషన్స్ , శ్రౌష కమల ఆర్ట్స్,

కో ప్రొడ్యూసర్స్ – డాక్టర్ విక్రమ్ సింగిరికొండ, బండ సురేందర్ రెడ్డి, ఎన్. విజయ్ ఎస్ రెడ్డి, కరెడ్డి రఘువంశీ రెడ్డి

ప్రొడ్యూసర్స్ – డాక్టర్ ఉదయ్ కె. రెడ్డి పాల్వాయి, డాక్టర్ కేఎస్ఆర్ (కరెడ్డి శ్రీధర్ రెడ్డి), డాక్టర్ భరత్ రెడ్డి గోపు, డాక్టర్ అనిరుధ్ రెడ్డి సోమ

స్క్రిప్ట్, డైరెక్షన్ – డాక్టర్ రవికిరణ్ గడలాయ్

పీఆర్ఓ – గాండ్ల శ్రీనివాస్ (జి.ఎస్. మీడియా)

ఫ్రెండ్లీ ఘోస్ట్ టీజర్ విడుదల !!!

జన తెలంగాణ సినిమా

ఫోనిక్స్ పిక్చర్స్ బ్యానర్‌పై, మాస్టర్ జియాన్స్ సమర్పణలో సత్యం రాజేష్, రియా సచ్యదేవ్ ప్రధాన పాత్రల్లో రూపొందుతున్న "ఫ్రెండ్లీ ఘోస్ట్" ఫస్ట్ లుక్ పోస్టర్‌ను ఇటీవల హీరో మంచు మనోజ్ విడుదల చేశారు. సస్పెన్స్‌తో పాటు వినోదానికి ప్రాధాన్యమిస్తూ దర్శకుడు జి. మధుసూదన్ రెడ్డి ఈ చిత్రాన్ని తెరకెక్కించారు.

తాజాగా ఫ్రెండ్లీ ఘోస్ట్ టీజర్ ను చిత్ర యూనిట్ లహరి మ్యూజిక్ ద్వారా విడుదల చేసింది, సోషల్ మీడియాలో టీజర్ కు మంచి రెస్పాన్స్ లభిస్తోంది, "మంచి కాన్సెప్ట్‌తో అన్ని వర్గాల ప్రేక్షకులను అలరించేలా 'ఫ్రెండ్లీ ఘోస్ట్' త్వరలో థియేటర్లలో రానుంది. నిర్మాత విశ్వనాథ్.డి.కె , దర్శకుడు జి. మధుసూదన్ రెడ్డి ఈ సినిమాను అందరికీ నచ్చే విధంగా తెరకెక్కిస్తున్నారు.

భీమ్స్ సంగీతాన్ని అందిస్తున్న ఈ చిత్రంలో శ్రీనివాస్ రెడ్డి, సప్తగిరి, వెన్నెల కిషోర్, మధు నందన్, చమ్మక్ చంద్ర, 30 ఇయర్స్ పృథ్వి తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. షూటింగ్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. త్వరలోనే పాటలు, ట్రైలర్ వరుసగా విడుదల చేయనున్నారు. ప్రేక్షకుల నుంచి మంచి ఆదరణ వస్తుందనే నమ్మకాన్ని చిత్రబృందం వ్యక్తం చేసింది.

'అగధ' డివైన్ మిస్టిక్ థ్రిల్లర్‌గా చాలా అద్భుతంగా ఉంటుంది - హీరో శ్రవణ్ రెడ్డి

ఎంఎస్ రాజు అగధ' సీక్వెల్ ఎప్పుడు అంటారో చూడాలి - హీరో శ్రవణ్ రెడ్డి

జన తెలంగాణ సినిమా

శ్రీ ఆదివరాహ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద అజయ్ కేఆర్ సమర్పణలో కాశీ విశాలాక్షి బలుసు నిర్మాణంలో ఎం.ఎస్. రాజు తెరకెక్కించిన చిత్రం 'అగధ'. ఈ మూవీలో కామాక్షి భాస్కర్ల, శ్రవణ్ రెడ్డి, ఉల్కా గుప్తా, జోవికా విజయ్‌కుమార్, భాను చందర్, షిజు, వనిత విజయ్‌కుమార్, రోషన్ బషీర్, శ్రేయా రాణి రెడ్డి, వివా రాఘవ, రాబర్ట్ మాస్టర్, ఆర్నా ములేర్, కనకవ్వ ముఖ్య పాత్రలను పోషించారు. ఈ సినిమాని ఆగస్ట్ 14న భారీ ఎత్తున విడుదల చేయబోతున్నారు. ఈ క్రమంలో హీరో శ్రవణ్ రెడ్డి శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ చిత్ర విశేషాల్ని పంచుకున్నారు.

'డర్టీ హరి' తర్వాత ఇంత గ్యాప్ ఎందుకు వచ్చింది?

'డర్టీ హరి' కరోనాలో రిలీజ్ అయింది. ఓటీటీలోకి నేరుగా వచ్చినా అక్కడ మాకు అద్భుతమైన రెస్పాన్స్ దక్కింది. ఆ టైంలోనే నాకు చాలా ఆఫర్స్ వచ్చాయి. కానీ కరోనా, లాక్డౌన్ కారణంగా ఆలస్యం అవుతూ వచ్చాయి. 'మంగళవారం' సినిమా కోసం దాదాపు ఏడాది వెచ్చించాను. ఇక చివరకు మళ్లీ ఎంఎస్ రాజు గారు నాకు ఈ 'అగధ' అవకాశాన్ని ఇచ్చారు.

'అగధ'లో మీ పాత్ర తీరు గురించి చెప్పండి?

'డర్టీ హరి'కి పూర్తి భిన్నంగా 'అగధ' పాత్ర ఉంటుంది. చాలా పార్శ్వాలు ఉండేలా కారెక్టర్‌ను డిజైన్ చేశారు. చాలా షేడ్స్ ఉన్న ఈ పాత్రను పోషించడం ఆనందంగా ఉంది. ఎంఎస్ రాజు గారి వంటి విజన్ ఉన్న ఫిల్మ్ మేకర్ మళ్లీ నాకు అవకాశం ఇవ్వడం చాలా లక్కీ అనిపిస్తుంది. 'అగధ' నాకు ఎంతో ఛాలెంజింగ్‌గా, డిఫరెంట్ ఎక్స్‌పీరియెన్స్ ఇచ్చింది. డివైన్ మిస్టిక్ థ్రిల్లర్‌గా 'అగధ' చాలా అద్భుతంగా ఉంటుంది. ఇందులో హారర్, థ్రిల్ మూమెంట్స్ చాలా ఉంటాయి. ఏదైనా సరే కొత్తగా ఓ హుక్ పాయింట్ ఉండాలని ఎంఎస్ రాజు గారు ఎప్పుడూ ప్రయత్నిస్తూనే ఉంటారు.

'అగధ' ట్రైలర్ చూస్తే మీదే నెగెటివ్ పాత్రలా కనిపిస్తోంది?

ఇందులో నెగెటివ్ పాత్ర అనేది ఉండదు. పరిస్థితుల వల్లే పాత్రలు అలా ప్రవర్తిస్తుంటాయి. గుడ్ వర్సెస్ బ్యాడ్, గాడ్ వర్సెస్ ఈవిల్ అన్నట్టుగా సాగుతుంది. నా పాత్ర కోసం హోం వర్క్ చేయడానికి గానీ, ప్రిపేర్ అవ్వడానికి గానీ నాకు టైం దొరకలేదు. కథ చెప్పిన నాలుగో రోజే సెట్ మీదకు వచ్చాను. ఎంఎస్ రాజు గారు చెప్పింది చెప్పినట్టుగా నటించేశాను. నేను అంతా కూడా సెట్‌లోనే ప్రిపేర్ అయ్యానని చెప్పొచ్చు.

'అగధ' విజయంపై, మీ పాత్రపై ఎలాంటి అంచనాలున్నాయి?

అంచనాలు లేకుండాఎలా ఉంటాయి (నవ్వుతూ). 'డర్టీ హరి' ఓటీటీలో సక్సెస్ అయింది. అయితే హీరోకి బాక్సాఫీస్ నంబర్లే ముఖ్యం. 'అగధ'తో నాకు ఆ బాక్సాఫీస్ స్టాంప్ వస్తుందని ఆశిస్తున్నాను.

ఎం.ఎస్. రాజు గారితో మీ వర్క్ ఎక్స్‌పీరియెన్స్ గురించి చెప్పండి?

'డర్టీ హరి', 'అగధ' కోసం ఎంఎస్ రాజు గారు రాసిన కథ, నా పాత్ర చాలా కొత్తగా అనిపిస్తుంది. ఎంఎస్ రాజు గారిని 'అగధ' సెట్‌లో చూస్తే చాలా కొత్తగా కనిపించారు. ఆయనకి సినిమా పట్ల ఉండే తాపత్రయం, డెడికేషన్‌ను నేను మ్యాచ్ చేయలేను.

'అగధ'లో వీఎఫ్ఎక్స్ వర్క్ ఎలా ఉంటుంది?

'అగధ' చిత్రాన్ని దాదాపు నేచురల్ లొకేషన్స్‌లోనే షూట్ చేశారు. కొన్ని మాత్రం సెట్స్ వేశారు. ఈ మిస్టిక్, హారర్ ఫీల్‌ను ఇవ్వడానికి సెట్స్ వేయాల్సి వచ్చింది. మా సినిమాలోని వీఎఫ్ఎక్స్ వర్క్ చాలా నీట్‌గా, ఇంపాక్ట్ క్రియేట్ చేసేలా ఉంటుంది.

'అగధ'కి సీక్వెల్ గానీ ప్రీక్వెల్ గానీ ఉంటుందా?

ఇలాంటి చిత్రాలకు కచ్చితంగా అలాంటి సౌలభ్యం ఉంటుంది. పర్టిక్యులర్‌గా పార్ట్ 2 అని వేయకపోయినా.. కథను అల్లుకోవచ్చు. మరి ఎంఎస్ రాజు గారు రెండో పార్ట్ ఎప్పుడు అంటారో చూడాలి (నవ్వుతూ).

ప్రస్తుతం చేస్తున్న, భవిష్యత్ ప్రాజెక్ట్‌ల గురించి చెప్పండి?

రాజ్ అండ్ డీకే టీంలో పని చేసిన చంద్ర దర్శకత్వంలో ఓ మూవీని చేస్తున్నాను. ఆల్రెడీ కాశ్మీర్‌లో ఫస్ట్ షెడ్యూల్ పూర్తి చేశాం. కొన్ని ప్రాజెక్ట్‌లు చర్చల్లో ఉన్నాయి.

ఎలాంటి పాత్రల్ని చేయాలనే కోరిక ఉంది?

నా పాత్రకు ఇంపార్టెన్స్ ఉండాలని కోరుకుంటాను. 'అగధ'లో నా కారెక్టర్ చాలా డిఫరెంట్‌గా ఉంటుంది. ప్రతిసారి డిఫరెంట్ జానర్‌లో కొత్తగా ప్రయత్నించాలని చూస్తుంటాను.

హాయ్ చెప్పడానికి నయన్ సిద్ధం

'హాయ్' సినిమాతో ప్రేక్షకుల్ని పలకరించనుంది నటి నయనతార. ఆమె.. కవిన్ కలిసి నటించిన ఈ సినిమాని విష్ణు తెరకెక్కించారు. జీ స్టూడియోస్, ది రౌడీ పిక్చర్స్, సెవెన్ స్క్రీన్ స్టూడియోస్ సంస్థలు నిర్మించాయి. కె భాగ్యరాజ్, రాధికా శరత్‌కుమార్, ప్రభు తదితరులు కీలక పాత్రలు పోషించారు. ఈ చిత్రాన్ని ఈ నెల 28న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నట్లు శుక్రవారం ప్రకటించారు. ఈ సందర్భంగా దర్శకుడు విష్ణు మాట్లాడుతూ.. "ఇదొక మంచి ఫీల్‌గుడ్ ఎంటర్‌టైనర్. కుటుంబ బంధాలు, భావోద్వేగాలు, హాస్యం మేళవింపుగా ఉంటుంది. కచ్చితంగా కుటుంబ సమేతంగా కలిసి ఆస్వాదించే చిత్రమిది" అని చిత్ర వర్గాలు తెలిపాయి. ఈ సినిమాకి జెన్ మార్టిన్ సంగీతమందించగా.. రాజేశ్ శుక్లా ఛాయాగ్రాహకుడిగా వ్యవహరించారు.

డబ్బు సౌకర్యాన్నివ్వాలి... అహంకారాన్ని కాదు!

"గెలిచేదాకా ఆగకూడదు. గెలిచిన తర్వాత ఆ గెలుపు గురించి ఎక్కువగా మాట్లాడకూడదు" అంటున్నారు కథానాయకుడు సూర్య. ఇప్పుడాయన నుంచి వస్తున్న కొత్త చిత్రం 'విశ్వనాథ్ అండ్ సన్స్'. వెంకీ అట్లూరి తెరకెక్కించిన ఈ సినిమాని సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య సంయుక్తంగా నిర్మించారు. మమితా బైజు కథానాయిక. రాధికా శరత్ కుమార్ కీలక పాత్ర పోషించారు. ఈ చిత్రం ఈనెల 14న థియేటర్లలోకి రానుంది. ఈ నేపథ్యంలోనే శుక్రవారం ఈ చిత్ర ట్రైలర్‌ను విడుదల చేశారు. పిస్టల్ షూటర్ సంజయ్ విశ్వనాథ్‌గా సూర్య పాత్రని పరిచయం చేస్తూ ట్రైలర్‌ని ప్రారంభించిన తీరు ఆసక్తిరేకెత్తించింది. 40ఏళ్ల వయసు దాటినా కలలను వదలకుండా ముందుకెళ్లే తనకి.. కొడుకుకి ఉన్న ఆరోగ్య సమస్య ఓ సవాల్‌గా మారుతుంది. ఆ బాబు ఆపరేషన్‌కి అవసరమైన అవయవదాతను వెతుకుతుండగా మ్యాడీ అనే యువతి పరిచయమవడం.. ఆమె రాకతో ఆ తండ్రీకొడుకుల జీవితాలు కొత్త మలుపు తిరగడం.. తనకంటే వయసులో 20ఏళ్లు పెద్దవాడైన కథానాయకుడితో ప్రేమలో పడటం.. ఈ ప్రయాణాన్ని ట్రైలర్‌లో ఆకట్టుకునేలా చూపించారు. ఈ ప్రచార చిత్రాన్ని తీర్చిదిద్దిన తీరును బట్టి.. ప్రేమ, హాస్యం, భావోద్వేగాల మేళవింపుగా ఈ సినిమాని ముస్తాబు చేసినట్లు అర్థమవుతోంది. "మన డబ్బు, స్టేటస్.. అన్నీ మనకు సౌకర్యం ఇవ్వాలి. అహంకారం కాకూడదు", "మనుషులు విడిపోయేది గొడవల వల్ల కాదండి. ఒక గొడవ తర్వాత ఎలా మాట్లాడాలో తెలియక" అంటూ ట్రైలర్‌లో వినిపించిన డైలాగ్స్ ఆకర్షణగా నిలిచాయి.

అహాలో 100o మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ తో దూసుకెళ్తున్న "దీవాన" మూవీ

- కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాలను ఆదరిస్తామని "దీవాన" ఓటీటీ సక్సెస్ తో మరోసారి ప్రూవ్ చేసిన ప్రేక్షకులు

జన తెలంగాణ సినిమా



యంగ్ టాలెంటెడ్ హీరో హర్షిత్ రెడ్డి నటించిన "దీవాన" సినిమా ఫీల్ గుడ్ ఎమోషనల్ లవ్ స్టోరీ గా తెలుగు ఆడియన్స్ ని అలరించింది. థియేట్రికల్ గా ఈ సినిమా మంచి సక్సెస్ అందుకుంది. ఇప్పుడు ఓటీటీలోనూ దీవాన మూవీ సత్తా చాటుతోంది. ఇటీవల 'ఆహా' లో స్ట్రీమింగ్ కి వచ్చిన ఈ సినిమా అన్ని వర్గాల ప్రేక్షకుల ఆదరణతో 100o మిలియన్ స్ట్రీమింగ్ మినిట్స్ మైల్ స్టోన్ కు చేరుకుంది. థియేటర్, ఓటీటీ.. వేదిక ఏదైనా మంచి సినిమాకు తప్పకుండా సక్సెస్ అందిస్తామని తెలుగు ప్రేక్షకులు మరోసారి ప్రూవ్ చేశారు. ఇక ఆహా ఎప్పటిలాగే తన వ్యూయర్స్ ని ఎంగేజ్ చేసే దీవాన వంటి ఎక్సైటింగ్ కంటెంట్ ని తీసుకొచ్చి ప్రశంసలు పొందుతోంది. ఇలాంటి మంచి కంటెంట్ ని మరింతగా ఆహా ఆడియన్స్ ముందుకు తీసుకురాబోతోంది దీవాన చిత్రాన్ని అర్హ మీడియా, వీ స్టూడియోస్ బ్యానర్ పై వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి నిర్మించారు. ఈ బ్యూటిఫుల్ లవ్ స్టోరీతో హీరోయిన్ స్మేహ మణిమేగలై, దర్శకుడు శ్రీకాంత్ సంగిశెట్టి పరిచయ్యారు.

నటీనటులు – హర్షిత్ రెడ్డి, స్మేహ మణిమేగలై, వీకే నరేష్, ఝాన్సీ, బలగం వేణు, నర్సింగ్, టోనీ, తదితరులు

టెక్నికల్ టీమ్

కాస్ట్యూమ్స్ – మానసపొడక్షన్ డిజైనర్ – ఝాన్సీ గోజలఎడిటర్ – హృషికేశ్ పాస్పల్,డీవోపీ – వంశీ పచ్చిపులుసుమ్యూజిక్ – ఈశ్వర్ చంద్‌డిజిటల్ మార్కెటింగ్ – హౌస్ ఫుల్‌పీఆర్ఓ – సురేష్ (ఎస్ కె మీడియా),ప్రొడ్యూసర్స్ – వాసుదేవ్ కొప్పినేని, శ్రీదేవి కార్యంపూడి

స్క్రిప్ట్, డైరెక్షన్ – శ్రీకాంత్ సంగిశెట్టి

మా నమ్మకాన్ని నిజం చేశాడు.... కొరియన్ కనకరాజు

"అందరూ నవ్వుకోవాలనే లక్ష్యంతో... హాస్యంపైనే దృష్టిపెడుతూ 'కొరియన్ కనకరాజు' చేశాం. ప్రతి సన్నివేశాన్నీ ప్రేక్షకులు ఆస్వాదిస్తుంటే ఎంతో ఆనందంగా ఉంది" అన్నారు వరుణ్‌తేజ్. ఆయన కథానాయకుడిగా మేర్లపాక గాంధీ దర్శకత్వంలో తెరకెక్కిన చిత్రమే 'కొరియన్ కనకరాజు'. రితికానాయక్ కథానాయిక. యు.వి.క్రియేషన్స్, ఫస్ట్‌ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్ సంస్థలు సంయుక్తంగా నిర్మించాయి. గురువారం సాయంత్రం ప్రత్యేక ప్రదర్శనలతోనే ఈ సినిమా సందడి మొదలైంది. ప్రేక్షకుల స్పందనపై ఆనందం వ్యక్తం చేస్తూ చిత్రబృందం శుక్రవారం విలేకర్ల సమావేశం నిర్వహించింది. వరుణ్‌తేజ్ మాట్లాడుతూ "ఓ మంచి సినిమా చేశామనే నమ్మకం నాకు మొదట్నుంచీ ఉంది. ఎడిటింగ్ దశలోనే ఈ సినిమాని చూసిన నిర్మాత శిరీష్ 'మీరొక మంచి సినిమాతో వస్తున్నారు' అని మాకు మరింత నమ్మకాన్నిచ్చారు. మా అందరి నమ్మకాల్ని నిజం చేసిందీ చిత్రం. ఈ విజయం నాకెంతో ప్రత్యేకం. గొప్ప నటుల్నే అనుకరిస్తుంటాం. ఇందులో కూడా చాలామందిని అనుకరిస్తూ చేసిన సన్నివేశాలు ఉన్నాయి. గతంలోనూ ఇలాంటి సన్నివేశాలు చాలా సినిమాల్లో ఉన్నాయి. ఎవరినీ అగౌరవపరచాలనే ఉద్దేశంతో మేం ఆ సన్నివేశాల్ని చేయలేదు" అన్నారు. దర్శకుడు మాట్లాడుతూ "మాకు కావల్సిన విజయం ఈ సినిమాతో దక్కింది. 'వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్', 'ఎక్స్‌ప్రెస్ రాజా' తర్వాత ప్రేక్షకులు ఆ స్థాయిలో నవ్వుతూ సినిమాని చూస్తుంటే ఎంతో ఆనందంగా ఉంది" అన్నారు. "చాలా రోజుల తర్వాత మాకు ఓ పెద్ద విజయం దక్కింది. 'గమ్యం' తర్వాత థియేటర్ల దగ్గర మళ్లీ హౌస్‌ఫుల్ బోర్డులు చూసిన ఆనందం నిర్మాతలుగా మాకెంతో ప్రత్యేకం" అన్నారు నిర్మాతల్లో ఒకరైన రాజీవ్‌రెడ్డి. ఈ కార్యక్రమంలో కథానాయిక రితికా నాయక్, నిర్మాత శిరీష్ తదితరులు పాల్గొన్నారు.

రామాయణ.. రిలీజ్‌లో కొత్త ట్విస్ట్



రామాయణం ఇతిహాసం ఆధారంగా తెరకెక్కుతోన్న ప్రతిష్టాత్మక చిత్రం 'రామాయణ' . ప్రపంచవ్యాప్త విడుదలపై నిర్మాత నమిత్ మల్హోత్రా కీలక ప్రకటన చేశారు. ఈ సినిమాను అంతర్జాతీయ మార్కెట్‌లో ముందుగా.. ఆ తర్వాత భారత్‌లో విడుదల చేసేలా వినూత్న వ్యూహాన్ని అనుసరిస్తున్నట్లు వెల్లడించారు. తాజాగా ఓ ఆంగ్ల మీడియాతో ఆయన మాట్లాడారు. "నవంబర్ 6న విదేశాల్లో 'రామాయణ' విడుదల చేస్తున్నాం. విదేశీ మార్కెట్లలో సినిమాల విడుదల సాధారణంగా శుక్రవారం నుంచే ప్రారంభమవుతుంది. ఇండియాలో మాత్రం దీపావళి (నవంబర్ 8) రోజే విడుదల చేస్తాం" అని చెప్పారు

ప్రియాంక రహస్య మిషన్

భాషతో సంబంధం లేకుండా చిత్రాల్ని ఎంచుకుంటూ, అవకాశం వచ్చినప్పుడల్లా అంతర్జాతీయ స్థాయి కార్యక్రమాలకు హాజరవుతూ తీరిక లేకుండా గడుపుతోంది అందాల తార ప్రియాంక చోప్రా. ఈ మధ్యే 'ది బ్లఫ్' అనే యాక్షన్ చిత్రంతో అలరించిన ఆమె.. ఇప్పుడు ఓ సైన్స్ ఫిక్షన్ కథతో తెరపైకి రాబోతుంది. ప్రియాంక, హాలీవుడ్ నటుడు రస్సెల్ క్రో ప్రధాన పాత్రల్లో నటిస్తున్న చిత్రం 'బ్లూఫై'. 'స్ట్రేంజర్ థింగ్స్' ఫేమ్ నిమ్రోడ్ అంటాల్ దర్శకత్వం వహిస్తున్నారు. తాజాగా ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల వేదికగా అధికారికంగా ప్రకటిస్తూ.. ఓ పోస్ట్ పెట్టింది ప్రియాంక. ఉనికిలో లేని ఓ విమానాన్ని తిరిగి తీసుకురావడానికి చేపట్టిన ఒక రహస్య మిషన్ చుట్టూ ఈ సినిమా కథ తిరుగుతుందని, ఈ ఏడాది ఆఖర్లో చిత్రీకరణను ప్రారంభించడానికి సన్నాహాలు చేస్తున్నారని చిత్ర సన్నిహిత వర్గాలు తెలిపాయి. ప్రస్తుతం ప్రియాంక.. మహేశ్ బాబుతో కలిసి 'వారణాసి' షూటింగ్‌లో ఉంది.

Published at H.NO. 1-107/3, PALAKURTHIVILLAGE, RAMAGUNDAM DIST, KARIMNAGAR TELANGANA Editor: R. CHAITANYA, RNI NO. TELTEL/2014/61071 Cell: 9701676775